




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 346, పేజీలు : 12 వెల : 6.50






## సంక్రాంతి శుభాకాంక్షలు..

జగనన్న పాలనలో..

## పరిశ్రమలు, ఉపాధి కల్పనలో క్రాంతి..

# రాష్ట్రానికి సంక్రాంతి..

గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బలభద్రపురం





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

మౌర్య ఆక్వెక్స్, భీమవరం



### భారీ, మెగా పరిశ్రమలు

గడచిన 55 నెలల్లో 311కి పైగా భారీ పరిశ్రమలు.. ఇప్పటికే 1.30 లక్షల మందికి ఉపాధి.. జీఐఎస్ సదస్సులో రూ. 13.11 లక్షల కోట్ల విలువైన 386 ఒప్పందాలు.. దీంతో మరో 6.07 లక్షల మందికి ఉపాధి అవకాశాలు..

### ఎంఎస్ఎంఈలు

రాష్ట్రంలో 3.94 లక్షల ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటు, రూ.30,000 కోట్ల పెట్టుబడులు.. 26.29 లక్షల మందికి ఉపాధి..! ఎంఎస్ఎంఈల అభివృద్ధి కోసం రాష్ట్రంలో 54 క్లస్టర్ల ఏర్పాటు.. రీస్టార్ట్ ప్యాకేజీ ద్వారా ఎంఎస్ఎంఈలకు దాదాపు రూ. 2,087 కోట్ల ప్రోత్సాహకాలు ఇప్పటికే ఇవ్వడం జరిగింది..



రామాయపట్నం పోర్ట్



జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్

### పోర్టుల నిర్మాణం

పోర్టు ఆధారిత అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, ఇప్పటికే ఉన్న 6 పోర్ట్‌లకు అదనంగా 4 క్రొత్త పోర్టుల నిర్మాణం.. సుమారు రూ. 16,000 కోట్ల వ్యయంతో శరవేగంగా రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్ వే పోర్టుల నిర్మాణం.. కొత్తగా నిర్మిస్తున్న పోర్టుల ద్వారా అదనంగా 110 మిలియన్ టన్నుల రవాణా సామర్థ్యం అందుబాటులోకి.. ప్రత్యక్షంగా, పరోక్షంగా 75,000 మందికి ఉపాధి..

### ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు

మత్స్యకారుల ఉపాధికి ఊతమిస్తూ రూ. 4,000 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణం.. ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,00,000 మందికి ఉపాధి.. తీర ప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్ట్ లేక ఒక ఫిషింగ్ హార్బర్..



భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నమూనా



రామ్‌కో సిమెంట్, కొలిమిగుండ్ల, నంద్యాల

### ఎయిర్ పోర్టులు

రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌గా రూ. 3,200 కోట్లతో శరవేగంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు.. ప్రత్యక్షంగా 5,000, పరోక్షంగా 80 వేల మందికి ఉపాధి.. గన్నవరం, కాకినాడ, వైజాగ్, రాజమహేంద్రవరం, తిరుపతి, కర్నూలు, కడప ఎయిర్ పోర్టుల విస్తరణ, అభివృద్ధి..

### పారిశ్రామిక రంగంలో పెట్టుబడుల వెల్లువ..

గతంలో ఎన్నడూ లేని విధంగా భజంకాలు, బంగూర్లు, సింగ్వీలు, జిందాల్, బిర్లాలు, అదానీలు, ఆర్సిలర్ మిట్టల్, టాటాలు వీళ్లంతా మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారు.. JSW స్టీల్, రాంకో సిమెంట్, సెంచురీ ఫ్యానల్స్, ATC టైర్స్, ఆదిత్య బిర్లా గార్మెంట్స్, డిక్సన్ టెక్నాలజీస్, గ్రీన్ లామ్ సౌత్, లారస్ ల్యాబ్స్, ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ మొ॥ భారీ, మెగా పరిశ్రమలు మరియు MSMEల ద్వారా రూ. 14.19 లక్షల కోట్ల పెట్టుబడులు.. తద్వారా 33.63 లక్షల మందికి ఉపాధి అవకాశాలు..

దేశంలో అత్యధిక GSDP వృద్ధిరేటు కలిగిన రాష్ట్రాల సరసన ఆంధ్రప్రదేశ్.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో వరుసగా 3 ఏళ్లు దేశంలోనే నెంబర్ 1 ర్యాంక్ సాధించడంతో పాటు మరెన్నో ప్రతిష్టాత్మక అవార్డులు..

## మారుతున్న పారిశ్రామిక ముఖ చిత్రం.. రాష్ట్ర ప్రగతికి సోపానం...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆదివారం న్యూఢిల్లీలో పొంగల్ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

# ప్రధాని మోడీ

>> ఆయన గోమాతకు పూలదండలువేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరికీ సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, నటి మీనా తదితరులు పాల్గొన్నారు. అలాగే లోక్‌కల్యాణ్‌మార్గ్ నివాసంలో ప్రధానిమోడీ గోవులకు ప్రత్యేక పూజలునిర్వహించారు. అంతేకాకుండా అక్కడకు వచ్చిన గోవులకు పశుగ్రాసం తినిపించారు. ప్రధాని హరిత లాన్లలో గోవులు సందడి సందడిగా తిరిగాయి. సాధాసీదాగా క్యాజువల్ డ్రెస్‌లో ఉన్న మోడీ గోవులకు దగ్గరుండి తినిపిస్తున్న దృశ్యాలు ఆయన నమోయాప్‌లో వైరల్ అయ్యాయి.

భోగి రోజున గోవులకు పశుగ్రాసం తినిపిస్తే సంవత్సరం అంతా మేలు జరుగుతుందని హిందూ సాంప్రదాయంలో ఆనవాయితీగా వస్తోంది. అందుకు అనుగుణంగానే మోడీ సంక్రాంతి సందర్భంగా గోవులకు తన నివాసంలో పశుగ్రాసం తినిపించారు.

# 'న్యాయ్' పోరాటం

>> మణిపూర్‌నుంచే రాహుల్‌గాంధీ ముంబయి వరకూ నిర్వహించతలపెట్టిన భారత్‌జోడోన్యాయ్ యాత్రను ఆదివారం ప్రారంభించారు. 2004లో తాను రాజకీయాల్లో చేరినప్పటినుంచి కూడా ఇలాంటి పాలనా విధ్వంసాన్ని ఎప్పుడూ చూడలేదని అన్నారు. ప్రధాని మోడీ ఇప్పటికీ మీ కన్నీరు తుడిచేందుకు ఈరాష్ట్రానికి రాలేదని, మీతో చేతులు కలిపి నడిచేందుకు ఆయన సుముఖంగా లేరని అన్నారు. బిజెపి రాజకీయాలవల్లనే మణిపూర్ తనపట్టును కోల్పోతున్నదని ఆయన గుర్తుచేసారు.

2004లో తానురాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత మొదటిసారిగా ఈప్రాంతానికి వచ్చానని చరిత్రలో మొట్టమొదటిసారిగా ఇక్కడి పాలన యంత్రాంగం కుప్పకూలిందని, వ్యవస్థ పనిచేయడంలేదని ఆరోపించారు. గత ఏడాదిజూన్ 29వ తేదీ తర్వాతమణిపూర్ మణిపూర్‌లో లేదని రాష్ట్రాన్ని తెగలమధ్య చిచ్చుపెట్టి రెండుగా చీల్చారని, విద్వేషాలను రగిల్చారని, లక్షలాది మంది ప్రజలు ఎన్నో కష్టనష్టాలు అనుభవించారన్నారు. తమ కళ్లముందే తమ వారిని హత్య చేయడం చూసిన ప్రజలు ఈ దురాగతాలను ఇప్పటికీ మరువలేకపోతున్నారన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ సంక్రాంతి

>> తన లక్ష్యమన్నారు.ప్రతి ఒక్కరికి కచ్చితంగా సంక్షేమాన్ని అందిస్తామన్నారు.ఎన్ని సందర్భంలో ఇచ్చిన హామీలన్నింటిని దాదాపు పూర్తి చేసానన్నారు.మెనిపెస్టోలో చెప్పకుండానే అనేక పథకాలను అమలు చేసామన్నారు.కులం,పార్టీ ,ప్రాంతం చూడమన్నారు.గాంధీ కలలుగన్న స్థానిక పాలనను సచివాలయ వ్యవస్థ రూపంలో తెచ్చి ప్రభుత్వ సర్వీసులను ప్రజల గడప వద్దకు చేర్చి చరిత్ర సృష్టించామన్నారు.సంక్షేమ పథకాలతో సహా ప్రభుత్వంతో ఏ పని అయినా అర్హత ఉన్న ఎవరైనా రైట్ రాయల్‌గా వెళ్లి తమ పనిచేయమని కోరవచ్చున్నారు,వైకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు ఏళ్ల పూర్తయిన సందర్భంగా సిఎం జగన్ ట్విటరు వేదికగా చేసిన ట్వీట్‌లోను,సీఎంవో ద్వారా విడుదలైన ప్రకటనల్లో సిఎం జగన్ తన నాలుగేళ్ల పాలనకు ఎంతగానో సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో అఖండ మెజార్టీతో విజయం సాధించి, సంక్షేమ పాలన పూర్తి చేయడం వెనుక నిరంతరం మీఅండ ఉండటం సంతోషంతోగా ఉందన్నారు.మీరు చూపిన ప్రేమ,మీరు అందించిన ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు అవుతోందన్నారు.మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గడిచిన నాలుగేళ్లలో 95శాతానికిపైగా హామీలు అమలు చేసామన్నారు. రాబోయే రోజుల్లో మీకు మరింతగా సేవ చేస్తానన్నారు. మీ ప్రేమాభిమానాలు నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

మీకు సేవ చేసే భాగ్యాన్ని నాకు కల్పించినందుకు మరొక్కసారి అందరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ట్వీట్‌లో స్పష్టం చేసారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.ఈ నాలుగేళ్లలో పజల ఖాతాల్లోకి నేరుగా రూ.రెండు లక్షల కోట్లు వరకు ,పరోక్షంగా సుమారు రూ.1లక్షకోట్లు వరకు జమ చేసామన్నారు.రాష్ట్రంలోని 98శాతం ఇళ్ళకు ఏదో ఒక విధంగా ప్రభుత్వ పథకాలు అందాయని సీఎం జగన్ వివరించారు.ప్రజలకు ఏ కష్టమెచ్చినా ప్రభుత్వం అండగాఉంటుందన్న భరోసా ఇవ్వగలిగామన్నారు.ఇంకా మంచి చేయడానికి మీ ముఖ్యమంత్రిగా, కుటుంబసభ్యుడిగా మరింత తాపత్రయపడుతున్నామన్నారు.ప్రజా శ్రేయస్సు,రాష్ట్రాబివృద్ధే లక్ష్యంగా పరిపాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి సీఎం జగన్ ధన్యవాదాలు తెలియచేసారు. రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు,రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు.రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజవేయదని స్పష్టం చేసారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఆ ఉద్దేశంతోనే రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామనాన్నరు.పేద,బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు.

.గత ప్రభుత్వంలో మాదిరిగా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరంలేకుండా,మీ ఊరిలోనే మీ ఇంటి ముంగిట ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్,ప్రతి మండలానికి కనీసం రెండు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ప్రతి పిహెచ్‌సీలో ఇద్దరు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏ ఒక్క పోస్టు ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశంతో కొత్తగా 53,126 మందికిపైగా వైద్యసిబ్బందిని నియమించిన వైఎస్ జగన్ ప్రభుత్వం సగటున దేశంలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల కొరత 61శాతంగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 4శాతం మాత్రమే కావడం మనకకు గర్వకారణమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2లో భాగంగా వచ్చే జనవరి1 నుంచి ప్రతి వారం గ్రామీణ ప్రాంతాల్లో మండలానికి ఒక గ్రామ సచివాలయంలో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వారం ఒక వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ సూచనమేరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా విలేజీ క్లినిక్కులకు మందులు చేరవేసి, అక్కడి నుంచి ఏఎన్ఎంల ద్వారా సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు నేరుగా ఇంటి వద్దనే ప్రపంచ ఆరోగ్య సంస్థ,జీఎంపీ ప్రమాణాలు గల మందులు ఉచితంగా అందించే ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం, దోర్నాలల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టామన్నారు.ప్రభుత్వవిప్ చెవిరెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాల సందర్భంగా కళా సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి,పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు సీఎంజగన్‌కు సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి,డిప్యూటీ సీఎంలుకొట్టు సత్యనారాయణ, నారాయణస్వామి, మంత్రి ఆదిమూలపు సురేష్, వైకాంగ్రెస్ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి,ఎంపీ నందిగం సురేష్ పలువురు ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఆదివారం అహ్మదాబాద్‌లోని జగన్నాథ ఆలయాన్ని సందర్శించి గోపూజ చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# పల్లెల అభివృద్ధి

>> చేస్తున్న ఇ-క్రాపింగ్ వంటి డేటాను కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. గ్రామ,వార్డు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు,ఇలా గ్రామాల్లోని ప్రభుత్వ వ్యవస్థల వద్ద ఇంటర్నెట్ పనితీరుపై అధికారులు కచ్చితంగా పర్యవేక్షణ చేయాలన్నారు. పనితీరు సమర్థవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్, యునెస్కోవంటి సంస్థలతో కూడా గ్రామస్వామ్యాన్ని కలుపుకుని మనం ముందుకు నడవాల్సివుందన్నారు. ఈ క్రమంలో మనం ఎంత వరకుఎంత వరకు లక్ష్యాలను చేరుకుంటున్నామనే అంశంలో అత్యంత అవగాహన అవసరమన్నారు. లోపాలేమిటో ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. వాటిని సరిదిద్దుకోవాలన్నారు. నిరంతరం మనం ప్రతి విషయంలో నిశిత పరిశీలన చేయాల్సి వుంటుందన్నారు. అందుకు అనుగుణంగా సృజనాత్మకంశాలను గుర్తించాల్సి వుంటుందన్నారు. ఈ క్రమంలో మనకు డేటాను క్రోడీకరించకోవడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఇదే సందర్భంలో డేటాను సేకరించడంతో పని పూర్తయిందనుకోకూడదన్నారు. సేకరించిన డేటా ద్వారా మనం తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయన్నారు. 600లకు పైగా సేవలు అందుబాటులో ఉంచామన్నారు. ఇప్పుడు వాటిని విస్తరించామన్నారు. కనీసంగా 300వరకు సేవలు 72గంటల వ్యవధిలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అయితే ఈ సేవలను అందించే విషయంలో సచివాలయ ఉద్యోగుల్లో అంకిత భావం అవసరమన్నారు. ప్రభుత్వపరంగా ప్రజలకు అందవలసి సేవలన్నింటిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. కలెక్టరు, ఆపై స్థాయి అధికారులను నిరంతరం సచివాలయాలపై పర్యవేక్షణ కలిగివుండాలన్నారు. అలా జరిగినప్పుడు వ్యవస్థ గాటిలో ఉంటుందన్నారు. ఈ విషయంలో స్థానిక సంస్థల, జిల్లా,మండల పరిషత్తు చైర్మన్లు,ఎంఎల్ఎలుఎంపీలు,ఎంఎల్‌సీలు, మంత్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఇక్కడే సచివాలయ వ్యవస్థను మనం ఎంతప్రణాళికాయుతంగా ఒక నిర్మాణాత్మకంశంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్.డిజిటల్ వ్యవస్థలను పటిష్టంగా, నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అమలు చేస్తామన్నారు.

పల్లెకు పట్టణానికి తేడా లేకుండా సాంకేతిక మార్పులు గ్రామాలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. బాధ్యతగా ప్రజలకు సేవలను అందించడంతో పాటుగా జవాబుదారీతనం లోపించకూడదన్నారు. ఈ వ్యవస్థకు మంచి గుర్తింపును తీసుకున వచ్చే దిశలో వాలంటీర్లు పనిచేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులు సేవలను విస్తరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే వారి సేవలకు,వారు చేస్తున్న పనికి అత్యంత గుర్తింపును ఇవ్వాలన్నారు. ఈ క్రమంలోనే గ్రామస్థాయి నుంచి వాలంటీర్లను ప్రభుత్వం సముచిత రీతిన ప్రతి ఏటా సత్కరిస్తుందన్నారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం,లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచా మన్నారు. ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సి వుందన్నారు. ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు. అయితే గ్రామ సచివాలయసిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు..ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక అడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు. పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు. లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలవద్ద ఆ నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు. అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ది,ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:14/01/24

| DAY - SINGAM SERIES Dr No:221 | DAY - KUIL SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.100000/- 763957 | 1st Prize Rs.100000/- 233246 |
| 2nd Prize Rs.7000/- 45838 | 2nd Prize Rs.7000/- 62616 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 37002 39001 40063 42015 60560 | 09645 11044 40409 40562 45607 |
| 62978 72725 74981 84118 94916 | 48948 71339 72234 75433 96109 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1790 2434 4687 4899 5718 5763 6769 | 1059 1288 2874 2957 3382 5453 5921 |
| 8476 8533 8842 | 7262 7976 9336 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0517 1391 2979 4424 5070 5462 5734 | 2150 3093 4079 4790 5099 6220 6261 |
| 8089 8463 9904 | 6488 7032 9094 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1607 2773 3860 5478 6794 9213 | 0073 1206 2253 4100 5611 7594 9306 |
| 0070 1646 2796 4113 5517 6946 9319 | 0168 1208 2442 4221 5615 7736 9329 |
| 0090 1935 2841 4167 5666 7003 9457 | 0265 1213 2551 4254 5638 7829 9451 |
| 0189 1969 2931 4259 5680 7011 9460 | 0299 1249 2564 4262 5701 7859 9478 |
| 0288 2041 2971 4416 5742 7059 9606 | 0315 1251 2589 4391 5974 8008 9655 |
| 0354 2139 3138 4432 5786 7067 9647 | 0399 1307 2748 4625 6036 8029 9716 |
| 0456 2162 3179 4646 6315 7102 9654 | 0493 1376 2765 4725 6305 8162 9793 |
| 0530 2169 3303 4682 6334 7235 9687 | 0550 1409 3101 4828 6370 8297 9806 |
| 0612 2174 3358 4785 6417 7526 9690 | 0568 1436 3458 4879 6649 8409 9814 |
| 0660 2183 3440 4855 6479 8556 9945 | 0618 1498 3649 4964 6892 8566 9835 |
| 0899 2234 3551 4864 6502 8631 | 0742 1502 3780 5025 6971 8635 |
| 0926 2255 3633 4921 6506 8637 | 0896 1705 3843 5220 7150 8902 |
| 0931 2316 3668 4976 6512 8667 | 0912 1941 3952 5258 7182 8942 |
| 0944 2457 3799 5298 6718 9067 | 1010 1958 4022 5470 7185 8999 |
| 1549 2547 3848 5413 6786 9135 | 1129 2195 4046 5577 7374 9071 |

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:14/01/24

| DAY - ROSA SERIES Dr No:221 | DAY - DEAR SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.100000/- 752198 | 1st Prize Rs.100000/- 528862 |
| 2nd Prize Rs.7000/- 00374 | 2nd Prize Rs.7000/- 48245 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00726 17927 28943 37202 45804 | 03328 05627 30728 31261 32250 |
| 57172 75528 79008 85921 92293 | 34383 43653 73433 73936 80538 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0668 0820 2454 2513 2796 3224 5428 | 2064 2495 3216 3230 4277 4384 6038 |
| 5889 8907 9981 | 7043 8314 8522 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0531 1329 1535 3479 4003 4407 5624 | 3249 4779 6036 6074 6449 6506 6980 |
| 8697 8917 9596 | 7663 8768 8941 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0102 1687 3565 4945 5728 7068 8958 | 0107 1937 2859 4286 6373 7612 9422 |
| 0161 1840 3569 4964 5831 7251 8985 | 0591 1962 2982 4606 6383 7687 9430 |
| 0208 1935 3603 5105 6055 7434 9062 | 0612 2042 2998 4891 6451 7974 9452 |
| 0297 2094 3759 5126 6073 7492 9166 | 0613 2082 3188 4949 6452 8121 9514 |
| 0384 2132 3866 5187 6127 7512 9235 | 0654 2239 3291 5085 6571 8198 9565 |
| 0523 2150 3930 5207 6406 7599 9361 | 0754 2289 3330 5130 6621 8399 9642 |
| 0637 2155 3948 5450 6552 7635 9636 | 1086 2360 3352 5156 6639 8527 9751 |
| 0646 2230 4087 5457 6592 7757 9728 | 1191 2375 3445 5284 6653 8791 9762 |
| 0662 2243 4122 5501 6636 7777 9916 | 1212 2381 3577 5526 6957 8803 9964 |
| 0774 2504 4206 5542 6687 7873 9998 | 1214 2428 3658 5853 7004 8890 9986 |
| 1017 2604 4273 5566 6765 7902 | 1427 2465 3774 5967 7023 8905 |
| 1321 2683 4347 5591 6767 7984 | 1550 2560 3934 6068 7091 9010 |
| 1338 2905 4592 5630 6814 8341 | 1727 2651 4044 6201 7093 9122 |
| 1481 2977 4638 5652 6871 8406 | 1925 2680 4096 6337 7168 9158 |
| 1571 3514 4863 5726 7001 8673 | 1931 2848 4274 6367 7246 9304 |

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:14/01/24

| DAY - THANGAM SERIES Dr No:221 | DAY - VAIRAM SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.100000/- 214342 | 1st Prize Rs.50000/- 948634 |
| 2nd Prize Rs.7000/- 12686 | 2nd Prize Rs.7000/- 54874 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13295 30813 53727 69701 72471 | 05966 08707 26722 29346 41030 |
| 84593 85441 86645 91171 97921 | 44764 89615 93492 95490 96527 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0161 1778 1989 4043 4613 6282 7390 | 1209 1617 1643 2014 3682 4179 5381 |
| 8729 8890 9405 | 5853 5879 7759 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0110 1109 2899 3582 3736 4767 4891 | 1071 1640 4998 5150 5904 5954 6886 |
| 5918 8408 9065 | 8374 8770 8798 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0033 1540 2782 4772 6239 7705 9110 | 0127 1464 2821 4364 5761 7559 8966 |
| 0045 1640 2940 4826 6413 7746 9239 | 0188 1534 2936 4501 5783 8150 9024 |
| 0195 1656 3059 4943 6420 7759 9252 | 0385 1605 2939 4507 5916 8204 9031 |
| 0261 1701 3124 5050 6429 7828 9312 | 0745 1620 3009 4570 6100 8229 9096 |
| 0407 1750 3139 5084 6523 8007 9381 | 0806 1639 3159 4652 6126 8352 9334 |
| 0433 1853 3728 5278 6541 8016 9428 | 0816 1680 3309 4732 6360 8557 9565 |
| 0441 1958 3777 5346 6575 8188 9438 | 0875 1757 3329 4820 6727 8616 9602 |
| 0518 2076 3801 5541 6745 8289 9643 | 0897 1803 3596 4867 6835 8643 9719 |
| 0784 2080 3878 5551 6784 8318 9892 | 0914 1927 3607 4893 7034 8666 9757 |
| 0793 2169 4053 5634 6869 8624 9931 | 0961 2244 3676 4961 7089 8681 9897 |
| 0897 2182 4109 5674 6971 8827 | 0963 2328 3826 5016 7121 8704 |
| 0921 2458 4221 5912 7080 8886 | 1115 2373 3852 5431 7135 8742 |
| 1024 2543 4255 5936 7255 8918 | 1249 2529 3993 5510 7156 8807 |
| 1470 2551 4384 5974 7550 8952 | 1274 2718 4038 5523 7439 8930 |
| 1530 2609 4628 6100 7628 9011 | 1320 2778 4113 5593 7460 8936 |

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:14/01/24

| DAY - NALLANERAM SERIES Dr No:221 | DAY - MANI SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.50000/- 189325 | 1st Prize Rs.50000/- 859833 |
| 2nd Prize Rs.7000/- 06929 | 2nd Prize Rs.7000/- 53214 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01512 04726 06354 26097 28540 | 15093 17831 31141 41274 42967 |
| 48887 70230 73352 96206 98595 | 53900 77857 81513 86778 91648 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1768 2935 3146 4722 5640 7101 7337 | 1355 2142 2844 5275 6363 6612 8179 |
| 8038 8238 8927 | 9146 9391 9714 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0082 0305 1452 4398 5280 6480 7475 | 0132 0599 1068 1399 1468 2191 2758 |
| 8897 9506 9838 | 3677 5463 9959 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 1179 2725 3961 5467 7071 8674 | 0042 1899 3637 5027 6339 8081 9165 |
| 0173 1283 2765 4001 5473 7072 8734 | 0054 1999 3640 5034 6349 8146 9199 |
| 0181 1354 3056 4036 5481 7122 8735 | 0077 2247 3714 5059 6391 8168 9224 |
| 0185 1542 3195 4157 5510 7154 8875 | 0217 2399 3735 5342 6540 8186 9235 |
| 0187 1576 3252 4549 5575 7306 9307 | 0362 2597 3868 5371 6745 8224 9398 |
| 0225 1729 3271 4561 5597 7312 9320 | 0376 2705 3895 5402 6757 8493 9637 |
| 0264 1837 3426 4595 5866 7402 9389 | 0417 2751 3914 5601 6877 8557 9661 |
| 0457 2088 3571 4653 5986 7454 9399 | 0726 2877 4133 5606 6930 8600 9847 |
| 0471 2122 3574 4819 6028 7522 9489 | 0865 2900 4181 5658 7009 8631 9854 |
| 0528 2153 3613 4925 6053 7535 9654 | 1023 2953 4190 5717 7587 8652 9970 |
| 0772 2163 3657 4941 6514 7824 | 1181 2962 4346 5825 7590 8755 |
| 0981 2225 3743 4982 6553 7940 | 1411 2963 4459 5864 7642 8819 |
| 1009 2264 3843 5061 6672 7946 | 1665 3055 4598 6034 7799 8890 |
| 1153 2455 3908 5329 6942 8351 | 1738 3460 4794 6201 7919 8915 |
| 1164 2560 3953 5361 7033 8545 | 1860 3532 4928 6302 8080 9108 |

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:14/01/24

| DAY - KUMARAN SERIES Dr No:221 | DAY - VISHNU SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.50000/- 432200 | 1st Prize Rs.50000/- 632965 |
| 2nd Prize Rs.7000/- 83500 | 2nd Prize Rs.7000/- 57129 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04418 12788 20546 39178 39221 | 12561 15437 18620 26641 33381 |
| 42197 44548 51419 52455 73015 | 48554 57298 62499 68363 71320 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2824 4382 4998 5563 5762 5991 6051 | 0755 3928 4102 5432 5799 5908 7137 |
| 6531 6596 9731 | 7338 8665 8877 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0785 1088 3236 3247 3969 4206 6256 | 2658 3291 6124 6162 6236 6740 7231 |
| 7172 8767 9079 | 7481 8585 9054 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1707 3209 5170 6279 7697 9233 | 0172 1801 3131 4687 5479 7909 9367 |
| 0057 1842 3282 5293 6377 7778 9266 | 0297 1828 3184 4759 5521 8014 9424 |
| 0089 2145 3588 5301 6417 8025 9345 | 0429 1969 3321 4824 5605 8071 9451 |
| 0203 2307 3789 5319 6454 8042 9370 | 0494 2094 3378 4828 5658 8139 9463 |
| 0419 2354 3959 5411 6469 8131 9392 | 0631 2259 3401 4831 6083 8253 9566 |
| 0497 2435 4020 5446 6546 8511 9460 | 0820 2390 3479 4843 6397 8339 9642 |
| 0519 2548 4035 5461 6635 8596 9497 | 0851 2534 3545 4861 6651 8352 9682 |
| 0548 2631 4037 5663 6728 8664 9560 | 0873 2682 3780 4937 6890 8436 9698 |
| 0624 2643 4099 5712 6813 8888 9646 | 0902 2711 3893 4987 6896 8541 9729 |
| 0827 2658 4116 5749 6913 8926 9977 | 0941 2726 4057 5008 6970 8568 9912 |
| 0915 2706 4335 5931 6983 8941 | 1324 2795 4229 5075 6994 8635 |
| 1114 2898 4357 6046 7138 9003 | 1415 2805 4277 5076 7011 8710 |
| 1270 2969 4721 6119 7145 9059 | 1455 2898 4404 5088 7121 9200 |
| 1431 3008 4770 6134 7335 9132 | 1473 3076 4550 5199 7601 9217 |
| 1586 3114 5146 6250 7424 9219 | 1538 3083 4605 5317 7816 9273 |

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:14/01/24

| SWARNALAXMI SERIES Dr No:221 | DAY - LION SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.50000/- 351809 | 1st Prize Rs.50000/- 315991 |
| 2nd Prize Rs.7000/- 95598 | 2nd Prize Rs.7000/- 83416 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16421 16950 27641 38235 49871 | 15481 26417 26916 37424 48361 |
| 51167 51948 73435 84366 84945 | 59725 61772 72670 83764 94435 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0955 1258 2443 3289 5677 6501 8644 | 0420 1137 2349 5049 5910 6177 6518 |
| 8880 8925 9487 | 7485 8467 8987 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0533 1162 1283 1911 4509 6457 6645 | 0458 1878 3168 6125 6743 6904 8481 |
| 7058 9277 9969 | 8484 8887 9483 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0121 1422 2833 4607 5875 7567 8700 | 0176 1251 2559 4341 5285 6559 8321 |
| 0367 1427 2922 4710 5939 7623 8830 | 0231 1373 2604 4361 5323 6644 8497 |
| 0536 1693 2950 4981 6022 7667 9027 | 0471 1400 2857 4365 5384 6774 8626 |
| 0701 1710 3104 4997 6058 7675 9147 | 0514 1456 2944 4382 5405 6823 8699 |
| 0752 1821 3138 5103 6134 7680 9240 | 0632 1700 3006 4465 5551 6943 8862 |
| 0764 1933 3155 5137 6178 7876 9468 | 0748 1760 3065 4554 5773 7090 9007 |
| 0821 1939 3188 5172 6553 8027 9583 | 0764 2030 3228 4585 5811 7137 9089 |
| 0877 2025 3228 5197 6607 8104 9708 | 0782 2067 3230 4777 5829 7438 9180 |
| 0987 2084 3274 5322 7137 8107 9776 | 0825 2148 3363 4846 6080 7464 9189 |
| 0997 2115 3348 5417 7138 8141 9783 | 0954 2221 3368 4939 6186 7467 9282 |
| 1106 2147 3534 5634 7167 8207 | 1042 2276 3377 4970 6276 7496 |
| 1113 2355 3792 5636 7221 8365 | 1069 2411 3507 5048 6315 7502 |
| 1196 2361 3901 5764 7254 8411 | 1079 2443 3632 5069 6333 7625 |
| 1324 2618 4003 5809 7421 8450 | 1105 2470 3765 5137 6419 7957 |
| 1372 2637 4577 5832 7498 8627 | 1150 2478 3933 5156 6444 8317 |

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' తీర్పు రేపు

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17-ఏ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా తనపై నమోదు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కొట్టేయాలంటూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల 16 తీర్పు వెలవరించనుంది. ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు దాఖలు చేసిన కేసును, స్కిల్ డెవలప్‌మెంట్ కేసుల చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్‌పై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లు ఈ నెల 17,19వ తేదిల్లో సుప్రీంకోర్టులో విచారణకు రానున్నాయి. సుప్రీం కోర్టు వాటికంటే ముందే 17-ఏపై నిర్ణయాన్ని వెలువరించనున్నది. హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టేస్తూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డి గడిచిన ఏడాది సెప్టెంబరు22న తీర్పు ఇచ్చారు. దీనిపై ఆ మరుసటి రోజేచంద్రబాబు సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసారు. దాన్ని త్వరగా విచారణకు స్వీకరించాలని చంద్రబాబు న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా సీజెఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ముందుకు వెళ్లారు. ఈ కేసు అదే నెల 27న జస్టిస్ సంజీవ్ ఖన్నా,జస్టిస్ ఎస్‌వీఎస్ భట్‌ల ధర్మాసనం ముందుకు వచ్చింది.

# కోడి గెలిచింది!

>> డబ్బులు వసూళ్లు చేశారు. మొదటి రోజు కావడంతో కొంత సందిగ్ధత నెలకొన్న ఆలస్యంగా ప్రారంభమైన పందాలు క్షణాల్లోనే ఊపందుకున్నాయి. పందెం రాయుళ్లకు కావాల్సిన సకల సౌకర్యాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. పందెం రాయుళ్లతో పాటు కొందరు నేతలు కూడా వీటిని తిలకించేందుకు తరలివచ్చారు. సంక్రాంతి సంబరాలకు పేరెన్నికగన్న జిల్లాల్లో వందల సంఖ్యలో పందాలు జరగ్గా లక్షల్లో చేతులు మారాయి. ముందుగా కఠిన చర్యలు పూనుకున్న పోలీసులపై చూసి చూడనట్లు వ్యవహరించడంతో గ్రామాల్లో జంకూ బొంకూ లేకుండా బహిరంగంగానే పందాలు నిర్వహించారు. కోడి పందాలు, గుండాట, పేకాట ఆడుతూ మొత్తంగా కోట్లలో చేతులు మారినట్లు అంచనా వేస్తున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ పందాలు రెండో రోజు మరింత ప్రతిష్టాత్మకంగా జరిగేందుకు అవకాశం ఉంది. పందాలవద్ద స్టాల్స్‌ని కూడా ఏర్పాటు చేసి అధికార పార్టీ నేతలే వాటిని ప్రారంభించారు.

# చంద్రబాబు

>> శ్రీమాన్, కనుమూరి హైమావతి, సుచరిత నారావారిపల్లికి చేరుకున్నారు. ఆదివారం వీరంతా బోగి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. చంద్రబాబు రాకను పురస్కరించుకుని టిడిపి రాష్ట్ర కార్యదర్శి హేమాంబరధరరావు, మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ, మాజీ ఎంఎల్‌సి దొరబాబు, పులివర్తి సుధారెడ్డి, పులివర్తి వినీల్, పలువురు టిడిపి నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

## వారం - వర్జ్యం

తేది : 15-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం, శ్రావణ కార్తె
హేమంత ఋతువు, శుక్లపక్షం
శు.చవితి తె.04.59, పంచమి రా.2.17
శతభిష ఉ.8.06, వ.మ.1.59-3.27
దు.మ.12.47-1.32, 2) మ.3.01-3.46
శుభసమయం - ఉ.6.00-6.50,
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. శుభవార్తా శ్రవణం చేస్తారు.

**వృషభం :** మీపై మీ వైరి వర్గం చేసే ప్రచారాలు మీ మీద ఏమాత్రం ప్రభావం చూపవు.

**మిథునం :** ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. అదృష్టం కలిసి వస్తుంది.

**కర్కాటకం :** ఎదురుచూడని అవకాశాలు కలిసి వస్తాయి. వాటిని నేర్పుగా ఉపయోగించుకోండి.

**సింహం :** వృత్తి ఉద్యోగ వ్యాపార సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి.

**కన్య :** ఒకానొక ప్రయాణం మీకు అనుకూలంగా మారుతుంది. నరఘోష అధికంగా ఉంటుంది.

**తుల :** విపరీతమైన పని ఒత్తిడి మీ ఆరోగ్యాన్ని చెడగొట్టవచ్చు.తలపెట్టిన కార్యంలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం :** ఇతరులను మెప్పించి మీ పనులు సానుకూల పరచుకుంటారు. స్నేహ ఒప్పందాలు బలపడతాయి.

**ధనుస్సు :** ఒక ఆహ్వానానికి, ప్రకటనకు లేదా ఉత్తరానికి మీరు ప్రతిస్పందిస్తారు.

**మకరం :** కార్యాలయంలో నూతనోత్సాహంతో శ్రమించి మంచి ఫలితాలు సాధిస్తారు.

**కుంభం :** సాంకేతిక లోపాల వలన మీకు అందవలసిన సమాచారం సకాలంలో మీకు చేరకపోవచ్చు.

**మీనం :** వృత్తి సంబంధమైన అభివృద్ధిలో ఆటంకాలు తొలగిపోతాయి. వాహన యోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది :16-01-2024, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం, శ్రావణ కార్తె
హేమంత ఋతువు, శుక్లపక్షం
షష్ఠి రా.11.58, పూర్వాభాద్ర తె.6.09
ఉత్తరాభాద్ర తె.4.38,వ.మ.3.09-4.38
దు.ఉ.9.03-9.48, 2) రా.10.28-11.13
శుభసమయం-ఉ.7.10-7.40,
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** అకారణముగా ఒక మిత్రుడితో విరోధం రాకుండా ముందు జాగ్రత్త వహించండి.

**వృషభం :** ధైర్యంతో తీసుకున్న ఒక నిర్ణయం సరికొత్త మలుపుకు దారి తీస్తుంది. తీర్థయాత్రలు చేస్తారు.

**మిథునం :** వ్యాపారానికి, ఉద్యోగానికి సంబంధించిన ఒక ఉపయోగకరమైన సమాచారాన్ని మీరు అందుకుంటారు.

**కర్కాటకం :** మాట తొందరపాటు మిమ్ములను ఇబ్బందులకు గురి చేసే సూచనలు ఉన్నాయి.

**సింహం :** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. దైవ దర్శనం చేసుకుంటారు.

**కన్య :** ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. దైవానుగ్రహం అన్ని వేళలా అండగా ఉంటుంది.

**తుల :** గృహ సమస్యల నుండి బయటపడతారు. వెన్నునొప్పి బాధించే సూచనలు ఉన్నాయి.

**వృశ్చికం :** కనిపించని కృతజ్ఞత కొరకు ఎదురు చూసి నిరాశ పడతారు. ఆర్థికంగా బాగుంది.

**ధనుస్సు :** మీ పరిజ్ఞానానికి ప్రశంసలు లభిస్తాయి. శుభవార్తా శ్రవణం చేస్తారు. వస్తు కొనుగోలు.

**మకరం :** కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఆర్థికంగా లాభాలు పొందుతారు.

**కుంభం :** సంస్థలో మీ సహచరుల సౌజన్యంతో కలిసి కొన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మీనం :** వివాదాలకు విభేదాలకు దూరంగా ఉండండి. కుటుంబంలో ఒకరి ఆరోగ్యం నలతగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 346, పేజీలు : 12 వెల : 6.50

షిండే శివసేనలో చేరిన కేంద్ర మాజీమంత్రి మిలింద్ దేవర 5లో

రేపు ప్రధాని మోడీ లేపాక్షి సందర్శన 6లో

# గంజాయి స్మగ్లింగ్‌పై కొరవడిన నిఘా!

**ఎపిలో వేల ఎకరాల్లో సాగు**
**కానరాని కఠిన చర్యలు**

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలకు వేల కిలోల గంజాయి స్మగ్లింగ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారిం ది. ఎపిలోని పలు జిల్లాలలో వేల ఎకరాల్లో గంజాయి సాగవుతున్న విషయం బహిరంగ అంశమే అయినా దీనిని పూర్తిగా నివారించడంలో సర్కారీ విభాగాలు వైఫల్య ్యం చెందగా ఈ క్రమంలోనే స్మగ్లర్లు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది. ఎపితో పాటు ఆ రాష్ట్రానికి సరిహద్దుగా వున్న ఒడిషా నుంచి వస్తున్న గంజాయి తెలు గు రాష్ట్రాలతో పాటు అనేక రాష్ట్రాలకు తెలుగు రాష్ట్రాల మీదుగా నిత్యం స్మగ్లింగ్ అవుతూనే వుందంటే అతిశయోక్తి కాదు. స్మగ్లర్ల పెట్టుబడితో ఎలాంటి చీడల బెడద లే కుండా దండిగా లాభాలు తెచ్చిపెడుతున్న గంజాయి సాగు ఇప్పుడు రెండు రాష్ట్రాలలోని పలు జిల్లాలలో వందల సంఖ్యలో స్మగ్లర్లకు కాసులు కురిపిస్తుండడం విశేషం. గంజాయి సాగును పూర్తిగా నివారించే అంశంలో సర్కారీ విభాగాలకు చిత్తశుద్ధి లేకపోవడం, అడపాదడపా జరుగుతున్న దాడులతో తూతూ మంత్రం కేసులు మినహా కఠిన చర్యలు లేక పోవడం స్మగ్లర్లకు వరంగా మారింది. కేంద్ర నార్కోటిక్ బ్యూరో గణాంకాల ప్రకారం దేశంలోని 15 రాష్ట్రాల్లో గంజాయి సాగు ఏయేటికాయేడు పెరుగుతూనే వుంది. ఈశాన్య రాష్ట్రాల్లో గంజాయి సాగు ఎక్కువగా వుండగా దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడుతో పాటు ఎపి వాటా ఎక్కువగా వుందని ఆ గణాంకాలు తేల్చాయి. ఎపిలో గంజాయి సాగు ఈ నాటికి కాదన్న విషయం అందరికి తెలిసిందే. గంజాయి సాగుకు అనువైన అనేక మారుమూల ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు, దట్టమైన అటవీ ప్రాంతాలు, పోలీసులు, అబ్కారీ, రెవెన్యూ శాఖల అధికారులు సులభంగా వెళ్లలేని గ్రామాలు ప్రస్తుతం ఎపిలో వందల సంఖ్యలో వున్నాయి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో గంజాయి సాగు ఎక్కువగా వుందని అబ్కారీ శాఖల వార్షిక నివేదికలు చెబుతున్నాయి. ఎపిలో గంజాయి సాగుకు సంబంధించి ఇంత పక్కాగా లెక్కలు వున్నా దీని నివారణకు పగడ్బందీ వ్యూహం లేక పోవడం స్మగ్లర్ల పాలిట వరంగా మారింది. గంజాయి సాగు అనేది అప్పటికప్పుడు తీసు కునే నిర్ణయం కాదు. గంజాయి సాగు అంటే వరిపంట సాగులా వుండదనేది తెలిసిందే.



## శుభాకాంక్షలు

మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**
పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 17వ తేదీ బుధవారం

# రాష్ట్రంలో సంక్షేమ సంక్రాంతి

**కుటుంబ సమేతంగా పండుగ వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్**
**రైతులకు పూర్తిస్థాయిలో సాయం అందిస్తున్నామన్న సిఎం**
**అలరించిన గోదాకల్యాణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు**

**విజయవాడ,జనవరి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఒక కుటుంబం సుఖఃసంతోషాలతో ఉండాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వారి సంక్షేమ కోసం పలు పథకాలను అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నివాసంలోని గోశాల ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఎం జగన్ తన భార్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం ద్వారా ఈ ఉత్సవాలను ప్రారంభిం చారు. ఈ వేడుకల్లో సిఎం వైఎస్ జగన్ దంపతులు పాల్గొన్నారు. పంచెకట్టుతో సంప్రదాయ దుస్తుల్లో వేడుకలకు సిఎం హాజరయ్యారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. వేడుకల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీవిఘ్నేశ్వరునికి సిఎం జగన్ దంపతులు తొలిపూజలు చేసారు. శ్రీతిరుమల వెంకన్న ఉత్సవ మూర్తి పూజలు చేసారు. అపూర్వంగా జరిగిన ఈ వేడుకలో చిన్నారులతో సిఎం జగన్ సరదాగా కాసేపు ముచ్చటించారు. సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన కళాకారులను స్వయంగా సిఎం జగన్ దంపతులు అభినందిం చారు. గంగిరెద్దులను ముద్దాడారు. నవజాత శిశువు ఒక తల్లి సిఎం జగన్ వద్దకు తీసుకుని రాగా సంప్రదాయ సిద్ధంగా నామకరణం చేసారు. హరిదాసులకు సిఎం జగన్ దంపతులు మేర(సారె) సమర్పించారు. భారతీ రెడ్డి పావురాలు ఎగురవే సారు. తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని పేర్కొన్నారు.

ప్రతి ఇంట ఆనందాలు వెల్లి విరియాలని సిఎం జగన్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భోగి పండుగ శుభాకాం క్షలు తెలియచేశారు. 'మన సంస్కృతి సంప్రదాయా లకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసా యానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి, భోగిమంటలు, రంగవల్లులు, పండుగ తెచ్చే సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామ న్నారు. ప్రజలందరికి భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సంద ర్భంగా వ్యవసాయరంగానికి చెందిన అధికారులు, సిఎంవో అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరికి మంచి జరగాలన్నదే ≫2


ఆదివారం విజయవాడలో భోగి వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్ దంపతులు, ఎమ్మెల్యేలు

## సంక్రాంతి వేడుకల్లో ప్రధాని మోడీ


ఆదివారం న్యూఢిల్లీలో సంక్రాంతి వేడుకల్లో భాగంగా గోపూజ చేస్తున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 14:** దేశ రాజధానిలో ప్రధానిమోడీ కేంద్ర మంత్రి ఇంట జరిగిన సంక్రాంతి వేడుకలకు హాజరయ్యారు. కేంద్ర మంత్రి తమిళనాడుకు చెందిన ఎల్ మురుగన్ నివాసంలో తమిళ సంక్రాంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ప్రధాని తమిళ సాంప్రదాయాలను గౌరవిస్తూ పంచెకట్టులో రావడం విశేషం. కేంద్రమంత్రి మురుగన్ నివాసంలోనే ≫2

# నగరాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

**గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగం**
**ప్రతి సంక్షేమ కార్యక్రమం లక్ష్యాలు సాధించే దిశలో సాగాలి: సిఎం జగన్**

**విజయవాడ,జనవరి14ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి పల్లెను పట్టణాలకు, నగరాలకు దీటుగా సమస్త ఆధునీక సదుపాయాలు కల్పించే దిశలో ఎపి ప్రభుత్వం చర్యలుచేపట్టింది. ప్రతి పల్లెలోను విధిగా అంతర్జాలయం వ్యవస్థ, డిజిటల్ గ్రంథాయాలను ఏర్పాటు చేసేందుకు నిర్దిష్ట వ్యవధిని ఏర్పాటు చేసుకుంది. పల్లెల ప్రగతి కోసం అమలు చేస్తున్న కార్యాచరణను సిఎం జగన్ నిరంతరం పర్యవేక్షిస్తు న్నారు గ్రామ, వార్డు సచివాలయ పర్యవేక్షణ వ్యవస్థ అందిస్తున్న సమాచారాన్ని అనుసరించి అధికారు లతో సిఎం టచ్‌లో ఉంటుందన్నారు. గ్రామ సచివా లయ వ్యవస్థలో మెరుగైన సేవలను అందించేం దుకు సంస్కరణలు చేపడుతున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగంతో పాటు పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పనితీరు బాగుండేం దుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేసామన్నారు. సచివాలయాల్లో సేవలకు సంబంధించి ప్రజా ఫిర్యాదులను నేరుగా 1902 నంబరును అందుబా టులోకి తీసుకుని వచ్చామన్నారు. గ్రామీణ వ్యవస్థలో మౌలిక దిశలో మార్పులు అమలుకు సంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు ఇస్తున్నారు.

ఈ క్రమంలో అధికారులతో సిఎం జగన్మోహనరెడ్డి అనుసంధానమవుతూ రాష్ట్రం సుస్థిర సమగ్రాభి వృద్ధిని సాధించేందుకు ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 17లక్ష్యాలను అందుకునే విధంగా సంక్షేమ కార్యక్ర మాలు అమలు కావాలన్నారు. ఈ లక్ష్యాలను చేరకునే క్రమంలో ఐక్యరాజ్యసమితి, అనుబంధ విభాగాలు సహ ప్రపంచస్థాయి సంస్థల భాగ స్వామ్యం తీసుకోవాలన్నారు. ప్రజల ముంగిటకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న పాత్ర అపూర్వమన్నారు. ఇందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశలో ముందుకు సాగాలన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ సచివాలయాల్లో డేటా క్రోడీకరణను ఒకరికి అప్పగించాలన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉండే డిజిటల్ అసిస్టెంట్‌కు ఈ బాధ్యతలను అప్పగించా లన్నారు.

మండల స్థాయిలో ఉన్న ఉద్యోగి దీన్ని పర్యవేక్షిం చాల్సి వుంటుందన్నారు. ఇది ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కీలకమైన నిరంతర ప్రక్రియగా జరగాల్సి వుందన్నారు. రైతు భరోసా కేంద్రాల పట్ల డేటా క్రోడీకరణ అంశంపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ≫2


ఆదివారం నారావారిపల్లెలో చంద్రబాబుకు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

## సొంతూరు సంబరాలకు చంద్రబాబు

**చంద్రగిరి, జనవరి 14 ప్రభాతవార్త:** సొంతూరు నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపు కునేందుకు టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదివారం తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నారావారిపల్లికి చేరుకున్నారు. సంప్రదాయానుసారం ప్రజలంతా ఏడాదికి ఒక మారు తమ స్వగ్రామంలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలనే చంద్రబాబు ముందుగా తను ఆచరిస్తూ వస్తున్నారు. సంక్రాంతి సంబరాలకు ఇప్పటికే నారా భువనేశ్వరీ, నందమూరి వసుంధర, నారా దేవాన్ష్, నందమూరి రామకృష్ణ, నారా ఇందిర, తేజశ్వనీ, లోకేశ్వరీ, ≫2


ఆదివారం మణిపూర్‌లో భారత్ జోడో యాత్రను ప్రారంభిస్తున్న ఖర్గే, రాహుల్ గాంధీ

## మోడీ అన్యాయ పాలనపై 'న్యాయ్' పోరాటం

**మణిపూర్‌లో మలిదశ భారత్ జోడోయాత్రను ప్రారంభించిన రాహుల్ గాంధీ**
**మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేది కాంగ్రెస్సే: రాహుల్**
**తౌబాల్‌లో ప్రారంభసభకు భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు**

**న్యూఢిల్లీ, జనవరి 14:** కేంద్రంలోని భారతీయ జనతాపార్టీకి, ఆపార్టీ సైద్ధాంతిక గురువు ఆర్‌ఎస్ ఎస్‌కు మణిపూర్ భారత్‌లో అంతర్భాగంగా కనిపిం చడంలేదని, అంతర్గత సమస్యలతో రాష్ట్రంలో వందలాదిమంది నిరాశ్రయులు కాగా, లెక్కకుమిం చిన ప్రజలు మరణించినా ఇప్పటికీ ఆ రాష్ట్రంవైపు ప్రధానిమోడీ కన్నెత్తి చూడలేదని వాయనాడు ఎంపి ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఇంపాల్‌కు దక్షిణాన ఉన్న తౌబాల్‌లో భారత్‌జోడో న్యాయ్ యాత్రనుప్రారంభించిన తర్వాత హాజర యిన కార్యకర్తలు ప్రజలనుద్దేశించి ప్రసం గించారు. హింసతో అట్టుడికిపోతున్న ≫2



# కోడి గెలిచింది!

**● పత్తాలేని పోలీసులు ● అడ్డు అదుపు లేని జూదాలు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 14, ప్రభాతవార్త:** అనుమతులు లేవంటూ హెచ్చరించిన పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు పత్తా లేకపోవడంతో కోడి పందాల రాయుళ్లు చెలరేగిపోయారు. ఎన్నికల సమయంలో జరుగుతున్న సంక్రాంతికి అనధికార అనుమతులుతో యదేచ్ఛగా పందాలు జరుగుతు న్నాయి. కోడిపందాలతో పాటు మద్యం, గుండాట, పేకాట శిబిరాలతో తిరునాళ్ళను తలపించాయి. ఎక్కడికక్కడ పందాలు నిర్వహణకు బరులను ఏర్పాటు చేసిన జూదరులు అనుమతి లేదంటూ హెచ్చరికలు జారీ చేసినా ఏమాత్రం ఖాతరు చేయ లేదు. స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా తరలివచ్చి పందాల్లో పాల్గొన్నారు. వైఎస్సా ర్‌సిపి నాయకులు పట్టుబట్టి అనుమతులు ఇప్పిం చేందుకు ఒత్తిళ్ల తేవడంతో పోలీసులు చేతులెత్తే శారు. దీంతో కోడిపందాలవద్ద బడాబాబులు కార్లతో పాటు, వేలాది వాహనాలు బారులు తీరాయి. సందడిగా మారిన పందాల బరువు నిర్వాహకులు కోడి పందాలతోపాటు పేకాట, గుండాట, మద్యం అమ్మకాలకు పెద్ద మొత్తంలో ≫2

# ఓడలరేవు తీరంలో 'కైట్ ఫెస్టివల్'

**కళకళలాడిన సాగర తీరం**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ మొదటి రోజైన ఆదివారం అంబేడ్కర్ కోనసీమలోని ఓడలరేవు తీరంలో బీచ్ కైట్ ఫెస్టివల్ కోలాహాలంగా సాగింది. సాగర తీరంలో చిన్నారులు మొదలుకొని పెద్ద వారి వరకు పతంగులను ఎగురవేస్తూ ఉత్సాహంగా కనిపించారు. ఓ వైపు సాగర హోరు మరోవైపు పతంగుల జోరుతో ఓడలరేడు. తీరం కళకళ లాడింది. మొన్నటి వరకు తెలంగాణాలో ఉన్న పతంగులు సంస్కృతి గోదావరి జిల్లాలకు విస్త రించింది. ఏడేళ్ల క్రితం ఓ చిరు ప్రయత్నంగా ప్రారంభమైన ఓడలరేవు బీచ్ కైట్ ఫెస్టివల్ నేడు కోనసీమకే కేంద్ర బిందువుగా మారింది.

కోనసీమ నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి ఇతర జిల్లాల నుంచి వచ్చిన పర్యాటకులతో ఓడరేవులో నిర్వహిం చిన కైట్ ఫెస్టివల్ విజయవంతంగా సాగింది. ఫైట్ ఫెస్టివల్ వ్యవస్థాపక అధ్యక్షుడు తాడి ధర్మారావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని అగ్నికుల క్షత్రియ సంఘం అమలా పురం తాలుకా అధ్యక్షుడు కొల్లు సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే పర్యాటకంగా మరింత ముందుకు వెళ్లే అవకాశంఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఓడలరేవు గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరా బాదులో ఉంటున్న పెమ్మాడి రమేష్ ఈ బీచ్ కైట్ ఫెస్టివల్ విజయవంతానికి ప్రతీ ఏటా దాదాపు రెండువేల గాలిపటాలను ఉచితంగా బీచ్‌లో పంపిణీ చేస్తూ నిలుస్తున్నారని గ్రామస్థులు కొనియా డారు. బీచ్ కైట్ ఫెస్టివల్‌కు వచ్చిన పర్యాటకులకు ఆహార ఇబ్బంది కలక్కుండా దాదాపు రెండు వేల మందికి ఉచితంగా భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమణ, పాల వెంకటేశ్వరరావు, కలిగిత ఏసురత్నం, మధుర లక్ష్మణ్, తాడి ధనుంజయ, తారడి ఉమా మహేశ్వరరావు, కొల్లు సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.


ఆదివారం సందర్శకులతో నిండిపోయిన ఓడలరేవు తీరం

## అమెరికాలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి14:** ఉన్నత చదువుల కోసం కోటీ ఆశలతో అమెరికా విమానం ఎక్కిన ఓయువకుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. అమెరికా వెళ్లిన రెండు వారాల్లోనే అనుమానస్పద స్థితిలో చనిపోయాడు. రూమ్‌లో ఆ యువకుడితో పాటు మరో యువకుడి మృతదేహాలను గుర్తించిన పోలీసులు.. ఇండియా లోని తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. బాధిత కుటుంబం వెల్లడించిన వివరాల ప్రకారం. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గట్టు వెంకన్నకు ఒక కొడుకు, ఒక కూతురు... డిగ్రీ పూర్తి చేసిన కొడుకు గట్టు దినేశ్ ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లాడు.

16 రోజుల క్రితం వెంకన్న కుటుంబంతో సహా ఎయిర్‌పోర్టుకు వెళ్లి కొడుకుకు సెండాఫ్ ఇచ్చాడు. ఇంతలోనే దినేశ్ చనిపోయాడంటూ అమెరికా పోలీసుల నుంచి సమాచారం అందిందని వెంకన్న చెప్పాడు. దినేశ్ ఉంటున్న రూమ్‌లో ఇద్దరు యువ కుల మృతదేహాలను గుర్తించామని చెప్పారన్నాడు. తన కొడుకు దినేశ్‌తో పాటు శ్రీకాకుళం జిల్లాకు చెందిన మరో యువకుడు చనిపోయాడని ఏం జరిగిందనే విషయం ఇంకా తెలియలేదని వివరించాడు.

వార్త

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.

-రామకృష్ణ పరమహంస

# అనుకూలించని దౌత్యబంధం

అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన ప్రజాస్వామ్య దేశంగా భాసిల్లుతున్న భారత్ అంటే ఇప్పుడు ఇరుగుపొరుగు దేశాలకే కాదు ద్వీపకల్ప దేశాలకు సైతం అక్కసు పెరిగిపోతోంది. ఈర్ష్య అనుకోవాలో, లేక ఎదిగిపోతున్నదన్న దుగ్ధ అనుకోవాలో తెలియదు కానీ పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌నుంచి ఆసియాలోని అగ్రరాజ్యం చైనా దగ్గర్నుంచి అన్నింటికీ కూడా భారత్ కంటిలో నలుసే. తాజాగా భారత ప్రధాని లక్షద్వీప్ పర్యటనపై మాల్దీవుల మంత్రులు నోరుపారేసుకోవడం ఈకోవలోకే వస్తుంది. చిన్న దేశం అయినా ద్వీపకల్పం ప్రత్యేకించి పర్యాటకరంగంపైనే ప్రధాన ఆదాయ వనరుగా కొనసాగుతున్న దేశం. ఒక్క భారత్ నుంచే సాలీనా నాలుగైదు లక్షల మంది పర్యాటకులు వెళుతుంటారు. భారతీయులు పరిశుభ్రత పాటించరని ఆ చిన్న దేశం మంత్రులు చేసిన వ్యాఖ్యలకు వారు భారీ మూల్యమే చెల్లించుకున్నారు. వెంటనే వారిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఓవక్క లక్షద్వీప్ అడ్మినిస్ట్రేటర్ సైతం మా ద్వీపంలో మా ప్రధాని పర్యటిస్తే మీకేంటి నొప్పి అని ఘాటుగానే స్పందించినా మాల్దీవులు మాత్రం తన దౌత్యబంధాన్ని తెంచేసుకునే దిశలోనే వెళుతోంది. వాస్తవానికి ఆ దేశంలో గత ఎన్నికల నుంచీ కూడా భారత్‌పై అధికార పార్టీకి గుర్రుగానే ఉంది. ప్రత్యేకించి ఈ దీవుల్లో భారత మిలిటరీ స్థావరాలు సుదీర్ఘకాలం కొనసాగడంపైనే ఆదేశానికి సుతరాము నచ్చడంలేదు. తమ దేశసార్వభౌమ త్వంపై ఇతర దేశాల పెత్తనం ఏమిటని అదే నినాదంతో ప్రస్తుత అధ్యక్షుడు ఎన్నికల్లో గెలిచాడు. ఇండియా ఔట్ అనే నినాదాన్ని మొయిజ్జు బలంగా ఎన్నికల్లో వినిపించాడు. మాజీ అధ్యక్షుడు ఇబ్రహీమ్ వమ్మద్ సోలేహ్ ఇండియాఫస్ట్ అంటూ నినాదాలిచ్చారు. అధ్యక్షుడుగా వచ్చిన మహ్మద్‌మొయిజ్జు మొదటినుంచీ కూడా భారత్‌కంటే చైనావైపే మొగ్గుచూపిస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన మొదటినుంచీ కూడా భారత్ వ్యతిరేక చర్యలకు దిగుతూనే ఉన్నాడు. ఆదేశంలో ఉన్న భారత బలగాలు వెళ్లిపోవాలనే బలంగా చెపుతున్నాడు. ఇక చైనా పరంగా చూస్తే ఈ చిన్న ద్వీపకల్పంలో తన స్థావరాలను పటిష్టం చేసుకోవడం కోసం చైనా తనకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను సైతం అన్వేషిస్తున్నాడు. తన సతీమణి సాజీదా మహ్మద్‌తో కలిసి ఆయన చైనాకు వెళ్లాడు. ఈ వివాదానికి కేంద్ర బిందువులుగా మారిన ప్రజాప్రతి నిధులు సస్పెండ్ అయినా ఈ వివాదం మాత్రం ఎక్కడా సద్దుమణగలేదు. సరికదా రెండుదేశాల దౌత్యబంధంపై ప్రభావం చూపిస్తోంది. పర్యాటకరంగంపై ప్రభావం చూపించింది. ఎవ్వరూ మాల్దీవులకు వెళ్లవద్దని నెటిజన్లు ప్రత్యేక ఉద్యమంగానే ప్రారంభించారు. అంతేకాకుండా ఈజ్‌మై ట్రిప్ వంటి సంస్థలు తమ విమాన బుకింగ్‌లను కూడా నిలిపివేసాయి. ఫలితంగా మాల్దీవుల పర్యాటక ఆదాయం మరింతగా పడిపోయింది. ఇంత జరుగుతున్నా అధ్యక్షుడు మొయిజ్జుకు తెలిసిరాలేదనే చెప్పాలి. చైనాకు వెళ్లి తమ దేశానికి పర్యాటకులను పంపించాలని, మా దేశంలో అన్ని వసతులు కల్పిస్తామంటూ ప్రాధేయపడటం ఆ దేశ సార్వభౌమత్వాన్ని మరొకరి వద్ద తాకట్టుపెట్టినట్లే భావించాలి. అందువల్లనే నష్టనివారణ కోసం మొయిజ్జు దంపతులు ఐదురోజులపాటు అధికారిక పర్యటనకు వెళ్లారు. భారత్ అంటే గిట్టని చైనా సహజంగానే మాల్దీవులను అక్కున చేర్చుకుంది. భారత్‌కు వ్యతిరేకంగా ఏచిన్న అవకాశం లభించినా చైనా వదులుకోదన్న సంగతి తెలిసిందే. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌ను చేర్చుకుంది. ఐక్య రాజ్యసమితి భద్రతా మండలిలో సైతం పాక్‌కు వెన్నుదన్నుగా నిలుస్తోంది. భారత్ ప్రవేశపెట్టిన ప్రతి తీర్మానానికి మోకాలడ్డుతోంది. ఆర్థిక సంక్షోభంలో ఉన్న శ్రీలంకకు నిధులు ధారాళంగా ఇస్తామని ఎరవేసింది. ఇప్పుడు భారత్‌తో అత్యంత సన్నిహితంగా మెలిగే మాల్దీవులను తనవైపునకు తిప్పుకుంది. దౌత్యపరమైన అంశాల్లోకూడా చైనా జోక్యం ఆదేశం పతనానికి అడ్డంపడుతున్నదని స్పష్టం అవుతోంది. పైకి ఈ మూడుదేశాలమధ్య త్రైపాక్షిక సంబంధాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని నీతులు చెపుతున్న చైనా భారత్‌పై మాల్దీవుల ప్రజాప్రతి నిధులు చేసిన వ్యాఖ్యలను ఇప్పటివరకూ ఖండించలేదు. పైగా ఏదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా సహించబోమంటూ హెచ్చరికలు జారీచేసింది. అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా చేయాల్సిన కుట్రలన్నీ చేస్తోంది. చైనా మాల్దీవుల మధ్య ఉన్న సంబంధాలు మరింత మెరుగుపడతాయని, కొత్త శిఖరాలకు చేరతాయంటూ ఆదేశానికి భరోసా కూడా ఇచ్చింది. భారత్‌పై వ్యతిరేకత వెళ్లగక్కిన మాల్దీవుల అధికార పార్టీకి గడ్డుకాలం దాపురిస్తోందన్నది మాత్రం మరిచిపోయింది. ఏకంగా అధ్యక్షుడిని పదవీచ్యుతి చేసేందుకే అక్కడి ప్రతిపక్షాలు నడుంబిగించాయి. మొయిజ్జుపై అవిశ్వాస తీర్మానానికి పిలుపు నిచ్చారు. మాల్దీవుల్లో స్థిరమైన విదేశాంగ విధానం కొనసాగాలంటే మొయిజ్జు గద్దెదిగిపోవాలన్న ఏకైక సందేశంతో ప్రతిపక్షాలు అవిశ్వాసంపై పనిచేస్తున్నాయి. ఆ దేశ పార్లమెంటరీ మైనార్టీ నాయకుడు ఆలీ అజీమ్ కనుసన్నల్లో ఈ అవిశ్వాసం వ్యవహారం నడుస్తోంది. అదే జరిగితే ప్రస్తుత అధ్యక్షుడు మొయిజ్జు తనంత తానుగా రాజీనామా చేయడమే ఆయన గౌరవాన్ని ఇనుమడింప చేసుకున్నట్లవుతుంది. అయితే మొయిజ్జు వ్యవహారశైలి చూస్తే విదేశీ జోక్యంతో అయినా తన పదవిని కాపాడుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే భారత్‌పై అనవసర వ్యాఖ్యలు చేసి మాల్దీవులు తన కొరివితో తానే తలగోక్కు నట్లయిందనడం అతిశయోక్తి కాదనిపిస్తోంది.

# వ్యవసాయంలో ప్రైవేటు జోక్యాన్ని నివారించాలి

**రైతుల వ్యవసాయం సజావుగా సాగాలన్నా, మనదేశ వ్యవసాయ రంగంలో సామ్రాజ్యవాదుల జోక్యాన్ని అరికట్టాలి. విదేశీ బిటి, హైబ్రీడ్ విత్తనాల స్థానంలో దేశీయ విత్తనాలను అభివృద్ధి చేయాలి. అన్నిరకాల పంట ఖర్చులను లెక్కించి దానిపై 50శాతం పెంచి మద్దతు ధర ప్రకటించి, దానికి చట్టబద్ధత కల్పించాలి. ప్రభుత్వ సంస్థలే రైతులనుండి పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలి. ఎరువుల, విత్తనాల, డీజిల్ సబ్సిడీలు ఎక్కువగా పెంచాలి. 4 శాతానికి రైతుల అవసరం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి.**

బొల్లిముంత సాంబశివరావ

దేశంలో కార్పొరేట్ సంస్థల అధిపతులు ప్రపంచ ధనవంతుల జాబితాలో స్థానం పొందితే, దేశానికి అన్నం పెట్టే రైతులు మాత్రం ఆత్మహత్యల జాబితాలోకి చేరుతున్నారు. ఈ జాబితా నిరంతరం పెరుగుతూ ఉండి ప్రజాతంత్రవాదులు, రైతాంగ ప్రయోజనాలు కోరుకునే మేధావులు, జర్నలిస్టులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎవరు కాదన్నా ఔనన్నా భారతదేశం వ్యవసాయక దేశం. 68% ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో నేడు కూడా 14.5%వాటా కలిగి ఉంది. 2020 లెక్కల ప్రకారం దేశ మొత్తం కార్మికుల్లో 41.48% వ్యవసాయ కూలీలుగా ఉన్నారు. భారతదేశంలో జరిగిన మొత్తం ఆత్మహత్యల్లో దాదాపు 12% రైతుల ఆత్మహత్యలున్నాయి. దాదాపు 68% మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పిస్తున్న దేశ వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోవడానికి, రైతులు బలవన్మరణాల పాలు కావడానికి కారణమేమిటి? ఆ కారణాలు తెలిసినప్పుడే సంక్షోభ మూలాలు అర్థమౌతాయి. బ్రిటిష్ వలస పాలకుల నుండి అధికారాన్ని చేతులుమార్చుకున్న దేశీయ పాలకులు సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు, విదేశీ గుత్త పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుకూలమైన విధానాలు అధికార మార్పిడితోనే ప్రారంభించారు. దేశీయ బడాబూర్జువా వర్గం సామ్రాజ్యవాదానికి దళారీ వర్గంగా వలసపాలన దగ్గర నుంచి నేటి వరకు పనిచేస్తూనే ఉంది. దేశానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ రంగాన్ని దేశీయ ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందించటానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రణాళికలురూపొందించుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. 1951 సెప్టెంబర్ 27న వ్యవసాయ శాఖ నిర్వహించిన సదస్సులో దేశంలోని భూములు, పంటలు, వాతావరణాలను పరిగణలోకి తీసుకుని భారతీయ వ్యవసాయాన్ని పునరుజ్జీవింప చేయటానికి కార్యక్రమం రూపొందించారు. ప్రతిగ్రామంలోని ప్రతి సెకను పరిగణలోకి తీసుకోవటం అత్యంత అవసరమనిగుర్తించారు. భారత దళారీపాలకులు అలాంటి విధానాలు అమలు జరపకుండా సామ్రాజ్యవాదులు ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదులు ప్రయోజనాలకు అనుకూలమైన విధానాలు ప్రవేశపెట్టారు. అమెరికా నమూనా వ్యవసాయాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టటానికి అమెరికా ఫౌండేషన్లు, అమెరికా ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు ముఖ్యపాత్రను నిర్వహించాయి. వ్యవసాయ విస్తరణలోనూ 1952నుండి ఫోర్డ్ ఫౌండేషన్ పని చేసింది. భారత వ్యవసాయానికి సరికొత్త రూపం ఇవ్వటానికి 1953 నుండి రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ పనిచేసింది. 1905లో ఏర్పడిన భారత వ్యవసాయ పరిశోధనాసంస్థను 1958లో పునరుద్ధరించారు. భారతీయులను అమెరికన్ సంస్థలకు పంపించటానికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని రాక్ ఫెల్లర్ సంస్థ అందజేసింది. ఇలా వెళ్లిన వారు అమెరికా వ్యవసాయం విధానాలను ప్రచారం చేయాలి. మూడవ ప్రపంచ దేశాలకు చెందిన రైతులు, శాస్త్రవేత్తలు అవమానించారు. ఆ విధంగా భారత వ్యవసాయ రంగంపై అమెరికా ఆధిపత్యానికి పునాదులు పడ్డాయి. భారత పాలకులు కూడా దేశంలోని వివిధ ప్రాంతాల వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన విత్తనాలు అభివృద్ధి చేసి ఆహార ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించేందుకు రైతులను ప్రోత్సహించే విధానాలు చేపట్టలేదు. అమెరికా నుండి ఆహార ధాన్యాల దిగుమతికి ప్రాధాన్యత ఇచ్చారు. దానిపై ఆహార ధాన్యాలకు ఆధారపడ్డారు. ఫలితంగా దేశం తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంది. దాని నుండి బయటపడటానికి పిఎల్ ఒప్పందం ద్వారా అమెరికా నుండి గోధుమలను దిగుమతి చేసుకున్నారు. తమ కంపెనీల విత్తనాల, ఎరువుల, పురుగుల మందుల వ్యాపారం కోసం ప్రపంచ బ్యాంక్ ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు హరిత విప్లవం ప్రారంభించామని భారత ప్రభుత్వంపై అమెరికా వత్తిడి చేయించింది. 1967-68 అధికారికంగా భారత దేశం హరిత విప్లవాన్ని ప్రారంభించారు. విదేశాల




నుంచి హైబ్రీడ్ విత్తనాలు, ఎరువులు, తెగుళ్ల నివారణకు పురుగు మందులు దిగుమతి అయ్యాయి. హరిత విప్లవానికి ముందు వ్యవసాయోత్పత్తులు అంత తక్కువగా ఏమీ లేవు. హరిత విప్లవంలో ప్రవేశించిన విత్తనాల వలన ఉత్పత్తులు విపరీతంగా పెరిగిందీ లేదు. హరిత విప్లవం ద్వారా కొద్ది దిగుబడి పెరిగినా, అంతకన్నా ఎక్కువగా పంట ఖర్చులు పెరిగాయి. దేశీయ విత్తనాల అభివృద్ధి ఆగిపోయింది. రసాయనిక ఎరువుల వాడకంతో భూమి గుల్లబారి సారం కోల్పోయింది. రసాయనిక ఎరువులు వాడందే దిగుబడి రాని పరిస్థితి ఉత్పన్నమైన దేశంలో విదేశీకంపెనీల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వ్యాపారం, లాభాలు మాత్రం విపరీతంగా పెరిగింది. పాలకులు విధానాలతోపాటు, బహుళ జాతి సంస్థలు వ్యవసాయ రంగంలో చొరబడటం వలన సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగాయి. 1952లో దేశంలోఎకరా సేద్యపు ఖర్చు 56రూపాయలు అయితే నేడు 40వేలకు పెరిగింది. సేద్యపు ఖర్చులకు అనుగుణంగా పంటలకు ధంలు లభించకపోవటం, ప్రభుత్వమద్దతు ధరలు రైతులప్రయోజనాలను విస్మరించటంవల్ల రైతాంగం అప్పుల పాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 2014ఎన్నికల ప్రచారంలో మోడీ రైతుల గురించి అన్నమాటలు గమనిద్దాం. మన రైతులను ఉచ్చులోకి నెట్టగూడదు. రైతులు భారీ రుణాలు తీసుకోగూడదు. షావుకారు తలుపులు తట్టాల్సిన అవసరం లేదు. రైతుల రుణాలు రద్దుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? రైతుల పరిస్థితి మెరుగుపడితే, వారికే కాకుండా పొలాల్లో పని చేసే చాలామందికి ఉపాధిఇస్తుంది. ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తే ఇవన్నీ జరుగుతాయని అన్నారు. అధికారంలోకి వచ్చినతర్వాత రైతుల ఆదాయం 2022 నాటికి రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ, అందుకు చర్యలు తీసుకోలేదు. దేశంలో రైతులపై సగటు రుణభారం లక్షపైగా ఉంది. రుణమాఫీ దేశానికి నష్టం అన్నాడు. రైతులు బడా వ్యాపారుల చేతుల్లో పెట్టే విధంగా మూడు వ్యవయసాయ చట్టాలు చేశాడు. వాటిని రైతాంగం వీరోచితంగా తిప్పికొట్టారు. పాలకుల విధానాల వలన అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులబలవన్మరణాలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. మోడీ పాలనలో ఇంకా ఎక్కువయ్యాయి. నేషనల్ క్రైమ్ రికార్డుల బ్యూరో, భారత హోంమంత్రిత్వశాఖ కార్యాలయం 1950నుండి ఆత్మహత్యల గణాంకాలను నివేదికగా సేకరించి ప్రచురిస్తున్నది. వీటి లెక్కల్లో వెలుగులోకి రానివి చాలా ఉంటాయి. నేషనల్ క్రైమ్ రికార్డులబ్యూరో ప్రకారం 1995-2014 మధ్య2,96,438 మంది రైతులు బలవన్మరణాలకు గురైనారు. అత్యధికంగా మహారాష్ట్రలో 60,750 మంది రైతులు ఈ జాబితాలో ఉన్నారు. 2010-11లో 15,964మంది రైతులుబలవన్మరణాలకు గురైనారు. 2001 నుండి ప్రతి సంవత్సరం 15వేలమంది రైతులు బలవన్మరణాల పాలైయ్యారు. ఆత్మహత్యలు చేసుకున్నవారిలో ఎక్కువ మంది 30నుండి 59 సంవత్సరాల మధ్యవయస్సు గలవారే. ఆత్మహత్యలకు అత్యంత ప్రభావంతమైన రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, సరళీకరణ తర్వాత30సంవత్సరాల్లో 3లక్షల,50వేల మంది రైతులు బలవన్మరణాల పాలై మొత్తం లక్షా, 474 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు దేశం మొత్తం మీద 33లక్షల మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. విత్తనాల, ఎరువుల, పురుగుమందుల, డీజిల్ ధరలు పెంచి సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగేలా చేసి సేద్యం దండగ అన్న అభిప్రాయం వారిలో కలిగేలాచేసి, వారి భూములను కార్పొరేట్, కాంట్రాక్ట్ సేద్యానికి అప్పగించటం లేదా అమ్మివేసే పరిస్థితులు కల్పిస్తున్నది. మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలు కూడా అందులోభాగమే. భారత దేశంలో రైతాంగం ఆత్మహత్యలకు కారణాలపై నిపుణులుచెబుతున్న విషయాలు ఇలా ఉన్నాయి. ఉత్సా పట్నాయక్, జయంతి ఘోష్, ప్రభాత్ పట్నాయక్ వంటి ఆర్థిక వేత్తలు ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణకు అనుగుణమైన ఆర్థిక విధానంలో మార్పులే రైతుల ఆత్మహత్యలకు కారణమని చెబుతున్నారు. అనేక మంది సామాజిక కార్యకర్తలు సమూహాలు, అధ్యయనాలు ఖరీదైన జన్యపరంగా మార్పుచెందిన పంటలు రైతుల బలవన్మరణాల మధ్య ఉన్న సంబంధాన్ని పేర్కొన్నాయి. బీటీ విత్తనాలు, సాధారణ విత్తనాలకంటే ఖరీదు రెండురెట్లు ఎక్కువ. అధిక ఖర్చుల కారణంగా ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవటం రైతుల మరణాలకు కారణాలని చెబుతున్నాయి. దేశంలో రైతుల బలవన్మరణాలు ఆగాలన్నా, రైతుల వ్యవసాయం సజావుగా సాగాలన్నా, మనదేశ వ్యవసాయ రంగంలోసామ్రాజ్యవాదుల జోక్యాన్ని అరికట్టాలి. విదేశీ బిటి, హైబ్రీడ్ విత్తనాల స్థానంలో దేశీయ విత్తనాలను అభివృద్ధి చేయాలి. అన్నిరకాల పంట ఖర్చులను లెక్కించి దానిపై 50శాతం పెంచి మద్దతు ధర ప్రకటించి దానికి చట్టబద్ధత కల్పించాలి. ప్రభుత్వ సంస్థలే రైతులనుండి పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలి. ఎరువుల, విత్తనాల, డీజిల్ సబ్సిడీలు ఎక్కువగా పెంచాలి. 4 శాతానికి రైతుల అవసరం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి. ●



తెలివిగలవారు ఎప్పుడూ కూడా ఇతరులు వైఫల్యం చెందిన చోట నుంచి విజయాన్ని సాధించడం ప్రారంభిస్తారు.

ఎడిసన్



నిరాశా నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.

షేక్స్పియర్

# ఆన్‌లైన్ ఆటలతో జీవితాలు బలి!

మోటె చిరంజీవి

ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి చాలామంది యువతీ యువకులు ఆన్‌లైన్‌లో ఆటలుఆడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. సరదాగా ఆడటం మొదలుపెట్టి, ఆ ఆటలకు బానిసై, పెయిడ్ గేమ్స్, బెట్టింగ్ గేమ్స్ ఆడి దాచుకున్న డబ్బులను కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి, అప్పులు కట్టలేక తమప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అప్పుల పాలైనటువంటి వారు తిరిగి కట్టలేక ఇంట్లో వాళ్లకు చెప్పలేక, తమప్రాణాలు తీసుకుంటున్నారు. ఇంకొందరైతే అప్పులు తీర్చేందుకు దొంగలుగా, చైన్స్ స్నాచర్లుగా సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారు. డబ్బులకోసం ఇంట్లో వారిని చంపడానికి కూడా వెనుకాడడం లేదు. బంధాలు బంధుత్వాలను కూడా ఆదమరచి ప్రాణాలను తీస్తున్నారు. ఈ పెయిడ్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడి నేటి యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఇందులో ఎక్కువగా 20నుండి35 సంవత్సరాల వయస్కులు ఎక్కువగా ఉండడం అందరినీ ఆందోళన కలిగించే విషయం. ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి వారు ఇంటర్నెట్‌లో లేదా స్మార్ట్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లను వెతికి అందులోని రమ్మి, ఐపిఎల్ బెట్టింగ్, ఫ్రీ మనీ ఎర్నింగ్ యాప్స్ అని ఎన్నో యాప్‌లను ఉపయోగిస్తూ ఆన్‌లైన్‌లో సరదాగా మొదలుపెట్టిన ఆటలు, చివరికి వాటికి అలవాటుపడి జీవితాన్ని బలితీసుకునే దిశగా వెళ్తున్నారు. కొందరికి అవి ఆన్‌లైన్‌గేమ్స్ అని, క్రికెట్ బెట్టింగ్ అని తెలియకుండానే ఆ ఊబిలో చిక్కుకొనిపోతున్నారు. కరోనా సమయంలో పిల్లలకు ఆన్‌లైన్ క్లాసులు జరిగేవి. అలాంటి సమయంలో పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాలలో చదువుకునేటువంటి యువతీ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి లేనివారు ఈజీగా డబ్బులుసంపాదించాలనే యావతో ఆన్‌లైన్ ఆటలకు ఆడిక్ట్అయ్యి, వాటిపై ఇంట్రెస్ట్‌చూపి, డబ్బులు డిపాజిట్ చేసి గేమ్‌ఆడితే సంపాదించవచ్చు అన్నఆశలతో అప్పులుచేసి, అప్పుల ఊబిలో చిక్కుకొని కష్టపడి సంపాదించిన దాన్నంతా కూడా పోగొట్టుకుంటున్నారు. బెట్టింగులను ఆర్గనైజ్ చేసే వాళ్లు మొదట్లో కావాలనే కొంతడబ్బును యూజర్లు గెలుచుకునేలా చేశారు. దీంతో ఉత్సాహంగా మరింత సొమ్ము తెచ్చి గేమ్స్ ఆడుతూ బెట్టింగ్ కడుతుంటారు. డబ్బులు పోగొట్టుకున్న మళ్లీ రాకపోతాయని ప్రయత్నిస్తుంటారు. ఇలా నిండా మునిగిపోతుంటారు. కొద్దిరోజులుగా రాష్ట్రంలో చాలా మంది యువత ఇలాగే నష్టపోయారు. ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు వివిధ రకాల యాప్‌లు, వెబ్‌సైట్‌ల ద్వారా బిజినెస్ చేస్తున్నాయి. ఇప్పుడు గూగుల్, పేటిఎం, ఫోన్‌పేలో ద్వారా కూడా ఈ ఆటలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని సంస్థలు పెయిడ్ గేమ్స్ ద్వారా గేమర్స్‌కి మనీఇస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీవంటి గేమ్‌లకు రూ.50నుంచి కూడా డబ్బు పెట్టే చాన్స్ ఉంటుంది. ముందు కొంత అమౌంట్ గేమ్‌ఆడేవారి అకౌంట్‌లోకి వస్తుంది. దీంతోపాటు గేమ్‌లకు రివార్డ్స్ఇస్తూ ఆకర్షిస్తుంటారు. టి20లు వన్డేలు, ఐపిఎల్, ఆఖరికి టెస్ట్‌మ్యాచ్లు, ప్రోకబడ్డీ, రమ్మీ, పేకాట, వీడియో గేమ్స్ ఇలా ఆన్‌లైన్ మోసానికి బలవుతూ ఉన్నారు. మొదట్లో రూపాయల్లో ఆశపెట్టి వందల్లో లాభాలు చూపి, తర్వాత వేలల్లో ఆశపెట్టి లక్షలుదోచేస్తున్నారు. నేటి యువతీ యువకులు పలురకాల ఆటలపై ప్రజల్లో ఉన్నమోజును క్యాష్ చేసుకునేందుకు నకిలీ యాప్‌లను సృష్టించి, వాటిద్వారా కూడా సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు ఈ బెట్టింగ్ ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా. ఇంకా కొన్ని యాప్‌లను గనుక చూస్తే ఇంకా ముందుకు వెళ్లివారే రుణాలుఇస్తూ మళ్లీ డబ్బులు కట్టించి అదే గేమ్‌కు బానిసగా కూడా చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు రాకముందు ప్రశాంతమైన జీవితం గడిపినటువంటి వారు స్మార్ట్‌ఫోన్లు వచ్చిన తర్వాత జీవితాలను బలి తీసుకుంటున్నారు. ●

# ప్రజావాక్కు



## హోమియోవైద్యంపై అవగాహన అవసరం

**ఒకప్పుడు** హోమియో వైద్యం చాలా చౌకగా లభించేది. ఇప్పుడు కార్పొరేట్ స్థాయికి వెళ్లింది. ప్రభుత్వాలు హోమియో ఆస్పత్రులు స్థాపించాలి. ఉచితంగా మందులు ఇవ్వాలి. సాధారణంగా ఇంగ్లీషు వైద్యంలో వ్యాధి తగ్గకపోతే, ప్రజలుహోమియో వైద్యాన్ని అనుసరిస్తారు. చాలా మొండి వ్యాధులు హోమియో వైద్యంతో చికిత్స చేయడం జరిగింది. కనుక ప్రతీజిల్లాలోనూ హోమియో ఆస్పత్రి తెరవాలి. హోమియో డాక్టర్లని నియమించాలి. ప్రైవేట్ హోమియో వైద్యానికివేలల్లో ఖర్చుఅవుతోంది. కెజిహెచ్‌లో హోమియో విభాగం ఉన్నప్పటికీని ఆశించినవిధంగా పని చేయడంలేదు. హోమియో వైద్యం చాలానెమ్మదిగా పనిచేస్తుందని చాలామంది ఆరోపిస్తుంటారు. కాని హోమియో మందు చాలా త్వరగా పనిచేస్తాయని రుజువు అయింది.

-వి.వివేకి, విశాఖపట్నం

## నిధులు కేటాయించాలి

**సంక్షేమ** పథకాలు అన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడానికి సిద్ధపడుతూ ఉన్నాయి. దీనికి ధనం ఎవరిస్తున్నారు అని ప్రశ్నించుకుంటే ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజానాయకులు కానేకాదు. బడా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు, పేదవర్గాల వారు అంత కన్నాకానేకాదు. అత్యధిక సంపన్నులను కాపాడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తూనే ఉంటాయి. వారి నుండి పార్టీ ఫండింగ్ పొందడానికి ఆయా రాజకీయ పార్టీలు వారికి తగిన విధంగా సహాయం చేస్తూ ఉంటాయి. వారు పన్నులు చెల్లించడం లేదనేది నిజం. పేద వర్గాల వారి పేదరికం డెఫినిషన్ మారిపోయింది.

-వి.భాస్కర్‌రావు, బొబ్బిలి

## ప్రత్యామ్నాయ పార్టీలు ఉండాలి

**తాము** దేశాన్ని రాష్ట్రాలను బాగు చేస్తున్నామని ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తమది సుపరిపాలన అని అందుకే మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపొందామని గొప్పలు చెప్పుకుని సంబరపడ్డారు నరేంద్రమోడీ. తాము గెలిచామన్న అహం కారాన్ని ప్రదర్శించారు. అయితే కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోలేదు. మూడు రాష్ట్రాలలోను బిజెపికి ప్రధాన పోటీదారుగా నిలిచింది. హోదా కాంగ్రెస్ పార్టీకి దక్కాయి.

-ఎం.శివరాజు, హైదరాబాద్

## పెరుగుతున్న వృద్ధుల సంఖ్య

**కాలం మారుతోంది.** వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోంది. కొందరు వృద్ధులను చాలా మంది పిల్లలు రోడ్లపై, బస్టాండ్లలో వదిలేసి వెళ్లిపోతున్నారు. వారికి ప్రభుత్వం వృద్ధాశ్రమాలు కట్టించాలి. ప్రైవేట్ వృద్ధాశ్రమాలు కట్టి, ప్రైవేట్ వ్యక్తులు బాగా ధనం సంపాదిస్తున్నారు. ఒకరి అవసరం, ధనం ఆర్జనకి పనికి రాకూడదు. డబ్బున్న వాళ్లసంగతి సరే. పేదవారి సంగతి ఏమిటి? ప్రతి జిల్లాలోనూ వృద్ధాశ్రమం, ఉచిత వైద్యం కల్పించాలి. పార్టీలు, కేంద్రరాష్ట్రాలతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వం వృద్ధాశ్రమాలు నెలకొల్పి, ఆసరా లేని వృద్ధులను ఆదుకోవాలి. శరీరం పడిపోయినప్పుడు, అన్ని లాంచనాలతో మహాప్రస్థానం కలిగించాలి. ఎవ్వరూనిత్యయవ్వనునిగా ఉండిపోరని వృద్ధాప్యం బాల్యం యవ్వనంతరువాతవచ్చే స్థితినిఅందరూ గ్రహించాలి.

-వి. కనకమ్మ, విశాఖజిల్లా

## గ్రంథాలయాలపై దృష్టి పెట్టండి

**రాష్ట్రంలో** ఉన్న పలుజిల్లా కేంద్ర, శాఖా గ్రంథాలయాల పరిస్థితి పాఠకుల్లో గుబులు పుట్టిస్తోంది. శిధిలావస్థలో కొన్ని గ్రంథాలయాలున్నాయి. బోర్డుసీలింగ్ ఊడటంతో పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించాలి. పోటీ పరీక్షలకు ఉపయోగపడే న్యూసిలబస్ పుస్తకాలు అందుబాటులో ఉండేలా సరిపడే సిబ్బంది ఉండేలా ప్రభుత్వ అధికారులు స్పందించి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## చదువులపై ఆంక్షలు ఎత్తివేయాలి

**అఫ్గానిస్థాన్** తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమ చదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది. నాటో, అమెరికా సేనలు అఫ్గానిస్థాన్ నుంచి నిష్క్రమించాయి. అనంతరం కొద్ది రోజులకే తాలిబన్ల కన్ను బాలికల చదువులపై పడింది. ఆరో తరగతి నుంచి చదవడానికి వీలు లేదని ఆంక్షలు పెట్టింది. ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు. తాలిబన్ల చర్య ఉన్న చదువును చదవాలనే బాలికల ఆశలను నిరాశకు గురిచేస్తుంది.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా


**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# వర్సిటీల్లో ఎంఫిల్ కోర్సు రద్దు సబబేనా?

డాక్టర్.కోలాహలం రామ్ కిషోర్

ఈ అకాడమిక్ ఇయిర్‌లో మన దేశ విశ్వవిద్యాలయాల్లో ఎంఫిల్ కోర్సులో చేరాలని ఉత్సాహపడుతున్నవిద్యార్థుల అభిలాషను నిరుత్సాహపరుస్తూ గతనవంబర్ 2022న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆ కోర్సును రద్దు చేసినట్లు చేసినప్రకటన వారిని తీవ్రనిరాశకు గురిచేసింది. అయితే దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈఎంఫిల్ కోర్సు ఎందుకు రద్దు చేశారో కారణాలను మాత్రం యూజీసీ ప్రకటించలేదు. ఒక కోర్సును కొనసాగించాలా? తిరస్కరించాలా? దాని స్థానంలో మరో నూతన కోర్సును ప్రవేశపెట్టాలా అనే విషయంలో అంతిమనిర్ణయం తీసుకొనే అధికారం యూజీసీకి ఉంది. దానిని ఎవరూ ప్రశ్నించటం లేదు. అయితే ఒక కోర్సును ప్రారంభించటానికి లేదా అర్థాంతరంగా రద్దు చేయటానికి సహేతుక కారణాలను వెల్లడించడం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఎంఫిల్ అనేది పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత పరిశోధన కోసం చేసి షార్ట్‌టరమ్ కోర్సు. ఇది పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు డాక్టోరల్ కోర్సుల మధ్య ఉన్నటువంటి మిడ్‌వే కోర్సు. పీహెచ్‌డీ అనేది దీర్ఘకాలిక పరిశోధన కోర్సు. ఇది సైన్స్ సబ్జెక్టులలో దాదాపు నాలుగు సంవత్సరాల వరకు కాలపరిమితి ఉంటుంది. (అవసరమైతే రీసెర్చ్ సూపర్‌వైజర్ అనుమతితో కాలపరిమితి యూనివర్సిటీ పొడిగిస్తుంది. అలాగే ఫీల్డ్ డేటాకలెక్షన్‌పై ఆధారపడిన ఆర్ట్స్, సోషల్ సైన్స్, హ్యూమానిటీస్ సబ్జెక్టులకు 4-5 సంవత్సరాలకు మించి కాలపరిమితి ఉంటుంది. పిహెచ్‌డీ వంటి దీర్ఘకాలిక కోర్సును కొనసాగించలేని వారు కేవలం మూడు సెమిస్టర్‌ల వరకు మాత్రమే ఉండే ఎంఫిల్‌ని రీసెర్చ్ స్కాలర్లు ఎంచుకోవచ్చు. గతంలో యం.లిట్ కోర్సు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ తర్వాత అనేక విశ్వవిద్యాలయంలో ఉనికిలో ఉండేవి. కానీ, 1970లలో, ఈ కోర్సుకు బదులు కొత్తగా ఎంఫిల్‌తో దానిని భర్తీ చేశారు. ఆవిధంగా పరిశోధన ద్వారా పేరుమాత్రమే ఎంఫిల్ డిగ్రీకి మార్చబడింది. తత్వశాస్త్రం సాహిత్యంతో సహా అనేక రంగాలకు కలిగి ఉన్నందున ఇది మాస్టర్ ఆఫ్ లిటరేచర్ కాదు, పిహెచ్‌డిలోవలె మాస్టఆఫ్ ఫిలాసఫీ చేపట్టాలనుకుంటే ఎంఫిల్ వంటి షార్ట్‌డ్యూరేషన్ కోర్సును ఎంచుకుంటారు. యూనివర్సిటీలు, ఐఐటీలు, ఐఐఎంలు, ఇతర జాతీయ పరిశోధనా సంస్థలో టీచింగ్/పరిశోధనా పొజిషన్‌లను స్వీకరించడానికి, పీహెచ్‌డీ అవసరం. అయితే, ఇటీవల కాలంలో యూజీసీ ఏదైనా అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలల్లో ఫ్యాకల్టీగా పనిచేయటానికి ప్రవేశస్థాయిలో పీహెచ్‌డీ అర్హత తప్పనిసరి కాదని యూజీసీ తెలిపింది. నిజానికి టీచింగ్, రీసెర్చ్, అనేవి ఒకే నాణేనికి ఉండే రెండు పార్శ్వాలు వంటివి. టీచింగ్ ప్రొఫెషన్‌లో పనిచేసే ప్రతిఒక్కరికీ చక్కటి బోధనా






నైపుణ్యాలతోపాటు పరిశోధనా దృక్పథం ఉండటం అవసరం. ఇవి రెండూ పరస్పర ఆధారితాలు. పోషకాలు కూడా. వీటిని విడివిడిగాచూడలేం. ఇంటర్మీడియట్ స్థాయిలోబోధించే లెక్చరర్లకు మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ చాలావరకు ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఇంటర్ విద్యార్థులు 15-16 సంవత్సరాల టీన్ ఏజ్‌లో ప్రవేశిస్తారు. ఆ వయసులోని వారి మానసికస్థితి భిన్నంగా ఉంటుంది. మలుపు తిప్పే పరిస్థితి ఉంటుంది. కనుక వారికి బోధించటానికి జూనియర్ కాలేజీల్లో పనిచేసే జూనియర్ లెక్చరర్లకు ఎడ్యుకేషన్ సైకాలజీలో శిక్షణ పొందటం అవసరం. కానీ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆ నిబంధన విధించలేదు. ఇక అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో వందశాతం బోధనే ఉంటుంది. పరిశోధనా అవకాశాలు, వనరులు, వసతులు ఉండవు. కనుక వారికి పీజీతోపాటు పరిశోధనా దృక్పథం కోసం ఎం.ఫిల్ డిగ్రీ ఉంటే సరిపోతుంది. ఇవి మైనర్, మేజర్ రీసెర్చ్‌లను పూర్తి చేయటానికి అధ్యాపకులకు ఉపయోగపడతాయి. యూనివర్సిటీ సర్వీసులలోకి వెళ్లదలచిన వారికి పి.హెచ్.డీ తప్పనిసరిగా అవసరం అవుతుంది. అక్కడ పీజీ విద్యార్థులకు బోధనతోపాటు పరిశోధనా నైపుణ్యాలు అలవాటుకావాలి. అంతేకాకుండా యూనివర్సిటీలుపీహెచ్‌డీ కోర్సులతోపాటు అనేకవిషయాల్లోరిసెర్చ్ ప్రాజెక్టులనుకూడా అనుబంధంగా చేపడతాయి. యూనివర్సిటీలు ప్రధానంగా పరిశోధనా కేంద్రాలుగా ఉంటాయి. ఏదైమైనా, పరిశోధన అనేది ఇప్పటివరకుఅన్వేషించని అంశాన్ని ఎంచుకున్న సరికొత్త విషయం. దాన్ని క్రమబద్ధమైన విచారణచేసి, పరిశోధనతో కొత్త జ్ఞానాన్ని వెలికితీయడం కావచ్చు లేదా ఇప్పటికే ఉన్న జ్ఞానావిష్కరణ ఈసమాజానికి భౌగోళిక సరిహద్దులు లేని మానవ కళ్యాణానికి తోడ్పడాలి. బోధనకోసం పరిశోధన అనేక స్వాభావిక ప్రయోజనాలను అందిస్తుంది. పరిశోధన తనంతట తానుగా నిలబడగలిగినప్పటికీ, బోధనకు పరిశోధనతో విలువను నూతనంగా జోడిస్తుంది. పరిశోధనా డిగ్రీని కలిగి ఉన్న ఉపాధ్యాయుడు తన బోధనకు క్లిష్టమైన, విశ్లేషణాత్మక విధానాన్ని అభివృద్ధి చేస్తాడు. అతడు విద్యార్థులలో హేతుబద్ధత, ప్రశ్నించేవైఖరిని పెంపొందించగలగుతాడు. విద్య ఉద్దేశ్యం దాని సంపూర్ణతలోజ్ఞానాన్ని పొందటం. పరిశోధనా బోధనను అత్యంత ప్రభావవంతమైన మార్గంలో భర్తీచేస్తుంది. విశ్వవిద్యాలయాలు, జాతీయఉన్నత విద్యాసంస్థలో అధ్యాపకులుగా పరిశోధకులకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఇది కారణం. ఎంఫిల్అవశ్యకత పీహెచ్‌డీ వంటి పరిశోధనా కోర్సులకు ఎక్కువ సమయం పడుతుందికాబట్టి, కాలేజీ స్థాయిలో టీచింగ్ పొజిషన్‌లను చేపట్టాలనే ఆసక్తి ఉన్నవారు ఎంఫిల్‌వంటి సంక్షిప్తకోర్సుతో బాగా రాణించగలుతారు. గతంలో విద్యానిపుణుల తమ విజ్ఞతతో ఎంఫిల్ కోర్సును రూపొందించారు. విదేశాల విశ్వవిద్యాలయాలు సైతంఎంఫిల్‌ను ఇప్పటికీ కొనసాగిస్తున్నాయి. ఎంఫిల్ కోర్సులో పరిశోధన మూలాధార సూత్రాలు పరిశోధకుడికి అందించబడతాయి. పరిశోధన సాధారణ సూత్రాలు ప్రతిబ్రాంచ్‌కు సాధారణం. ఇది ఎంఫిల్ కోర్సు కళాశాల స్థాయిలో కాబోయే ఉపాధ్యాయుడు సమర్థవంతమైన ఉపన్యాసకుడిగా రాణించటానికి తగినంత సమాచారం అందిస్తుంది. ●

# మాల్దీవుల నుంచి భారత్ సేనలు వైదొలగాలి

## 15వ తేదీలోపు దేశం వీడాలని అధ్యక్షుడి అల్టిమేటం



**న్యూఢిల్లీ, జనవరి 14:** మాల్దీవుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు తమ దేశంలోని భారత సేనలు మొత్తం ఈనెల 15వ తేదీకల్లా వెళ్లిపోవాలని గడువు విధించారు. ప్రధానిమోడీ లక్షద్వీప్ పర్యటన తర్వాత మోడీపై ఆదేశ ఎంపిలు ముగ్గురు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దౌత్యపరమైన వివాదాలు కూడాపెరిగాయి. మాల్దీవులకు వెళ్లవద్దని నెటిజన్లు సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారంతో మొయిజ్జు ముందునుంచి తనకు అనుకూలం అని భావించిన చైనాతో దోస్తీ కట్టారు. చైనా పర్యటన నుంచి తిరిగిరాగానే మొయిజ్జు ఈప్రకటన చేయడం గమనార్హం. అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొట్ట మొదటిసారి చైనాకు అధికారికంగా మొయిజ్జు పర్యటించారు. భారత్‌తో నెలకొన్న దౌత్యపరమైన వివాదాల నేపథ్యంలో తమ దేశంనుంచి ఈనెల 15వ తేదీలోపు భారత సైనికబలగాలు మొత్తం వెళ్లిపోవాలని ఆదేశించడం ఇపుడు భారత్‌కు మరింత ఆగ్రహం కలిగిస్తోంది. మాల్దీవులు ఇటీవలే చైనాతో తనసంబంధాలను మరింత మెరుగుపరుచుకుంటున్నది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రులు ముగ్గురినీ తొలగించినప్పటికీ మాల్దీవుల్లోని ప్రతిపక్షం మాత్రం ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేసింది. అయితే అధ్యక్షుడు మాత్రం మాది చిన్న దేశమే కావచ్చు.కానీ మా దేశ అంతర్గత వ్యవహారాల్లో మరొక దేశం జోక్యంచేసుకుంటే సహించేది లేదని అంతేకాకుండా తమపై పెత్తనంచేయడానికి మేం ఎవరికీ లైసెన్సు ఇవ్వలేదని వెల్లడించి మరింత వివాదాస్పదం అయ్యారు. మాల్దీవుల పబ్లిక్‌పాలసీ కార్యదర్శి మాట్లాడుతూ భారతీయ సైనికసిబ్బంది మాల్దీవుల్లో ఎంతమాత్రం ఉండడానికి వీలులేదని, అధ్యక్షుడు డా.మహనమద్ మొయిజ్జు విధానం అని ఇదే మా ప్రభుత్వ విధానమని కూడా ప్రకటించారు. సుమారు 88 భారతీయ బృందాలు ఇపుడు మాల్దీవుల్లో ఉన్నాయి. తమ గడ్డపై విదేశీ సైన్యం ఎంతమాత్రం ఉండకూడదని అధ్యక్షుడు కూడా గతంలోనే ప్రకటించారు. ఇండియా ఔట్ ప్రచారంతోనే ప్రస్తుత అధ్యక్షుడు అధికారంలోకి రాగలిగారు. ఇందుకోసం భారత్‌కూడా రెండుదేశాలతోకలిపి ఉన్నతస్థాయి కీలక కమిటీని సంప్రదింపులకు నియమించింది.

మొదటి సమావేశం మాలే విదేశాంగమంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగింది. భారత హైకమిసనర్ మును మహావర్ ఈ సమావేశానికి హాజరయ్యారు. నజీమ్ మాట్లాడుతూ తాము చెప్పిన గడువుకు భారత్‌వైపునుంచి తక్షణ స్పందన ఏదీ రాలేదని ఆయన ధృవీకరించారు. కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు మాల్దీవులను పర్యటించి ప్రస్తుత అధ్యక్షుడితో చర్చలు కూడా జరిపారు. అంతకుముందు జరిపిన చర్చల్లో రెండు దేశాలు ఒక ఆచరణ యోగ్యమైన పరిష్కారానికి రావాలని నిర్ణయించారు. భారత్‌లో కూడా తమ సైనిక ప్లాట్‌ఫామ్‌లను అవసరమైతే మాల్దీవులు వినియోగించుకోవచ్చునికూడా ప్రతిపాదించింది. భారత సైనిక సిబ్బంది మాల్దీవుల్లో భారత ప్రాయోజిత రాడాలర్లను, నిఘా వ్యవస్థలను పర్యవేక్షిస్తున్నారు. భారత యుద్ధనౌకలు ఈ ప్రాంతంలో గస్తీకి ఉపకరిస్తున్నాయి. హిందూ మహాసముద్రంలోకి ఏదేశ నౌక వెళ్లాలన్నా మాల్దీవుల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. అందుకే హిందూమహాసముద్రానికి గేట్‌వేగా మాల్దీవులను పేర్కొంటుంటారు. ఇటీవలే ధృవ్ హెలికాప్టర్లు, అనేక అత్యవసర పరిస్థితుల్లో మాల్దీవులకు సేవలందించాయి. ఈ దీవుల్లో కొన్నేళ్లుగా భారత సైనికబృందం పని చేస్తోంది.

అంతకుముందు విదేశాంగప్రతినిధి మాట్లాడుతూ రెండుదేశాలకు ఎదురవుతున్న సవాళ్లను సంయుక్తంగా ఎదుర్కొనేందుకు పరస్పర సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్‌కు వ్యతిరేకంగాజరిగే ప్రచారం మొట్టమొదట ఇబ్రహీం సోలేహ్‌కు ముందున్న అబ్దుల్లా యమీన్ ప్రారంభించారు. అయితే ఆయనపై అవినీతి క్రిమినల్‌కేసులు విచారణ జరిగి 11 ఏళ్ల జైలుశిక్ష పడటంతో ఆయన ఎన్నికల్లో పోటీచేసేందుకు అనర్హత వేటుపడింది. ఆయన మహ్మద్‌మొయిజ్జును అధ్యక్ష అభ్యర్థిగా నామినేట్‌చేసారు. అయితే భారత సైనిక బృందాల స్థానంలో చైనా బృందాలను అక్కడ మోహరింపచేయాలన్న లక్ష్యం తనకు లేదని అయితే తమ గడ్డపై విదేశీ స్థావరాలను అనుమతించమంటూ లౌక్యవాదంతో వ్యవహరిస్తున్నారు.



## మరో బోయింగ్ విమానం అత్యవసర ల్యాండింగ్

**టోక్యో, జనవరి 14:** అమెరికాలో గత వారం అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం డోర్‌ప్లగ్ గగనతలంలో ఊడిపోయిన తర్వాత బోయింగ్ 737 మ్యాక్స్‌లను అన్నిదేశాలు పక్కన పెట్టేసాయి. కానీ ఆ సంస్థకుచెందిన ఇతర విమానాల్లో లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. జపాన్‌లో ఆల్‌నిప్పన్ ఎయిర్‌వేస్‌కు చెందిన బోయింగ్ 737-800 విమానం కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు గుర్తించిన పైలట్లు విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేసారని సంస్థ ప్రకటించింది. సపోరో న్యూచిటోస్‌నుంచి తొయామకు బయలుదేరి విమానం 1182 గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే నాలుగు లేయర్లు కలిగిన కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు వెలుగుచూసాయి. అప్రమత్తం అయిన పైలట్లు విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించారు. ఘటన జరిగిన సమయంలో విమానంలో ఆరుగురు సిబ్బంది సహా 59 మంది ప్రయాణీకులు ఉన్నారు. ఇది బోయింగ్ 737 మ్యాక్స్ 9 శ్రేణిలోనిది కాదని ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. అలస్కా విమానఘటన తర్వాత బోయింగ్ 737 మాక్స్ 9 విమానాలను అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ గగనతలంలోకి ఎగునీయకుండా కట్టడిచేసింది. వీటిపై ఆంక్షలను మరికొంతకాలం పొడిగించింది. మరిన్ని భద్రత పరీక్షలకోసం ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించింది. భారత్‌లోనూ వైమానికరంగ నియంత్రణ సంస్థ డిజిసిఎ దీనిపై దృష్టిపెట్టింది. అత్యవసర ద్వారాలను తక్షణమే తనిఖీచేయాలని దేశీయ ఎయిర్‌లైన్స్ సంస్థలకు గత వారం మార్గదర్శకాలు జారీచేసింది. దేశంలో ఈరకం విమానాలు మొత్తం 40వరకూ ఉన్నాయి వీటిని ఆకాశ ఎయిర్22, స్పైస్‌జెట్‌తొమినమది, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తొమ్మిదిచొప్పున నడుపుతున్నాయి.






# ఉత్తర ఢిల్లీలో ఇంట్లోనే చలి మంటలు

### పొగతో ఊపిరాడక ఆరుగురు మృతి

**న్యూఢిల్లీ, జనవరి 14:** చలిని తట్టుకునేందుకు రాత్రి పడుకునే ముందు ఇంట్లో చలి మంటలు వేసుకున్నారు. అయితే, ఆ పొగ వల్ల ఊపిరాడక ఆరుగురు మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలోని రెండు ప్రాంతాల్లో ఈ సంఘటనలు జరిగాయి. ఉత్తర ఢిల్లీలోని ఓ ఇంట్లో భార్యభర్తలు, 7, 8 యేళ్ల వయసున్న ఇద్దరు పిల్లలు మరణించినట్లు పోలీసులు గుర్తించారు. ఇంటి తలుపు లోపలనుంచి తాళంవేసి ఉండటంతో పగులగొట్టి లోనికి వెళ్లి చూశారు. చలిని తట్టుకునేందుకు శనివారం రాత్రి వేళ చలిమంటలు వేసుకోవడంతో పొగ వల్ల ఊపిరాడక ఆ నలుగురు మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, పశ్చిమ ఢిల్లీలోని ఇంద్రపురి ప్రాంతంలో కూడా ఇదే తరహాలో మరో సంఘటన జరిగింది. నేపాల్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఇంట్లో అపస్మారక స్థితిలో కనిపించారు. వారిని ఆస్పత్రికి తరలించగా అక్కడ మరణించారు. చలిని తట్టుకునేందుకు ఇంట్లో మంట రాజేయడంతో పొగ వల్ల ఊపిరాడక వారు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతులు నేపాల్‌కు చెందిన రామ్‌బహదూర్ (57), అభిషేక్ (22)గా గుర్తించారు. ఈ సంఘటనపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓట్లకోసం మాత్రమే మోడీ మణిపూర్‌లో పర్యటిస్తారు

## భారత్‌జోడో న్యాయ్ యాత్రలో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే



**ఇంఫాల్, జనవరి 14:** ప్రధాని మోడీ ఓట్లకోసం మాత్రమే మణిపూర్‌కు వస్తారని, ఇక్కడ కొనసాగుతున్న హింసాత్మక సంఘటనలు ఆయనకు పట్టవని, మణిపూర్‌లో కొనసాగుతున్న అసమర్థ సిఎంను తక్షణమే సాగనంపాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే పేర్కొన్నారు. భారత్ న్యాయ్‌జోడో యాత్రలో పాల్గొన్న ఖర్గే రాహుల్‌తో కలిసియాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు న్యాయ్‌యాత్ర వేదికపైనుంచి పార్టీ మద్దతుదారులతో మాట్లాడుతూ ఇపుడు ప్రధానిమోడీ నిరంతరం రామ్‌రామ్ నామజపంతోనే కొనసాగుతున్నారని దుయ్యబట్టారు. రాజకీయాలను మతంతో కలపకూడదని, ప్రస్తుత బిజెపి అదేచేస్తోందని, మతవిద్వేషాలను రెచ్చగొడుతోందని, తెగలమధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందుతోందని దుయ్యబట్టారు. బిజెపి పెదాలపై నిరంతరం రామ్ అన్న పదమే తాండవిస్తుందని, ప్రజల్లోకి మత విద్వేషాలను రెచ్చగొట్టకూడదన్నారు. ఓటుబ్యాంకు ప్రయోజనాలకోసం మణిపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న హింసాత్మక వాతావరణం మోడీకి పట్టదని దుయ్యబట్టారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ధరలు పెరిగాయని, రైతుల హక్కులను అణిచివేసిందన్నారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మణిపూర్‌ను భారత్‌కు ఆభరణంగా సంభోదించేవారని అదే మాజీ ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు కూడా కొనసాగించారన్నారు.

దేశస్వాతంత్ర్యం కోసం మణిపూర్‌ప్రజలు సాయుధ పోరాటం చేసారని, ఇక్కడిప్రజలు ఎంతో ధైర్యవంతులని దేశ సమైక్యతకు ఎంతోకృషిచేసారన్నారు. శాంతిని ప్రతి ఇంటింటికీ ప్రచారంచేసి ప్రజల్లో స్ఫూర్తిని పెంపొందిస్తున్నారని, ఇందుకోసమే ఆయన 6713 కిలోమీటర్ల భారత్‌జోడో న్యాయ్‌యాత్రను మణిపూర్‌నుంచి ముంబయి వరకూ 67 రోజులపాటు కొనసాగించే నిశ్చయంతో ముందుకువచ్చారని పేర్కొన్నారు. జోడోయాత్ర సందర్భంగా సీనియర్ నాయకులు జైరామ్‌రమేష్, కెసి వేణుగోపాల్, ఇతర ఉత్తరాదిరాష్ట్రాల సీనియర్ నాయకులు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులు హాజరయ్యారు.


# భద్రతా వైఫల్యం కేసులో నిందితులకు నార్కో పరీక్షలు



**న్యూఢిల్లీ, జనవరి 14:** పార్లమెంటులో భద్రతా వైఫల్యం కేసుకు సంబంధించి నిందితులకు జరిపిన నార్కో పరీక్షల్లోమాస్టర్‌మైండ్‌ఎవరో తెలిసిందని సంబంధిత దర్యాప్తు ఏజెన్సీలు పేరొనకంటున్నాయి. డిసెంబరు 13వ తేదీ పార్లమెంటులోకి దూసుకొచ్చిన డి మనోరంజన్ ఈకుట్రకు సూత్రధారిగా పాలీగ్రాఫ్, నార్కోపరీక్షల్లో తేలినట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈకేసుకు సంబంధించి లలిత్‌ఝా అసలు మాస్టర్‌మైండ్ అని పోలీసులు గతంలోప్రకటించిన సంగతి తెలిసిందే. ఈకేసులో నిందితులుగాఉన్న సాగర్‌శర్మ, మనోరంజన్.డి. అమోల్ షిండే, నీలమ్ ఆజాద్, లలిత్‌ఝా, మహేశ్‌కుమావత్‌ను పోలీసులు పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరచగా నిందితులకు న్యాయస్థానం పోలీసు కస్టడీ విధించింది. ఈ క్రమంలో నీలమ్‌మినహా ఇతరులకు నార్కోపరీక్షలు నిర్వహించారు. నీలమ్‌మాత్రం ఈపరీక్షలకు అంగీకరించలేదు. డిసెంబరు 8న గుజరాత్‌లో నార్కోపరీక్షలు నిర్వహించినట్లు పోలీసులుతెలిపారు. సాగర్, మనోరంజన్‌కు అదనంగా బ్రెయిన్ మ్యాపింగ్‌పరీక్ష కూడా నిర్వహించారు. దేశంలో నిరుద్యోగిత, మణిపూర్‌సంక్షోభం, రైతులనిరసనల నేపథ్యంలో నిందితులు ప్రభుత్వానికి ఒక సందేశం పనంపించేందుకు ఈచర్యలకు పాల్పడ్డారని పోలీసులు తేల్చారు. ఈకేసుకు సంబంధించి మరికొంత మందిని ప్రశ్నించాల్సి ఉందని, ఫోరెన్సిక్ ఆధారాలుకూడా రావాల్సి ఉందని చెప్పారు. ఈ ఘటనలో నిందితులు మనోరంజన్, డి,సాగర్‌శర్మ, జీరో అవర్ సందర్భంగా పబ్లిక్ గానయలరీలోనుంచి సభమధ్యలోకి ఒక్కసారిగా దూకి పెద్దపెట్టున నినాదాలుచేస్తూ గ్యాస్ కానిస్టర్లు వదిలారు. మరో వైపు పార్లమెంటు బయట అమోల్‌షిండే, నీలమ్ ఆజాద్ గ్యాస్‌క్యానిస్టర్లు వదిలి కలవరం కలిగించారు. అయితే అందరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మాలే మేయర్ ఎన్నికల్లో ప్రతిపక్షం గెలుపు

### మాల్దీవుల అధ్యక్షుడు మొయిజ్జుకు షాక్



**మాలె, జనవరి 14:** అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జుకు షాక్ తగిలింది. రాజధాని మాలే మేయర్ ఎన్నికల్లో ఆయన పార్టీ పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ పీఎన్సీ ఘోరంగా ఓడిపోయింది. భారత అనుకూల పార్టీ అయిన మాల్దీవియన్ డెమొక్రటిక్‌పార్టీ ఘనవిజయం సాధించింది. భారత్‌తో దౌత్య పరమైన విభేదాలు కొనసాగుతున్న తరుణంలో ఈపరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. మాలే మేయర్‌గా ఎండిపికి చెందిన ఆదమ్ అజీమ్ ఎన్నికయ్యారు. అధ్యక్ష అభ్యర్థిగా బరిలో దిగేంతవరకూ పదవిలో మొయిజ్జు కొనసాగారు. అజీమ్ గెలుపును మాల్దీవుల మీడియా అఖండ విజయంగా వర్ణించింది. ఎండిపికి ప్రస్తుతం భారత అనుకూల విధానాలను అనుసరించే మాజీ అధ్యక్షుడు ఇబ్రహీమ్ సోలే నాయకత్వం వహిస్తున్నారు. చైనా అనుకూల వైఖరిని ప్రదర్శిస్తున్న మొయిజ్జుచేతిలో అధ్యక్ష ఎన్నికల్లో సోలేహ్ ఓటమి చవిచూసారు. మేయర్ గెలుపు ఎండిపికి రాజకీయంగా కలిసొస్తుందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. భారత ప్రధాని మోడీ, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు ఎంపీలు నోరుపారేసుకున్న క్రమంలో ఇరుదేశాల మధ్య దౌత్యవిభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. దీనితో పర్యాటక ఆధారిత దేశమైన మాల్దీవులకు ఎవరూ వెళ్లొద్దని సామాజిక మాధ్యమాల్లో భారత్‌లోని వివిధ వర్గాలనుంచి జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ పిలుపునకు వివిధ రంగాల ప్రముఖులనుంచి మద్దతు లభించింది. మాల్దీవులకు బదులు మన లక్షద్వీప్‌నకు వెళ్లాలని నెటిజన్లు ప్రచారం హోరెత్తిస్తున్నారు.

# అయోధ్యలో హేమామాలిని నృత్య ప్రదర్శన

**న్యూఢిల్లీ, జనవరి 14:** యావద్దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అయోధ్య రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఓ ప్రత్యేకత చోటుచేసుకోనుంది. బాలీవుడ్ డ్రీమ్‌గాళ్, బిజెపి నాయకురాలు హేమమాలిని రామాయణం ఆధారిత నృత్యనాటకం ప్రదర్శించనున్నారు. రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో హేమామాలిని పాల్గొంటున్నారని ఆమె కార్యాలయం ఒక విడియో క్లిప్ విడుదల చేసింది. 'ప్రజలు ఎన్నో యేళ్లుగా ఎదురుచూస్తున్న రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనేందుకు తొలిసారి అయోధ్య వస్తున్నాను. ఈ నెల 17న అయోధ్య ధామ్‌లో రామాయణం ఆధారిత నృత్య నాటకం ప్రదర్శించనున్నాను' అని ఆ విడియోలో హేమామాలిని తెలిపారు. దీంతోఒక్కసారిగా అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. 'ఎప్పటికీ చెక్కుచెదరని అందం' అంటూ ఒకరు ట్వీట్ చేయగా 'చాలాకాలంగా మీ కోసం ఎదురుచూస్తున్నాం' అని మరో యూజర్ సంతోషం వ్యక్తం చేశారు.

హేమామాలిని గత యేడాది నవంబరులో తన లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన సంత్ కబీర్ 525వ జయంతి కార్యక్రమంలో నృత్య ప్రదర్శన చేశారు. ఇటీవల ముంబైలో జరిగిన ఇరా ఖాన్ నూపుర్ షఖెర వివాహ రిసెప్షన్‌లో అలనాటి నటి రేఖతో కలిసి కనిపించారు. బిజెపి నాయకురాలిగా ఆమె 2003లో రాజ్యసభ సభ్యురాలు అయ్యారు. హేమామాలిని భరతనాట్యంలో తనదైన ప్రతిభను చాటుకొంటుండగా, ఆమె కుమార్తెలు ఈషా డియోల్, అహనా డియోల్ ఒడిసీ దాన్సర్లుగా మంచి గుర్తింపు పొందారు. ఖజురహో డాన్స్ ఫెస్టివల్‌లో తల్లీకూతుళ్లు కలిసి నృత్య ప్రదర్శన ఇచ్చారు.

# ఉగ్రచర్యల కట్టడికి జమ్ముకాశ్మీర్‌లో సర్వశక్తి ఆపరేషన్



**శ్రీనగర్, జనవరి 14:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దిశగా పాకిస్థాన్ అమలు చేస్తున్న ప్రణాళికలను అడ్డుకునేందుకు భారత సైన్యం ఆపరేషన్ సర్వశక్తిని ప్రారంభించింది. పీర్ పంజాల్ పర్వతశ్రేణుల్లో దక్షిణాన ముఖ్యంగా రాజౌరి పూంఛ్ సెక్టారులో ఉగ్రవాదాన్ని ఎగదోసేందుకు పాక్ అండఉన్న ఉగ్రమూకలు చెలరేగుతున్నాయి. ఇటీవలి ఉగ్రదాడుల్లో 20 ట్రూపులు హతమయ్యాయి. వారి దుశ్చర్యలను అడ్డుకునే దిశగా భారీ ఎత్తున ఆపరేషన్ సర్వశక్తికి శ్రీకారం చుట్టారు. ఈ ఆపరేషన్‌లోభాగంగాభద్రతా దళాలు పీర్‌పంజాల్ పర్వత శ్రేణులతోపాటు కేంద్రపాలిత ప్రాంతం అంతా ఉగ్రవాదుల ఆచూకీకోసం సంయుక్తంగా విస్తృత గాలింపులు చేపడతాయి. జమ్ము కాశ్మీర్ పోలీసులతోపాటు సిఆర్‌పిఎఫ్, ప్రత్యేక ఆపరేషన్లదళం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు వీరికి సహకరిస్తాయని అధికారులు తెలిపారు. కాశ్మీర్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు భద్రతా దళాలు అప్రమత్తంగా ఉండాలని ఉత్తర ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సూచనలుచేసారు. దక్షిణ కాశ్మీర్‌భద్రతకు బాధ్యత వహిస్తున్న సైన్యంలోని విక్టర్‌దళాల ప్రధాన కార్యాలయంలో సమగ్ర ఉమ్మడి సమీక్షసమావేశం నిర్వహించారు. అంతకు ముందు కుప్వారా జిల్లాలోనిమాచిల్‌సెక్టారు ఫార్వర్డు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. నియంత్రణ రేఖ వెంబడి చొరబాట్ల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన దళాలు సిబ్బందితో జమ్ముకాశ్మీర్ పోలీసులు సరిహద్దుభద్రతాదళం, బోర్డర్‌రోడ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిదులతోనూ కమాండర్ సంప్రదింపులు జరిపారు.

# ప్రపంచవ్యాప్తంగా హమాస్ నెట్‌వర్క్

## ఐరోపాలో ఇజ్రాయెలీలపై దాడులకు కుట్ర

**జెరుసలేం, జనవరి 14:** లెబనాన్ కేంద్రంగా ఐరోపా దేశాల్లో హమాస్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తోంది. ఈ వివరాలను ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం, ఇంటెలిజెన్స్ సంస్థలైన మొస్సాద్, సిన్‌బెట్‌లు వెల్లడించాయి. ఐరోపాలో ఇజ్రాయెల్ పౌరులు, యూదులపై దాడులు చేయాలనే లక్ష్యంతో ఇవి పనిచేస్తున్నట్లు వివరించాయి. వీటి కార్యకలాపాలను లెబనాన్‌లోని హమాస్ నాయకులు పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన సలేహ్ అరౌరి, ఖలీల్ ఒకూడా హమాస్‌కు చెందిన కీలక నేతలే. డిసెంబరులో హమాస్ సెల్స్‌ను డెన్మార్క్, జర్మనీ, హాలెండ్‌లో అరెస్టు చేశారు. యూదులకు వ్యతిరేకంగా దాడులకు కుట్ర పన్నుతున్నారనే ఆరోపణలు వీరిపై ఉన్నాయి. అక్టోబరు 7 నాటి దాడి తర్వాత హమాస్ నాయకులు తమ లక్ష్యాల్లో ఉన్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. వెస్ట్‌బ్యాంక్‌లో హింసకు అరౌరి ప్రధాన సూత్రధారి అని వెల్లడించింది. ఐరోపా, ఆఫ్రికా, పశ్చిమాసియాలోని దేశాల్లో దాడులకు పాల్పడాలన్న హమాస్ కుట్రలను భగ్నం చేయడానికి పని చేస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం వెల్లడించింది. మొస్సాద్, షిన్‌బెట్ ఏజెన్సీలు విదేశీ ఇంటెలిజెన్స్ సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు పేర్కొంది. స్వీడన్‌లోని ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయాలపై దాడికి కుట్ర పన్నారని వెల్లడించారు.

డానిష్ స్ట్రీట్ గ్యాంగ్ ఎల్‌టిఎఫ్‌తో కలసి హమాస్ పనిచేస్తోందని ఇజ్రాయెల్ వెల్లడించింది. మానవ రహిత విమానాలను కూడా హమాస్ సమకూర్చుకొంటోందన్నారు. ఇంతకుమించిన సమాచారం వెల్లడిస్తే విదేశీ దర్యాప్తు సంస్థలకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొంది. డానిష్ గ్యాంగ్ లాయల్ టు ఫామిలియా 'ఎల్‌టిఎఫ్'తో హమాస్ సంబంధాలు నడపడంలో ఖలీల్ అల్ ఖరాజ్ కీలక పాత్ర పోషించాడు. నవంబరులో ఇతడిని ఇజ్రాయెల్ దళాలు మట్టుబెట్టాయి. హమాస్ తరఫున ఎల్‌టిఎఫ్ సంస్థ ఐరోపా దేశాలైన డెన్మార్క్, జర్మనీ, స్వీడన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

# భారతీయ అమెరికన్ వివేక్ అవినీతిపరుడు, ఆర్థిక నేరగాడు

## అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ విమర్శలు



**వాషింగ్టన్, జనవరి 14:** అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ పడుతున్న భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామిపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరుష పదజాలంతో విరుచుకుపడ్డారు. తన మద్దతుదారులు ఆయనకు ఓటు వేయొద్దని కోరారు. వివేక్ అవినీతిపరుడని, ఆర్థిక నేరగాడని ఆరోపించారు. మోసపూరిత ప్రచారాలతో తన అనుచరుల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. 'మీరు అయోవాలో రిపబ్లికన్ పార్టీ అనుచరులైతే.. డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతు తెలుపండి. వివేక్‌కు దూరంగా ఉండండి. ఆయనో మోసగాడు' అని ట్రంప్ ప్రచార సలహాదారుడు క్రిస్ లాసివిటా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో దూకుడుగా ఉన్న వివేక్.. మొదటి నుంచి ట్రంప్‌కు మద్దతు తెలుపుతున్నారు. కొలరాడో కోర్టు తీర్పు తర్వాత ట్రంప్ పోటీ చేయకుంటే.. తాను ఎన్నికల బరి నుంచి వైదొలగుతానని ప్రకటించారు. మిగిలిన రిపబ్లికన్ అభ్యర్థులు సైతం పోటీకి దూరంగా ఉండాలని సూచించారు. ఆ సమయంలో వివేక్ నిర్ణయాన్ని ట్రంప్ మెచ్చుకున్నారు.

డొనాల్డ్ ట్రంప్ విమర్శలపై వివేక్ స్పందించారు. 'నన్ను విమర్శిస్తూ ట్రంప్ చేసిన పోస్టు చూశాను. ఆయన ప్రచార సలహాదారుల సూచనతో ఇలాంటి పరిస్థితి తలెత్తడం దురదృష్టకరం. ఇకపై స్నేహపూర్వకమైన ఆరోపణలు ఏ మాత్రం పనిచేయవని భావిస్తున్నా. ట్రంప్‌పై ప్రతివిమర్శలు చేయాలనుకోవడం లేదు. ఆయన 21వ శతాబ్దపు గొప్ప అధ్యక్షుడు. అయోవా ప్రచారంలో ట్రంప్ మద్దతుదారులను కలిశాను. వారంతా ఆయన అభ్యర్థిత్వంపై ఆందోళనగా ఉన్నారు' అని వివేక్ ట్వీట్ చేశారు.

ప్రస్తుతం అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ ప్రచారంలో అయోవాలో ట్రంప్ ముందంజలో ఉన్నారు. ఆయనకు 53.6 శాతం మంది మద్దతు తెలుపగా, వివేక్‌కు 7.6 శాతం మంది మాత్రమే అనుకూలంగా ఉన్నారు. సోమవారం పలు మీడియా సంస్థలు అయోవా పోల్ సర్వేలను వెల్లడించనున్న నేపథ్యంలో ట్రంప్ విమర్శలు చర్చనీయాంశంగా మారాయి.

# షిండే శివసేనలో చేరిన కేంద్రమాజీ మంత్రి మిలింద్ దేవర



**ముంబయి, జనవరి 14:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవర కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. మహారాష్ట్ర ముఖ్య మంత్రి ఏక్‌నాథ్‌షిండే సమక్షంలో ఆయన షిండే శివసేన పార్టీలో చేరారు. ఇండియా కూటమి భాగస్వామిగా సౌత్‌ముంబయి స్థానం ఉద్ధవ్‌థాకరే శివసేనకు వెళుతుందన్న సమాచారంతోనే తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న ఐదు దశాబ్దాల అనుబంధాన్ని తెంచేసుకోక తప్పదని ఆయన అన్నారు. తన తండ్రి కాంగ్రెస్ పార్టీలో 1969లో చేరారని, తనకు తాను 2004లో పార్టీలోచేరానని పేరొనకన్నారు. కాంగ్రెస్, థాకరే శివసేన నిర్మాణాత్మక అంశాలపై పనిచేయడంలేదని, మహారాష్ట్ర ప్రత్యేకించి ముంబయి అభివృద్ధికి షిండే ఆధ్వర్యంలోజరుగుతున్న కృషినిచూసి తాను ఈ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతో తనకున్న 55 ఏళ్ల అనుబంధానికి తెరపడింది. ఇన్నాళ్లూ మద్దతుగానిలిచిన కార్యకర్తలు, సహచరులు, పార్టీ నేతలకు ధన్యవాదాలు, అభివృద్ధిబాటలో పయనిస్తున్నానని ట్వీట్‌చేసారు. సీనియర్‌నేత మురళి దేవర కుమారుడైన మిలింద్ దేవర 2004,2009 ఎన్నికల్లో ముంబయి సౌత్ లోక్‌సభ నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. ఆతర్వాత 2014, 2019 సంవత్సరాల్లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. శివసేననేత అర్వింద్ సావంత్‌చేతిలో ఓడిపోయారు. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేన పార్టీలో దేవర చేరతారని ప్రచారం పెరిగింది. లోక్‌సభ ఎన్నికలకుముందు కాంగ్రెస్ పార్టీకి ఇదో పెద్ద షాక్. మిలింద్ ఒక్కరేకాదు. ఐదేళ్లలో మరో పదిమంది ముఖ్యనేతలు కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. కపిల్‌సిబాల్, గులాం నబీ ఆజాద్, జ్యోతిరాదిత్య సింధియా తదితరులు పార్టీని వీడారు. ముంబయి సౌత్ సీటును ఉద్ధవ్ థాక్రే వర్గానికి కేటాయించడంపై ఆయన అసంతృప్తితో ఉన్నారు. కూటమి భాగస్వామి అటువంట ప్రకటనలు ఆపకపోతే తమ పార్టీకూడా పలుస్థానాలకు అభ్యర్థులనుప్రకటిస్తుందని విమర్శించారు. మిలింద్ దేవరా తండ్రి మురళీ దేవరాకు అన్ని రాజకీయ పార్టీల్లో స్నేహితులు ఉన్నప్పటికీ ఎల్లప్పుడూ కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. మురళీ దేవరాతో సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాను. ఆయనకు అన్ని రాజకీయ పార్టీల్లో సన్నిహిత మిత్రులు ఉన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీకి నిరంతరం అండగా నిలిచిన ధృడమైన కాంగ్రెస్‌వాది అని మిలింద్‌దేవర చెప్పారు.

# ఘనంగా భోగి పండుగ వేడుకలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 14 (ప్రభాతవార్త):**

భోగి పండుగను పురస్కరించుకొని గ్రామ గ్రామాన భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే నిద్ర లేచి నలుగు పిండి పెట్టుకుని తలి స్నానం చేసి భోగి మంటలు వేసి చిన్నారులు కుటుంబ సభ్యులతో కలిసి భోగిమంట లో భోగి పిడకలు వేసి మంట చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆనంద ఉత్సవాలతో పండుగ నిర్వహించారు. గ్రామాలలోని చిన్నారులు కుటుంబ సభ్యులతోను వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది.



# ఘనంగా ముగిసిన ధనుర్మాసం

**సీతానగరం జనవరి 14 ప్రభాతవార్త**

మండలంలో శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాస పూజా కార్యక్రమాలు వైభవంగా ముగిశాయి. ఆలయ అర్చకులు నాగార్జున శర్మ ఆధ్వర్యంలో గత నెల 12వ తేదీన ప్రారంభమైన దనుర్మాస ఉచ్చవాలు ప్రతీ రోజూ తెల్లవారుఝామున మూడు గంటలకు ప్రారంభమై పూజలు, నిత్య పూజలతో బాగంగా తిరుప్పావై, సహస్రనామాల తోపాటు, స్వామివారికి ప్రసాదంగా కట్టుపొంగలి, పులిహొూర, దద్దోజనం నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక అలంకారాలతో వైభవంగా ధనుర్మాసం నెల రోజులు పూజాదికాలు నిర్వహించారు. ఆదివారం నెల రోజులు పూర్తికావడంతో స్వామి వారి గ్రామ సేవ నిర్వహించగా ధనుర్మాసోచ్చవాలు నేటితో ముగిశాయని అర్చకులు నాగార్జున శర్మ తెలిపారు. ఆలయ చైర్మన్ సలాది శ్రీనివాసరావు, ఈవో శివ తదితరులు ధనుర్మాసోచ్చవాలు నిర్వహించారు.



# ఘనంగా సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర

**గండేపల్లి జనవరి 14 (ప్రభాతవార్త):**

కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా ప్రసిద్ధి చెందిన సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర నాయకంపల్లిలో ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించే అమ్మవారి జాతర ఆదివారం నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.మలిరెడ్డి పాపారావు ఆధ్వర్యంలో నిర్వహించే జాతర విద్యుత్ దీపాలంకరణ, తీన్మార్ డప్పులు,గరగ నృత్యాలు, బాణాసంచాల మధ్య వైభవంగా ప్రారంభమయ్యాయి.



# బరితెగించి 'తల'పడిన కోళ్ళు...

## బరులను వెతుక్కుంటూ తిరిగిన పందెంరాయుళ్ళు..

## పందెంకోళ్ల బరులను ప్రారంభించిన అధికారపార్టీ నాయకులు..

**అంబాజీపేట, జనవరి 14, ప్రభాతవార్త...**

పండుగ ఉత్సాహం ఒక వైపు... పందెంకోళ్లు మరో వైపు... వెరసి భోగి పర్వదినం ఉత్సాహంగాను, ఉల్లాసంగాను జరిగింది. తెలుగువారిఏ పండుగలలో పెద్దదైన భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పండుగలను సంతోషంగా గడిపేందుకు దూర, సుదూరప్రాంతాలలో ఉన్న ఆడపడుచులు తమ కుటుంబాలతో కలిసి అమ్మవారి ఇండ్లకు తరలివచ్చారు. చిన్నారులు, యువకులతో పాటు కొత్తళ్ళుల్లుతో తెలుగువారి లోగిళ్ళులు సందడితో నిండుకున్నాయి. ఇదిలా ఉండగా పోలీసులు ఆదేశాలను దిక్కరించి, అధికారపార్టీ నాయకుల అండదండలతో కోడిపందాలు, గుండాటలను అతి రహస్య, బహిరంగ ప్రదేశాలలో యధేచ్ఛగా ఆదివారం నిర్వహించారు. అంబాజీపేట మండలంలో ఏర్పాటు చేసిన పందెంకోళ్ళ కోర్టును వైఎస్సార్సీపీ నాయకులు ప్రారంభించారు.



# కోడే గెలిచింది పత్తాలేని పోలీసులు

## అడ్డు అదుపు లేని జూదాలు

**అమలాపురం,జనవరి14,ప్రభాతవార్త.**

అనుమతులు లేవంటూ హెచ్చరించిన పోలీసులు రాజకీయ వత్తిళ్ళకు పత్తా లేకపోవడంతో కోడిపందాలరాయుళ్ళు చెలరేగిపోయారు.ఎన్నికల సమీపంలో జరుగుతున్న సంక్రాంతికి అనదికార అనుమతులు తో యదేచ్ఛగా పందాలు జరుగుతున్నాయి.కోడిపందాలతో పాటుమధ్యం గుండాట,పేకాట శిబిరాలతో తిరునాళ్ళను తలపించాయి. ఎక్కడికక్కడ పందాలు నిర్వహణకు బరులను ఏర్పాటు చేసిన జూదరులు అనుమతి లేదంటూ హెచ్చరికలు జారీ చేసినా ఏమాత్రం ఖాతరు చేయలేదు.స్థానికులే గాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా తరలివచ్చి పందాలు పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు పట్టుబట్టి అనుమతులు ఇప్పించేందుకు వత్తిళ్ళు తేవడంతో పోలీసులు చేతులెత్తేశారు.దీంతో కోడిపందాలవద్ద బడాబాబుల కార్లు తోపాటు, వేలాది వాహనాలు బారులు తీరాయి.సందడిగా మారిన పందాల బరువు నిర్వహకులు కోడిపందాలతో పాటు పేకాట గుండాట, మద్యం అమ్మకాలకు పెద్ద మొత్తంలో డబ్బు వసూళ్ల చేసారు. మొదటి రోజు కావడంతో కొంత సందిగ్దత నెలకొన్న ఆలస్యంగా ప్రారంభమైన పందాలు క్షణాల్లోనే ఊపందుకున్నాయి. పందెం రాయుళ్ళకు కావలసిన సకల సౌకర్యాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. పందెం రాయిళ్ళు తో పాటు కొందరు నేతలు కూడా వీటిని తిలకించేందుకు తరలివచ్చారు. సంక్రాంతి సంబరాలకు పేరెన్నికగన్న జిల్లాలో వందల సంఖ్యలో పందేలు జరిగగా లక్షల్లో చేతులు మారాయి. ముందుగా కఠిన చర్యలు పూనుకున్న పోలీసులపై చూసి చూడనట్లు వ్యవహరించడంతో గ్రామాల్లో జంకూ బొంకూ లేకుండా బహిరంగంగానే పందాలు నిర్వహించారు.కోడి పందాలు, గుండాట, పేకాట ఆడుతూ మొత్తంగా కోట్లలో చేతులు మారినట్లు అంచనా వేస్తున్నారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ పందాలు రెండో రోజు మరింత ప్రతిష్టాత్మకంగా జరిగేందుకు అవకాశం ఉంది.పందాలు వద్ద స్టాల్స్ ని కూడా ఏర్పాటు చేసి అదికార పార్టీ నేతలే వాటిని ప్రారంభించారు.



# ఎగిరిన పతంగి

## - కోలాహాలంగా బీచ్ కైట్ ఫెస్టివల్

## - కళకళలాడిన ఓడలరేవు సాగర తీరం

**అల్లవరం, జనవరి 14 (ప్రభాతవార్త) :**

సంక్రాంతి పండుగ మొదటి రోజైన ఆదివారం అంబేద్కర్ కోనసీమలోని ఓడలరేవు తీరంలో బీచ్ కైట్ ఫెస్టివల్ కోలాహాలంగా సాగింది. సాగర తీరంలో చిన్నారులు మొదలుకొని పెద్దవారి వరకు పతంగులను ఎగురవేస్తూ ఉత్సాహంగా కనిపించారు. ఓవైపు సాగరహోరు మరోవైపు పతంగుల జోరుతో ఓడలరేడు తీరం కళకళలాడింది. మొన్నటి వరకు తెలంగాణలో ఉన్న పతంగుల సంస్కృతి గోదావరి జిల్లాలకు విస్తరించింది. ఏడేళ్ల క్రితం ఓ చిరు ప్రయత్నం గా ప్రారంభమైన ఓడలరేవు బీచ్ కైట్ ఫెస్టివల్ నేడు కోనసీమకే కేంద్ర బిందువుగా మారింది. కోనసీమ నలుగురు నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి ఇతర జిల్లాల నుంచి వచ్చిన పర్యాటకులతో ఓడరేవులో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ విజయవంతంగా సాగింది. ఫైట్ ఫెస్టివల్ వ్యవస్థాపక అధ్యక్షుడు తాడి ధర్మారావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని అగ్నికుల క్షత్రియ సంఘం అమలాపురం తాలూకా అధ్యక్షులు కొల్లు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే పర్యాటకంగా మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఓడలరేవు గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్న పెమ్మాడి రమేష్ ఈ బీచ్ కైట్ ఫెస్టివల్ విజయవంతానికి ప్రతి ఏటా దాదాపు రెండువేల గాలిపటాలను ఉచితంగా బీచ్ లో పంపిణీ చేస్తూ నిలుస్తున్నారని గ్రామస్తులు కొనియాడారు. బీచ్ కైట్ ఫెస్టివల్ కు వచ్చిన పర్యాటకులకు ఆహార ఇబ్బంది కలక్కుండా దాదాపు రెండు వేల మందికి ఉచితంగా భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమణ, పాల వెంకటేశ్వరరావు, కలిగిత ఏసురత్నం, మధుర లక్షణ్, తాడి ధనుంజయ, తారడి ఉమామహేశ్వరరావు, కొల్లు సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.





# వైఎస్ దంపతులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన గీత

**అమలాపురం,జనవరి14,ప్రభాతవార్త.**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,వైయస్ భారతి దంపతులకు అమలాపురంకి చెందిన వైఎస్ ఆర్ సి పి మహిళ రాష్ట్ర కార్యదర్శి,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యురాలు దేవరపల్లి గీత సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.సంక్రాంతి సందర్భంగా తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలోజరిగిన సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా వైఎస్ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛంను గీత అందజేశారు.



# ఘనంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణం

**గండేపల్లి జనవరి 14 (ప్రభాతవార్త):**

గోదాదేవి రంగనాథుల కళ్యాణం గండేపల్లి మండలం తాళ్లూరు మఠంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం నెలరోజుల పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,నగర సంకీర్తనలు చేసి భోగి పండుగ రోజున మఠంలోని స్వామివారి ఆలయ ప్రాంగణంలో కళ్యాణోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. పురోహితులు పొడుగు వెంకట ప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో పురోహితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి తాళ్లూరు, గండేపల్లి, మల్లేపల్లి, బొర్రంపాలెం, జగ్గంపేట తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..

## ఘనంగా రజతోత్సవ వేడుకలు..

**అంబాజీపేట, జనవరి 14, ప్రభాతవార్త..**

ఆ పాఠశాలలో 25 ఏళ్ల క్రితం ఆడి, పాడి, అల్లరి చేసి, కేరింతల కొట్టి, విద్యాభ్యాసం ముగించుకుని వ్యాపార, ఉద్యోగ, వ్యవసాయ,ఉపాధి రంగాలతో పాటు వివిధ రంగాలలో స్థిరపడిన ఆనాటి విద్యార్థులంతా ఒక్క చోటకు చేరుకొని కేరింతల కొట్టారు. చిననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సరదాగా, ఉల్లాసంగా గడిపారు. అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు జెడ్పీ హైస్కూలులో 1998-99లో పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. రజతోత్సవ వేడుకలో గత అనుభూతులను ఒకరికొకరు గుర్తు చేసుకుని నెమరువేసుకున్నారు. బాల్యంలో చేసిన చిలిపి చేష్టలు.. చెట్ల కింద చదువులు, గత జ్ఞాపకాలు, సరదాలు, షికార్లు.. ఆపద సమయంలో అప్పన్న హస్తం అందించిన తోటి మిత్రుల మరుపురాని ఘటనలతో ఒక్కసారిగా గుర్తుకు రావడంతో పూర్వ విద్యార్థులు పులకరించుకుపోయారు. తమకు చదువుచెప్పిన 22 మంది గురువులను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తోటి విద్యార్థులు నలుగురు మృతి చెందడంతో ఒక్కొరికి రూ.20వేలు చొప్పున రూ.80 వేలను ఆర్థిక సాయం అందించినట్లు విద్యార్థులు తెలిపారు. అలాగే నేదునూరి ఏసమ్మ కుమార్డు జశ్వంత్ అగ్ని ప్రమాదంలో గాయపడటంతో రూ.80వేలు, ఫిక్సిడ్ డిపాజిట్ కింద రూ.50 వేల నగదును అందించారు. అంతకుముందు భోగి మంటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనాటి విద్యార్థులంతా చిన్న పిల్లల్లా మారిపోయి సరదసరదాగా గడిపారు.



# భోగి పండుగ సందర్భంగా గ్రామాల్లో భోగి మంటలు

## జనంతో కిక్కిరిసిన యానం బైపాస్

**యానం జనవరి 14, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాంలో బోగిపండుగ సంబరాలు ఆదివారం సంప్రదాయకంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. పలుచోట్ల తెల్లవారుఘామున చలివేస్తుంటే చిటపటలాడే బోగి మంటలతో వెచ్చదనాన్ని పొందుతూ ఉత్సాహంగా చిన్నారులు, పెద్దలు పాల్గోన్నారు. కనకాల పేట వెలగా గార్డెన్ లో యానం కాపు సంఘం ప్రెసిడెంట్ కాటంశెట్టి వెంకట రామ్మూర్తి, యానం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్ధాన్ని దినేష్,సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు భోగిమంట దగ్గర పూజలు నిర్వహించి అనంతరం భోగిమంట వెలిగించారు. పలుచోట్ల పిడకలు బోగిమంటల్లో వేస్తూ చిన్నారులు ఆనందంగా గడిపారు. ముఖ్యంగా చింతావారి వీధి, దోబీస్ట్రీట్, చిన్నాసెంటర్, వెంకట్నగర్, వికాస్కోలనీ, గోపాల్నగర్, కనకాలపేట, దరియాలతిప్ప, సావిత్రినగర్, దొమ్మేటిపేట, గిరియాంపేట తదితర ప్రాంతాల్లో బోగి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. యానాంలో కానరాని కోడిపందాలు.. కేంద్రపాలితప్రాంతం యానాంలో కోడిపందాలు, గుండాటలు తదితరమైనవి లేకపోవడంతో ఇవి జరుగుతున్న సరిహద్దున ఉన్న తాళ్లరేవు మండల పరిధిలోని సుంకరపాలెం, మండలాలైన ఐపోలవరం, కాట్రేనికోన, ముమ్మిడివరం తదితర ప్రాంతాలకు వెళుతున్నారు.పలు నిండిపోయిన లాడ్జిలు, హెూటల్స్, రెస్టారెంట్లు... సంక్రాంతి ని పురస్కరించుకుని ఇతర ప్రాంతాలనుంచి ముఖ్యంగా హైద్రాబాద్ తదితర ప్రాంతాలనుంచి కోడిపందాలకోసం అధికసంఖ్యలో యానాంకు తరలిరావడంతో పలు లాడ్జిలు, హెూటల్స్, రెస్టారెంట్లు కిటకిటలా డుతున్నారు. పలు లాడ్జిల్లో రూమ్స్ దొరకని పరిస్థితి నెలకొంది. యానాం బైపాస్ సెంటర్ అయితే మందుబాబులతో తిరునాళ్లను తలపిస్తుంది. మద్యం అమ్మకాలు సైతం అధికసంఖ్యలో జరుగుతున్నాయి.



# అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కొల్లు బాబ్జి

**అల్లవరం, జనవరి 14 (ప్రభాతవార్త) :**



అమలాపురం తాలూకా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా కొల్లు సత్యనారాయణమూర్తి (బాబ్జి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అమలాపురం కొంకాపల్లి శ్రీ సత్తమ్మ ఆలయం వద్ద కొల్లు సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన సంఘ సమావేశం నిర్వహించారు. గత అధ్యక్షుడి పదవీకాలం ముగియటంతో నూతన అధ్యక్షుడని నియమించేందుకు సంఘ సమావేశమయ్యింది. అమలాపురం తాలూకా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులైన కొల్లు సత్యనారాయణమూర్తి(బాబ్జి)ని అమలాపురం తాలూకా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా సమావేశం ఎన్నుకుంది. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది కే టి వర్మ, చింతా శ్రీను, లంకే భీమరాజు, పెమ్మాడి సాయి, కోలా తాతరాజు మల్లాడి వెంకటరమణ, పాల వెంకటేశ్వరరావు కొప్పాడి దుర్గారావు, కోపనాతి లక్ష్మణరావు, కర్రి వెంకటరాజు, చెక్కా సత్తిబాబు, లంకే చిరంజీవి, కొల్లు వెంకటరమణ, కేవీ రాజు, ధర్మాడి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

**శంఖవరం జనవరి 14 ప్రభాతవార్త**

గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమని కత్తిపూడి సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు కత్తిపూడి లో గల పంచాయతీ కార్యాలయంలో ఆదివారం సంక్రాంతిని పురస్కరించుకుని సిబ్బందికి దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పరిస్తే గ్రామంలో ఇటువంటి అనారోగ్యాలు అంటువ్యాధులు ప్రబలకుండా ప్రబలకుండా ఆరోగ్యంగా ఉంటారని ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామం ఆరోగ్యంగా ఆర్థికంగా బాగుంటుందని అన్నారు మండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ గౌతు నాగు లు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన అందిస్తున్నారని , గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించి గ్రామ సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు అనంతరం సిబ్బందికి దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జలకర విష్ణు లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతు అర్జుబాబు, గౌతుపాలరావు పంచాయతీ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి జూనియర్ అసిస్టెంట్ జి ఆర్ డి ఎల్ స్వామి మాదేపల్లి మహేష్ దొరబాబు తదితరులు పాల్గొన్నారు



# వాడపల్లి వెంకన్న ఆలయం వద్ద సంక్రాంతి సంబరాలు ప్రారంభం.

## - ఘనంగా గోదాదేవి కళ్యాణోత్సవాలు.

**ఆత్రేయపురం, జనవరి 14( ప్రభాత వార్త )**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిచే సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. సంప్రదాయబద్ధంగా ముగ్గులు వేసి, ఆలయాన్ని పూలతో అలంకరించి, ఎద్దుల బండులను ఏర్పాటు చేసి సంబరాలు ప్రారంభించారు. అనంతరం గోదాదేవి కళ్యా నాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, గ్రామ సర్పంచ్ పోచిరాజు బాబురావు దంపతులు, ఎంపీటీసీ సభ్యులు ఏపుగంటి వీరరాఘవులు, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్యకుమారి భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, కే శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ముగ్గుల పోటీలు

## ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

**శంఖవరం జనవరి 14 ప్రభాత వార్త**

సంక్రాంతిని పురస్కరించుకుని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద రంగవల్లిక పోటీలను నిర్వహించారు. శంకవరం మండలం వజ్ర కూటం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వాసంశెట్టి వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బుగతా శివ ముఖ్య అతథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అనగానే తెలుగింటి లోగిలిలో రంగురంగుల ముగ్గులు గంగిరెద్దులు, గొబ్బెమ్మలు, హరిదాసులు వంటివి తెలుగుజాతికి చిహ్నాలని,భారతీయ ప్రాచీన సంప్రదాయాలను గౌరవించాలని, దేశ సంస్కృతికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఆలయ చైర్మన్ బుజ్జ మాట్లాడుతూ కనుమరుగవుతున్న ఆచార వ్యవహారాలు,సంస్కృతి సంప్రదాయాలు నేటి తరం యువతకు తెలియజేసేందుకే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ సకురు గుర్రాజు కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరు లు ప్రసంగించారు. ఈ పోటీల్లో కర్రీ అపర్ణ మొదటి బహుమతి , బెజవాడ నాగ దుర్గాదేవి ద్వితీయ బహుమతి కండీపల్లి పద్మ తృతీయ బహుమతి గెలుపొందారు. వీరందరికీ బహుమతులు ప్రధానం చేశారు. పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కీర్తి వెంకట్రావు , కీర్తి అర్జున్ రావు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు



# బుల్లితెర నటుడు కల్కిరాజా సందడి.

**మామిడికుదురు.జనవరి14 ప్రభాతవార్త.**



సంక్రాంతి పండుగ సందర్భంగా బుల్లితెర నటుడు కల్కిరాజా తన స్వగ్రామమైన పాశర్లపూడిలంక లో ఆదివారం సందడి చేశారు.సర్పంచ్ తెలగారెడ్డి సూర్యప్రకాశరావు కుమారుడైన కల్కిరాజా కుటుంబ సభ్యులతో కలిసి సాంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంట వెలిగించి,పిడకల దండలను మంటల్లో వేశారు.మహిళలు చీరకట్టులో దాండియా ఆడారు.సంక్రాంతి పండుగకు వన్నె తెచ్చే చెరుకు గడలు,పాడి కుండలు అలంకరించి ఘనంగా సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. కల్కిరాజా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ పద్ధతిలో జరిగే పండుగల విశిష్టతను పట్టణ ప్రాంత ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. పండుగకు డెన్మార్క్ నుంచి రమేష్,సుష్మ దంపతులు ఓమాన్ నుంచి పైడిపర్తి సతీష్,కుటుంబ సభ్యులు వచ్చారని కల్కిరాజా తెలిపారు.



# ఆత్రేయపురంలో ఘనంగా భోగి సంబరాలు,

## సొంత ఊర్లకు చేరుకున్న ప్రవాసాంధ్రులు

**ఆత్రేయపురం, జనవరి 14( ప్రభాతవార్త )**

ఆత్రేయపురం మండలం వివిధ గ్రామాలలో ప్రజలు ఘనంగా భోగి సంబరాలు జరుపుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా భోగి మంటలు వేసుకొని, ఆవు పిడకల తోబాటు, పండ్లు పువ్వులు వేసి అగ్ని దేవునికి పూజలు చేశారు. దేశ విదేశాలలో ఉంటున్న ఎందరో సంపన్నులు సొంత గ్రామాలకు చేరుకోవడంతో ఈ ప్రాంతంలో గ్రామాలు పండగ వాతావరణం లో కలకలలాడుతున్నాయి.హెచ్చుగా ఎక్కువమంది తెలంగాణ హైదరాబాదు నుంచి సొంత గ్రామాలకు కార్లపై రావడంతో గ్రామాల్లో కార్లు పండగ వాతావరణం స్పష్టమవుతుంది. సాంప్రదాయానుసారం గ్రామాల కోడళ్ళ వద్ద మరియు కొందరు ప్రముఖుల ఇళ్ల వద్ద భోగిమంటలు వేసుకున్నారు. ఆత్రేయపురంలో ప్రవాసాంధ్రుడు డాక్టర్ వేగేశ్న చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ వేగేశ్న రామ కృష్ణంరాజు ఇంటి వద్ద సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేసి భోగి పండుగను కన్నుల పండుగ నిర్వహించారు. అలాగే మండలం వివిధ గ్రామాలలో ప్రజలు భోగి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.




# ఘనంగా ధనుర్మాస ముగింపు వేడుకలు

## భారీ పుష్పాలతో ఆలయ అలంకరణ

## విశేషంగా పాల్గొన్న మహిళలు

**శంఖవరం జనవరి 14 ప్రభాతవార్త**



మండలంలోని కత్తిపూడి లో ధనుర్మాసం ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పంతం వారి మెట్ట పై వేంచేసియున్న, శ్రీ వేణు మాధవ స్వామి వారి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని, ఆలయ చైర్మన్ కేళంగీ నూకరాజు చేతుల మీదగా, ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ త్రినాథ్ శర్మ ల ఆధ్వర్యంలో తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు, అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచి, భక్తులు గ్రామస్తులు హరే రామ హరే కృష్ణ అని నామాన్ని ఉచ్చరిస్తూ మహిళలతో సహా తెల్లవారుజామున గ్రామంలో లో నగర సంకీర్తన గత నెల రోజులుగా గావించారు ముగింపు సందర్భంగా గ్రామంలో గల పలు ఆలయాలను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కేళంగి నూకరాజు మాట్లాడుతూ ఆలయం నిర్మించిన తర్వాత ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఈ ఏడాదితో 9 సంవత్సరాలపాటు నగర సంకీర్తన నిర్వహించడం జరుగుతుందని, డిసెంబర్ 16 నుండి నెలరోజులపాటు సూర్యోదయానికి ముందే స్వామివారిని గ్రామ పురవీధుల్లో సంకీర్తన చేపట్టడం జరుగుతుందన్నారు ఈ సంకీర్తనలలో చలిని సైతం లెక్కచేయకుండా మహిళలతో పాటు పిల్లలు కూడా భారీ సంఖ్యలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ముందుగా ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకం విశేష పూజలు నిర్వహించారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. భోగి సందర్భంగా ఆలయ ఆవరణలో భారీ భోగిమంట ఏర్పాటు చేయడమైనది . ధనుర్మాసం ముగింపు సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహానికి ఆలయ చైర్మన్ కేలంగి నూకరాజు గృహా0 వద్ద దంపతులు హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కెలంగి కృష్ణమూర్తి, కెలంగి పేర్రాజు, జిలకర త్రిమూర్తులు, జీలకర్ర లక్ష్మణ్,, కోలా సూర్యనారాయణ, , కందా,తాతీలు కందా గోవిందు త్రిమూర్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# జూద క్రీడలతో యువత జీవితాలు చిన్నాభిన్నం

## గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇన్ఛార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు

**దేవరపల్లి జనవరి 14 (ప్రభాతవార్త):**

సాంప్రదాయ బద్ధమైన సంక్రాంతిని మన ఊరు మన ఆట సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. రాష్ట్ర జనసేన పార్టీ పిలుపు మేరకు ఆదివారం గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యాదవోలు గ్రామంలో మన ఊరు మన ఆట సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు, యువతులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ సంక్రాంతి సాంప్రదాయ ముసుగులో యువత చెడు వ్యసనాలకు లోనుకావద్దని, జూద క్రీడల ద్వారా నేటి యువత జీవితాలు చిన్నా భిన్నం అవుతున్నాయని, యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా చెడు వ్యసనాల నుండి బయటపడవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు అనిశెట్టి గంగరాజు గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, ముమ్మడి బాలకృష్ణ, కాపు సంక్షేమ సేన తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెట్టి మధు , తాత బాబు, దేగల రమణ, బల్లే సతీష్, రావుల సతీష్, అనిశెట్టి వరలక్ష్మి, వంకాయల సత్తిపండు, బల్లే వీరబాబు, దొరబాబు, కిరణ్, సుమంత్, వీర మహిళలు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి అమ్మవారికి ఘటాలు బహుకరణ ఉత్సవం.

ఆత్రేయపురం, జనవరి 14( ప్రభాత వార్త )

మండల కేంద్రమైన ఆత్రేయపురంలో గ్రామ దేవత శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ఆదివారం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఘటాల బహూకరణ ఉత్సవాలు నిర్వహించారు. ఆలయం వద్ద నుంచి మేళ తాళాలతో ఘటాలు బహూకరించే దాతల ఇంటి వరకు అమ్మవారు వేంచేసి, నూతన ఘటాన్ని స్వీకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన ఘటం ద్వారా అమ్మవారిని బ్యాండ్ మేళాలు మేళ తాళాలు బాణాసంచా కాల్పుల నడుమ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వరకు తోడుకొని రావటం సాంప్రదాయం. ఆత్రేయపురంలో ప్రధానంగా ఘటాల బహూకరణ ఉత్సవంతో సంక్రాంతి సంబరాలు ప్రారంభం కావడం సనాతన కాలం నుంచి వస్తున్న సంప్రదాయం. కాగా ఆదివారం రాత్రి వరకు గటాల బహూకరణ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.



# శ్రీ బాల బాలాజీ స్వామివారి అన్నదాన ట్రస్ట్ కు రూ.లక్ష విరాళం.

**మామిడికుదురు.జనవరి14 ప్రభాతవార్త.**

రాజమండ్రి వాస్తవ్యులు స్వర్గీయ జొన్నలగడ్డ వెంకట రామదాస్, ఇందుమతి జ్ఞాపకార్థం వారి కుమారుడు సోమశేఖర్, నాగమణి దంపతులు, కుటుంబ సభ్యులు ప్రతీ సంవత్సరం ముక్కోటి ఏకాదశి రోజున అన్నదానం జరిపించు నిమిత్తం అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు రూ.1,00,116 లు ఆదివారం విరాళంగా అందించారు.వారికి దేవస్థానం తరపున కార్యనిర్వాహణాధికారిణి గ్రంధి మాధవి, చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు,గూటం శ్రీనివాస్,కొమ్ముల సూరిబాబు, గుత్తుల భానుప్రకాష్,ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల సింగరాచార్యులు, ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాలను అందించారు.



# ఘనంగా సంక్రాంతి సంబరాలు.

**గండేపల్లి జనవరి 14 (ప్రభాతవార్త):**

సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మండలంలోని 18 గ్రామాలలోను తెల్లవారుజామునే నిద్రలేచి నలుగు పిండితో పెట్టుకుని తల స్నానాలు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామ కూడలిలో వేసిన భోగి మంటల్లో పిల్లలు భోగి పిడకలు దండలుగా చేసి మంటలో చుట్టూ తిరుగుతూ ఉల్లాసంగా గడిపారు. సాంప్రదాయ దుస్తులతో డాన్సులు, గొబ్బెమ్మలు, ముగ్గుల పోటీలు వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించారు. గ్రామాల్లో హరిదాసులు, గంగిరెద్దులు తో నృత్యాలు నిర్వహించారు.దీంతో గ్రామం లో సందడి నెలకొంది.



# భోగిమంటల్లో జగన్ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులు దహనం

## -జగన్ రెడ్డి కాలం చెల్లిన వస్తువు లాంటివాడు జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి జనవరి 14 (ప్రభాతవార్త):**

స్థానిక రావులమ్మ తల్లి ఆలయం వద్ద జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భోగిమంటల్లో జగన్ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై జగన్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాల కాపీలను భోగిమంటల్లో వేసి దహనం చేశారు.సైకో పోవాలి సైకిల్ రావాలి, జగన్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి అంటూ నినాదాలు చేశారు ఈ. సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ భోగిమంటల్లో ఇంట్లో పనికిరాని వస్తువులను వేయడం జరుగుతుందని ఈ రాష్ట్రానికి ఎందుకు పనికిరాని జగన్ రెడ్డి నిర్ణయాలు కూడా భోగి మంటలు వేసి దహనం చేశామని అన్నారు. ఈ సంక్రాంతి తర్వాత ఈ రాష్ట్రంలో చంద్రబాబు,పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతుందని దీనికోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు,మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంకి రాంబాబు, దాపర్తి సీతారామయ్య, యర్రం శెట్టి బాబ్జి, సుంకవిల్లి రాజు వేములకొండ జోగారావు, కంటిపూడి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఎం బాజా ఈవెంట్ లో ఆదిత్య టీమ్ ప్రతిభ

**గండేపల్లి జనవరి 14(ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు 13 న మధ్యప్రదేశ్‌లోని పితాంపూర్‌లోని నట్రాక్స్ లో జరిగిన "ఎస్ .ఎ.ఇ" ఇండియా నిర్వహించిన 'ఎం బాజా' ఈవెంట్‌లో ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్‌కు చెందిన టాచ్యోన్ 6.0 జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 2వ రన్నరప్‌గా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా టీమ్ సహాయకులు గా వ్యవహరించిన భీమేశ్వర రెడ్డి ని విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి,ఎం శ్రీనివాస రెడ్డి విభాగాధిపతి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు అభినందించారు.



# వైభవంగా గోదాదేవి, రంగనాథుల కళ్యాణం..

**అంబాజీపేట, జనవరి 14, ప్రభాతవార్త..**

ధనుర్మాసం ముగింపు సందర్భంగా స్థానిక పెద్దవీధిలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో గోదాదేవి, రంగనాథుల కళ్యాణాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఖండవిల్లి బద్రీనారాయణాచార్యులు బ్రహ్మత్వంలో నిర్వహించిన ఈ కళ్యాణమహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు బద్రీనారాయణాచార్యులు మాట్లాడుతూ ధనుర్మాసానంతరం జగత్ కళ్యాణ కారకులైన గోదాదేవి, రంగనాథులకు ప్రతీ ఏటా కళ్యాణం నిర్వహిస్తామని తెలిపారు. కళ్యాణానంతరం భక్తులకు ఆలయ కమిటీచే తీర్థప్రసాదములు అందజేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# లక్ష పిడకలతో భోగి మంట

**సీతానగరం జనవరి 14 ప్రభాతవార్త**



మండలంలో రాపాక పంచాయతీలో భోగి పండుగ సందర్భంగా రాపాక గ్రామానికి చెందిన పాలకుర్తి శివరామలక్ష్మి భోగి మంటల్లో వేయడానికి లక్ష ఆవు పిడకలను తయారుచేశారు. ఆదివారం గ్రామంలో మహిళలు అందరూ కలిసి శివరామలక్ష్మి సొంతంగా తయారుచేసిన లక్ష ఆవు పిడకలు భోగి మంటల్లో వేశారు. శివరామలక్ష్మి మాట్లాడుతూ గత పదేళ్లుగా ఈ విధంగా భారీ ఎత్తున భోగి పిడకలను తయారు చేస్తున్నానని మా ఇంటిలో ఉన్న ఆవుల నుంచీ సేకరించిన ఆవుపేడతో గత వంద రోజులుగా అవు పిడకలు తయారుచేశానని అన్నారు..అదివారం ఉదయం చుట్టుప్రక్కల మహిళలంతా భారీ భోగి దండను మోసుకొచ్చి మంటల్లో వేసి పండుగ ఘనంగా నిర్వహించారు.



# దొమ్మేటిపేటలో అయోధ్యరాముని అక్షింతలు పంపిణీ

**యానాం జనవరి14,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాంలోని దొమ్మేటిపేట గ్రామంలో అయోధ్యరాముని అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయోధ్యరామ మందిర కమీటీ ఆహ్వానం మేరకు ఆలయ అర్చకులు కిరణ్ కుమార్, ఆర్ఎస్ఎస్ ప్రతినిధి శివ ఆధ్వర్యంలో అక్షింతలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసారు. అనంతరం గ్రామంలో అయోధ్యరామమందిరం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన వైసీపీ పాలన..

## నియోజకవర్గ కో-కన్వీనర్ రాంబాబు..

**అంబాజీపేట, జనవరి 14, ప్రభాతవార్త..**

వైసిపి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలయిందని,వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే సీఎం జగన్మోహన్ రెడ్డి చీకటి జీవో నెం:01 ను తెచ్చారని పి.గన్నవరం నియోజకవర్గ కో-కన్వీనర్ నామన రాంబాబు ఆరోపించారు. అంబాజీపేటలో వెంకటరాజు ఆయిల్ మిల్లు ఆవరణలో ఆదివారం వేసిన భోగి మంటలో జీవో నెం:01 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రశ్నించే గళాలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం, చీకటి జీఓలు అమలు చేస్తూ నిర్బంధించడం వైసీపీ ప్రభుత్వం దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. ఏపీని అభివృద్ధిలో వెనకంజలోకి నెట్టి మహిళలు, దళితులపై దాడులు, నేరాల్లో మాత్రం ముందు వరుసలో నిలబెట్టారని విమర్శించారు. వైసిపి నాలుగున్నరేళ్ళకు పైగా పాలనా కాలంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి తన సామాజిక వర్గాన్ని పెంచి పోషించడం తప్ప ఇతర సామాజిక వర్గాలకు చేసిందేమీ లేదని, తనను నమ్ముకుండా ఎస్సీ, బీసీ, మైనారిటీలకు 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన సీట్ల కేటాయింపు విషయంలోనూ జగన్మోహన్ రెడ్డి తన నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తున్నాడన్నారు. చీకటిలో మగ్గిపోతున్న తెలుగు ప్రజల జీవితాల్లో ఆనంద వెలుగులో నింపవలసిన అవసరం ఎంతైనా ఉందని, వైసిపి ప్రభుత్వ చీకటి జీవోలను భోగిమంటలో దగ్ధం చేస్తున్నామన్నారు. టిడిపి అధిష్టానం ఆదేశాల నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజవర్గంలోని నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణి, గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, చిన్నం బాల విజయరావు,నాగాబత్తుల వెంకట సుబ్బారావు, అరిగెల బలరామ్మూర్తి, గుమ్మడి వెంకటేశ్వరరావు,బొండాడ నాగమణి,పబ్బినీడి రాంబాబు, చిట్టుగుళ్ళ కిషోర్, వక్కలంక బుల్లియ్య, యడ్లపల్లి తుక్కియ్య, పెదపూడి శ్రీనివాసరావు, కొప్పినీడి ఈశ్వరరావు, మంద రాజేష్, దొమ్మేటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పోటాపోటీగా భోగిమంటలు..

**అంబాజీపేట, జనవరి 14, ప్రభాతవార్త..**

యువకుల ఉత్సాహం, పెద్దల సహకారంతో నెల రోజులపాటు సేకరించిన దుంగలను, పాత కలపను ఒకదానిపై ఒకటి ఎత్తుగా పేర్చుకుంటూ రథం ఆకృతిని కలిగిస్తూ ఉన్న భోగి దుంగలను ఆదివారం తెలవారుజామున వెలిగించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులు స్వయంగా తయారు చేసుకున్న బోగి పిడకల దండలను మంటలలో వేసి కేరింతలు కొట్టారు. గ్రామాల్లో ఉన్న ప్రతీ వీధిలోనూ భోగిమంటలను వెలిగించారు. మండలంలోని గంగలకుర్రు, జి.అగ్రహారం, కె. పెదపూడి, పుల్లేటికుర్రు, ముక్కామల, వక్కలంక, పసుపల్లి, కముజువారిలంక, చిరతపూడి, ఇసుకపూడి, మాచవరం, నందంపూడి, తొండవరం, వాకలగరువు, మొసలపల్లి, అంబాజీపేటలలో భోగిమంటలను వేసారు. ధనుర్మాసం ముగింపు సందర్భంగా వైష్ణాలయాలతో పాటు, పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక కొర్లపాటివారిపాలెంలో ఉన్న శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు పాణంగిపల్లి నరసింహాచార్యులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.



# పిఎంఎజివైలో 80 లక్షలు వెడుదల

**అల్లవరం, జనవరి 14 (ప్రభాతవార్త) :**

ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజనలో మండలంలోని గుడాల, దేవగుప్తం, గోడిలంక, ఎంట్రుకోన గ్రామాలుకు రూ 80 లక్షల నిధులు మంజూరు అయ్యాయని ఎంపీడీవో బి కృష్ణమోహన్ తెలిపారు. 2023-24 సంవత్సరానికి షెడ్యూల్డ్ కులాల జనాభా శాతం ఆధారంగా కేంద్రం ఎంపిక చేసింది ఈ గ్రామాల ప్రాథమిక సమాచారం వెబ్సైట్ లో ఉమ్మడి జిల్లాలోనే ముందుగా నమోదు చేయడం జరిగింది దీని ఆధారంగా ఒక్కో గ్రామానికి రూ 20 లక్షలు మంజూరు అయ్యాయి. ఆ గ్రామాల్లో యాప్ ద్వారా సర్వే నిర్వహించి గాప్స్ గుర్తించి గ్రామ అభవృద్ధి ప్రణాళిక తయారు చేసిన అనంతరం గ్రామాల్లో షెడ్యూల్డ్ కులాలు నివసించే ప్రాంతాల్లో సి . సీ.రోడ్లు, కమ్యూనిటీ హాల్, అంగన్వాడీ భవనాలు వంటి వాటికి ఈ నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు

# ఘనంగా మైసమ్మ జాతర మహోత్సవం

**అల్లవరం, జనవరి 14 (ప్రభాతవార్త) :**



సామంతకుర్రులో కొలువై ఉన్న శ్రీ మైసమ్మ అమ్మవారి జాతర మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది. మూడు రోజులు పాటు జరగనున్న ఈ జాతర మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంతంలో ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలంకరించారు. సోమవారం సాయంత్రం అమ్మవారి జాతర కార్యక్రమం జరగనుంది. గరగ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# నివాసిత ప్రాంతాలను పరిశుభ్రతగా ఉంచే పారిశుధ్య కార్మికుడే ప్రధమ వైద్యుడు :

దేశ రక్షణకు సైనికులు సేవలు ఎంత ముఖ్యమో.

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర అంతే ముఖ్యం

మంత్రి వేణుగోపాలకృష్ణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 14 ప్రభాతవార్త**

నగరాల్లో, గ్రామాల్లో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే పారిశుధ్య కార్మికులు ప్రథమ వైద్యులని , వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ అన్నారు. ఆదివారం ఉదయం"స్వచ్ఛ భోగి" కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి రూరల్ నియోజక వర్గంలో వేడుకగా ధవళేశ్వరం జక్కంపూడి కళ్యాణ మండపం ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత- బాధ్యత కార్యక్రమంలో మంత్రి వేణు గోపాలకృష్ణ స్థానిక నాయకులు అధికారులతో కలిసి పారిశుధ్య కార్మికుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణు గోపాలకృష్ణ స్థానిక నాయకులు, అధికారులు పారిశుధ్య కార్మికులు తో కలిసి భోగి మంటలను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రూరల్ నియోజకవర్గం రాజమండ్రి రూరల్ మండలం, కడియం మండలంలో గల గ్రామాల్లోని, నగరపాలక సంస్థ పరిధిలో గల వార్డుల్లోని పారిశుధ్య కార్మికులకు పూలతో పాద పూజ చేసి దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ దేశ ప్రజలు స్వేచ్ఛ గా జీవించేందుకు దేశ పరిరక్షణకు సైనికులు ఎంత ముఖ్యమో.. గ్రామాల్లో ఉన్న దుర్గందాలను తొలగించి శుభ్రపరిచి సమాజ శ్రేయస్సు, ప్రజారోగ్యాన్ని కాపాడే వీర సైనికులే పారిశుధ్య కార్మికులని వారిని గౌరవించి సన్మానించుకోవడం మన సామాజిక బాధ్యతని అన్నారు. గ్రామాలను, పట్టణాలును ఆరోగ్యకరంగా ఉంచే పారిశుధ్య కార్మికులే ప్రధమ వైద్యులని మంత్రి పేర్కొన్నారు. పండుగ రోజున అతి సామాన్యుడు కూడా సంతోషంగా చేసుకుంటారన్నారు. ప్రజల కోసం నిరంతరం సేవ చేసే పారిశుధ్య కార్మికులకు వారికి అండగా నేనున్నానంటూ వారిని గౌరవించుకుంటూ ఈరోజు "స్వచ్ఛ భోగి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నిరంతరం గ్రామాలను పరిశుభ్రతగా ఉంచేందుకు పనిచేసే ప్రధమ వైద్యుడా.. ప్రధమ సైనికుడా.. పారిశుధ్య కార్మికుడా.. నేను మీ సేవకున్ని మీ సమస్యలను నా సమస్యలుగా భావించి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దళారీ వ్యవస్థను రూపుమాపి, ఆశ్రిత పక్షపాతం,అవినీతికి తావు లేకుండా లేకుండా ప్రజా సంక్షేమ పథకాలను పారదర్శకముగా అర్హులైన ప్రతి ఒక్కరికి వాటి ప్రయోజనాలను అందిస్తూ దేశానికే ఆదర్శమయ్యారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలకుడిగా కాకుండా ఒక సేవకునిగా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాని ఇంటి వద్దకే అందిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని ఆదర్శం గా తీసుకుని నేను ఒక సేవకునిగా మొదటి శ్రేణిలో ఉన్న పారిశుధ్య కార్మికుల పాద పూజ దైవముగా భావించి చేస్తున్నానని మంత్రి అన్నారు. నిజమైన సమాజ సేవకులు పారిశుధ్య కార్మికులని, ప్రజారోగ్యమే లక్ష్యంగా వారి ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా దుర్గంతపూరితమైన మలినాలను తొలగిస్తూ చేస్తున్న వారి సేవలు అమరామరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పక్షపాతిగా, పారిశుధ్య కార్మికులకు మేలు చేసే విధంగా వారి సంక్షేమం కొరకు సిఎం జగన్ మోహన్ రెడ్డి అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫుల్ చైర్మన్ నాగేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జే సత్యనారాయణ, కడియం ఎంపీడీవో కే రత్నకుమారి, రాజమండ్రి రూరల్ తాసిల్దార్ పి.చిన్నారావు, స్థానిక నాయకులు గిరిజాల బాబు, అధికారులు, రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్ల

**రావులపాలెం, జనవరి 14 (ప్రభాతవార్త) :**

సంక్రాంతి పురస్కరించుకుని సంప్రదాయ కోడిపందాలను ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. వెదిరేశ్వరం, రావులపాడు గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంక్రాంతి కోడి పందాల బరులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ మన సంప్రదాయాలను, ఆటలను, పాటలను గౌరవించుకోవడం మన అలవాటుగా వస్తున్న క్రమంలో మన కోనసీమలో ఉగ్రూతలూగించే ఈ సంప్రదాయ కోడిపందాలు మంచి వాతావరణంలో జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. రావులపాలెం పంచాయితీ పార్కు వద్ద సీఆర్సీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేమన జయంతి ఉత్సవాలు- సంక్రాంతి సంబరాలను సీఆర్సీ కార్యవర్గ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రారంభించారు.



# సామర్లకోట పోలీస్ స్టేషన్ ముందు వ్యక్తి హల్ చల్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 14 (ప్రభాతవార్త):**

సామర్లకోట మండల పరిధిలో పట్టణ పరిధిలో కోడిపందాలు గుండాట్లకు విపరీతంగా అనుమతులు ఇచ్చి పేకాడుతున్న తనను తీసుకొచ్చి ...నిర్బంధించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తూ .ఒక యువకుడు సామర్లకోట పోలీస్ స్టేషన్ ఎదుట ఆదివారం హల్చల్ చేశాడు. తనను అదుపులోకి తీసుకోవడం నిరసిస్తూ తన పొట్ట మీద పదునైన ఆయుధంతో కోసుకుంటూ ఒక దశలో పోలీస్ స్టేషన్ పైకి రాళ్లు విసురుతూ నిరసన వ్యక్తం చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.పోలీసులు నిశ్చేష్టులై చూడటం తప్ప ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడిందని దీనిపై ఉన్నతాధికారులు సంబంధిత స్టేషన్ అధికారులకు అక్షింతలు వేసినట్లు సమాచారం.



# మామిడికుదురు మండలంలో జోరుగా కోడి పందేలు.

**మామిడికుదురు.జనవరి14 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం జోరుగా కోడి పందేలు, గుండాటలు ఏర్పాటు చేశారు.గెద్దాడ,అప్పనపల్లి,లూటుకుర్రు, ఆదుర్రు,మగటపల్లి,గోగన్నమఠం గ్రామాల్లో కోడి పందేలు జోరుగా జరిగాయి. పందెం రాయుళ్ళు గుండాటలు, కోడి పందేల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన జ్యోతుల నెహ్రూ

**కిర్లంపూడి/గండేపల్లి జనవరి 14 (ప్రభాతవార్త):**

కిర్లంపూడిమండలంలోని గోనేడ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా కిర్లంపూడి జనసేన మండల అధ్యక్షుడు ఉలిసి ఐ రాజ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ విచ్చేశారు ఈ పోటీలలో గోనెడ పాలెం గ్రామాల నుంచి సుమారు 40 మంది మహిళలు జూనియర్స్ , సీనియర్ విభాగంలో ముగ్గుల పోటీలలో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. గొబ్బెమ్మలు, హరిదాసు, రైతు వంటి పలు రకాల ముగ్గులను వివిధ రంగులతో అద్ది సంక్రాంతి ఉట్టిపడేలా ముగ్గులు వేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతి రేలంగి వరలక్ష్మి కి జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా రెండవ బహుమతి నీలం దేవీ కి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రియ సౌజన్య చేతుల మీదుగా అందజేశారు.ముగ్గుల పోటీలను చూసేందుకు జనసేన జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర,,ఉభయగోదావరి జిల్లాల మహిళ కోఆర్డినేటర్ చల్లా లక్ష్మి లు విచ్చేసి సుమారు ఆరు సంవత్సరాలుగా గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. బొద్దిరెడ్డి పద్మావతి, బత్తిన రాజి లు జడ్జిమెంట్ గా వ్యవహరించారు అనంతరం జూనియర్ విభాగంలో మొదటి ద్వితీయ బహుమతులను గుర్రం నాగలక్ష్మి సిస్టర్స్ కు అందజేశారు. ప్రతి ఒక్కరికి జనసేన క్యాలెండర్లు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు, మండల టిడిపి యువజన నాయకులు నీలం శ్రీనివాస్, జగ్గంపేట మండల జనసేన అధ్యక్షుడు బోదిరెడ్డి శ్రీనివాస్ నీలం వీరబాబు, నీలం నాని తదితరులు పాల్గొన్నారు.



# భోగిమంటల్లో జగన్ ప్రభుత్వ అరాచకాల ప్లకార్డులు, జీవో కాపీలు దహనం

త్వరలోనే ఆంధ్రప్రదేశ్ కు మంచిరోజులు బండారు సత్యానందరావు

**కొత్తపేట రూరల్ జనవరి 14 ప్రభాతవార్త**

జగన్ ప్రభుత్వం అరాచకాల ప్లకార్డులు భోగిమంటల్లో వేసి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగేలా కోరుకోవాలని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు జగన్ ప్రభుత్వ అరాచకాలు, అవినీతికి నిరసనగా భోగిమంటలో నిరసన పత్రాలను, జీవో కాపీలను వేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ సూర్యుడు మకరంలో ప్రవేశించడంతో సంక్రాతి ఏర్పడితే పండుగ వాతావరణం వస్తుందని జగన్ ప్రభుత్వం ఇంటికి పోయిన రోజే రాష్ట్ర ప్రజలకు నిజమైన పండుగ వస్తుందని సత్యానందరావు అన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ కలసి ముక్తకంఠంతో కీడు పోవాలి, ఏపీ వెలగాలి అంటూ నినాదాలు చేస్తూ భోగి సంకల్పం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గనిపోతురాజు ఉత్సవాలకు సర్వం సిద్ధం..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

మండపేట మండలం కేశవరం లో వేంచేసి ఉన్న శ్రీ గని పోతురాజు స్వామి వారి జాతర మహోత్సవ ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో భోగి పర్వదినం సందర్భంగా ఆదివారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్న బాబు నేతృత్వంలో ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఇప్పటికే చెరువు గట్టు వెడల్పు చేశారు. అదనంగా షెడ్లు నిర్మాణాన్ని త్వరలో చేపట్టనున్నారు. ఇక్కడికి వచ్చే భక్తుల కోసం అవసరమైన ఏర్పాట్లను వెంకన్న బాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ కుసు వీర వెంకట నర్సింహమూర్తి తదితరులు సమీక్షించారు.





# అంబరాన్నంటిన బత్తుల ముగ్గుల పోటీలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 14 (ప్రభాతవార్త):**



రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి బత్తుల బలరామ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలతో సందడిగా రాజానగరం నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన యువతులు మహిళల ఆనందానికి అవధులు లేవు.అత్యంత ఉత్సాహంగా జరిగిన ముగ్గులపోటీలకు మహిళల నుండి భారీ స్పందన వచ్చింది. వందలాది మంది పాల్గొన్న తీరుతో ముగ్గుల పోటీల ప్రదేశాలు జనసంద్రంగా మారి సంస్కృతి సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఆకర్షణీయంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. రాజానగరం శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద మన సంస్కృతిని ప్రతిబింబించే విధంగా జరిగిన ముగ్గుల పోటిలలో పాల్గొన్న మహిళలతో సందడిగా అత్యంత కోలాహలంగా రంగురంగులతో తీర్చిదిద్దిన రంగవల్లులు కళకళాడాయి. ముగ్గులపోటీల కార్యక్రమం కనులు పండుగగా జరిగింది. గ్రామాల వారీగా గెలిచిన విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులను బత్తుల బలరామకృష్ణ కుటుంబం సభ్యులు అందజేసారు. ప్రతి గ్రామంలో మహిళలు భారీ ఎత్తున పాల్గొని రంగురంగుల అద్భుత ముగ్గులు వేసి మహిళలు ఆకట్టుకున్నారు. పాల్గొన్న వారందరిలో అత్యధిక మార్కులు గెలుచుకున్న ముగ్గులు వేసిన వారికి మొదటిబహుమతిగా 8 గ్రా. బంగారం, రెండవ బహుమతిగా 5 గ్రా. బంగారం, మూడో బహుమతిగా 3 గ్రా. బంగారం అందజేశారు.పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి కూడా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు భారీగా పాల్గొన్నారు.



# సాంప్రదాయాల సంక్రాంతి

**అమలాపురం,జనవరి14,ప్రభాతవార్త**

సంక్రాంతి సంబరాలు అమలాపురంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. స్థానిక ఎర్ర వంతెన వద్ద ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు ప్రముఖ పరిశ్రామికవేత్త నందెపు బాలాజీ ప్రారంభించారు.తెలతెలవారకముందే పెద్ద ఎత్తున భోగి మంటలను ఏర్పాటు చేయగా శాస్త్రోస్తంగా గా పూజలు నిర్వహించి హారతులు ఇచ్చి భోగి మంటలను నందెపు దంపతులు ప్రారంభించారు.గంగిరెద్దుల విన్యాసాలు ప్రదర్శిన ఆకట్టుకున్నాయి. కోలాటాలు ఆలయ దర్శనం తో పాటు ప్రత్యేకంగా అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ సంక్రాంతి సంబరాలప్రాంగణాన్ని కాషాయ జండాలతో అలంకరించారు. అలాగే కోడిపందాలు నిర్వహించి, యువతులు సాంప్రదాయ ప్రదర్శనలు ఇచ్చారు. గోమాతలకు పూజలు చేశారు. కత్తి విన్యాసాలు వాయిద్య మోతలతో సంక్రాంతి సంబరాలు సాంప్రదాయాలను మైమరపించాయి.కోలాటాలు, వేషాదారణలు ఆకట్టుకున్నాయి. వేలాదిమంది తరలివచ్చి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.



# నందెపు వెంకటేశ్వరరావు దంపతులకు ఆత్మీయ సత్కారం

**యానం జనవరి 14, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం మహిళా అభ్యున్నతికి పాటుపడటమే కాకుండా పేదవిద్యార్థులకు సహాయపడుతూ కోవిడ్ వంటి విపత్తుల సమయంలో సేవాతత్పరతను ప్రదర్శించి కోట్లాదిరూపాయిల ఖర్చుతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించిన ప్రముఖ శాస్త్రవేత్త, మెట్రోకమ్ పరిశ్రమ అధినేత డాక్టర్ నందెపు వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జివిఎస్ రెసిడెన్సీలో యానాం పూర్వపు తెలగా అభ్యుదయసంఘం అధ్యక్షుడు గాజుల శ్రీబ్రహ్మానందం తదితరుల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారసభలో డాక్టర్ నందెపు వెంకటేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం గాజుల శ్రీబ్రహ్మానందం మాట్లాడుతూ ఉపాదికోసం హైదరాబాద్లో బల్క్ డ్రగ్ కంపెనీలో జూనియర్ శాస్త్రవేత్తగా ప్రస్థానంను ప్రారంభించిన వెంకటేశ్వరరావు అనంతరం పరిశ్రమ అధినేతకావడం ఆయన కృషికి నిదర్శనమన్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఐఎస్ఓ 9001, ఎఫ్ డి ఏ తదితర సంస్థలతో రిజిస్ట్రేషన్ సాధించి పేదప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా మంచి ఔషధాలను తయారుచేయడం అభినందనీయమన్నారు. విశాఖలో మహిళా ఉద్యోగులకోసం రూ.6కోట్లతో ఉచితవసతి గృహం, ఉచితశిశుసంరక్షణ కేంద్రాల ఏర్పాటుతో పాటు కోవిడ్ సమయంలో రూ.2కోట్ల విలువగల శానిటైజర్లు, మాస్కులు, ఆహారం తదితరమైనవాటిని ఆంధ్రప్రదేశ్లో అందించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిక్కాల గణేష్, గంధం పల్లంరాజు, యానం తెలగ అభ్యుదయ సంఘం ప్రెసిడెంట్ (కాపు సంఘం) కాటంశెట్టి వెంకట రామ్మూర్తి, గొల్లపల్లి వీర్రాజు, నల్లావెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు రక్తహీనత పరీక్షలు

## సంక్రాంతి తరువాత స్క్రీనింగ్ టెస్ట్‌లు ప్రారంభం
## 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహణ

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పరీక్షలను సంక్రాంతి పండుగ తరువాత నుంచి ప్రారంభించాలని భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్కూళ్లలోని 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించనున్నారు.
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు సంక్షేమ పాఠశాలల్లోని విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో రక్తహీనత పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో రక్తహీనత పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించడానికి జిల్లాస్థాయిలో విద్య, వైద్య, సంక్షేమ శాఖల అధికారులతో ఒక నోడల్ బృందాన్ని ఏర్పాటు చేసి అనంతరం స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహించనున్నారు. జిల్లాలు యూనిట్‌గా తీసుకుని మండలాల వారీగా ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్లు ఏర్పాటు చేయనున్నారు. 7 రోజుల్లో జిల్లాలోని అన్ని బడుల్లో ఉన్న విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేలా టార్గెట్‌ను నిర్దారించారు. ఇందుకు సంబంధించి జిల్లాల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా హిమోగ్లోబిన్ కిట్లను ఆయా జిల్లాల టీకా నిర్వహణ అధికారులకు పంపించారు. హైదరాబాద్‌తోపాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉంటారు కాబట్టి.. ఆయా జిల్లాలకు ఎక్కువ కిట్లను పంపిణీ చేయనున్నారు.. మిగిలిన జిల్లాలకు కొంచెం తక్కువగా కిట్లను పంపించినట్లు తెలిసింది. అయితే విద్యార్థులకు నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్‌లను మూడు అంశాలను రికార్డు చేయాలని అధికారులకు కలెక్టర్లు ఆదేశించారు. ప్రతి విద్యార్థిని పరీక్షించిన అనంతరం ఆ విద్యార్థికి సంబంధించిన రక్తహీనత స్వల్పంగా ఉందా? మధ్యస్థంగా ఉందా? లేకపోతే తీవ్రంగా ఉందా? అనేది నమోదు చేయాలని అధికారులను కలెక్టర్లు ఆదేశించారు. ఇందులో రక్తహీనత తీవ్రంగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి తక్షణమే వైద్య సేవలను అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.



# ఆంక్షలు ఉన్నా జోరుగా కోడి పందాలు పేకాట జూదాలు

**జగ్గయ్యపేట, జనవరి 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో సంక్రాంతి సందర్భంగా ఎన్ని ఆంక్షలు ఉన్నా కోడి పందాలు-పేకాట జూదాలు యధావిధిగా మొదలయ్యాయి. కోర్టులో వేసిన ఫిర్యాదు కారణంగా కోర్టువారి ఆదేశాలతో పందాలు నిరోధిస్తామని ప్రకటించిన పోలీసులు పూర్తిస్థాయిలో ఈశిబిరాలను కట్టడి చేయటంలో విఫలం అవుతు న్నారు. అయితే ఆదివారం భోగి రోజున జగ్గ య్యపేట సర్కిల్ పరిధిలోని జగ్గయ్యపేట, చిల్లకల్లు, వత్సవాయి, పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్లలో రెండు కేసుల వంతున మొత్తం 8 కాక్‌ఫైట్ కేసులు నమోదు చేసినట్లు సిఐ జానకిరామ్ ప్రభాతవార్తకు తెలిపారు. 16 మంది నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుండి 16 కోడిపుంజులను స్వాధీ న పర్చుకున్నట్లు చెప్పారు. చిల్లకల్లు-షేర్‌మ హ్మద్‌పేట- బూదవాడ- జగ్గయ్యపేటల్లో జోరుగా కోడి పందాలు జోరుగా ప్రారంభమయ్యాయి. గ్రామాల శివార్లలో పొలాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి బెట్టింగ్స్ బృందాలు విజృంభించాయి. భారీ బెట్టింగ్స్‌తో కత్తులు కట్టి పందాలు జరిపారు. కత్తివేటుకు నేరకొరుగుతున్న పుంజుల రక్తం శిబిరాల్లోని సందర్శకుల కేరింతలకు దారితీస్తూ పందెంలో గెలిచిన వారి ఆనందోత్సాహాలు, ఓడిన వారి మౌనముద్రలతో వాతావరణమంతా ఉద్వేగభరితంగా మారిపోయింది. ఇదిలా ఉంటే ఒకపక్క కోడి పందాలు జరుగుతుండగా మరోపక్క పేకాటలు, మూడుముక్కల జూదాలు, మద్యం అమ్మకాలతో చట్టం అపహాస్యంపాలైంది. ఒకపక్క పాలకులు, మరోపక్క ఉన్నతాధికారుల ఆదేశాల నడుమ పోలీసులు సత మతమవుతున్న పరిస్థితులు సుస్పష్టం అవుతున్నాయి.

## రాష్ట్రంలో 162 గిరిజన ఆవాసాలకు త్రిఫేజ్ విద్యుత్ నిల్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని 162 గిరిజన ఆవాసాలకు ఇప్పటికీ త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది. ఈ గ్రామాల ప్రజలు పలుమార్లు విద్యుత్ కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ విద్యుత్ శాఖ మాత్రం అటవీ నిబంధనల పేరిట ఆ గ్రామాలకు విద్యుత్ కల్పించకుండా చోద్యం చూస్తోందనే విమర్శలు ఉన్నాయి.
రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలని 162 ఆవాసాలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఉండడంతోనే త్రీ ఫేజ్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం సాధ్యం కావడం లేదని విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.
కాగా ఇటీవల కేంద్రం ఫారెస్ట్ కన్జర్వేషన్ రూల్‌ను సవరించిన కారణంగా అటవీ శాఖ కరెంటు సౌకర్యం కోసం సేకరించే అటవీ భూమికి బదులు నాన్ ఫారెస్ట్ ల్యాండ్‌ను మరో చోట కేటాయించాలని నిబంధన విధించింది.

# రోడ్లపై వాహనాల బారులు

## జాతీయ రహదారులపై ఎడతెగని రద్దీ
## సంక్రాంతి ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్లన్నీ వాహనాలతో నిండిపోతున్నాయి. ఈ పండుగను జరుపు కోవడానికి నగర వాసులు భారీ సంఖ్యలో పల్లె బాట పట్టారు. సొంతూళ్లలో పండుగను జరుపుకోవడానికి వ్యక్తిగత వాహనాలలో పయనమయ్యారు. దీంతో జాతీయ రహదారులపై వాహనాల సంఖ్య పెరిగి గంట ప్రయాణానికి గంటల పాటు ప్రయాణించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో టోల్‌బూత్‌ల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై శుక్ర, శని, ఆదివారాల్లో రికార్డు స్థాయిలో వాహనాలు ప్రయాణించాయి. దీంతో రద్దీ తీవ్రమై వాహనచోదకులతో పాటు ప్రయాణికులు కూడా ఇబ్బంది పడ్డారు. సాధారణంగా హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ నుంచి 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న చౌటుప్పల్‌కు కారులో ప్రయాణానికి కేవలం గంట సమయం మాత్రమే పట్టేది. కాగా, ప్రస్తుతం సంక్రాంతి రద్దీ నేపథ్యంలో నాలుగు గంటల దాకా పడుతోందని వాహనదారులు వాపోతున్నారు. సంక్రాంతి ప్రయాణికుల రద్దీతో పాటు ఈ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి దండుమల్కాపురం వరకు ఆరు వరుసల రహదారి విస్తరణ పనులు జరుగు తుండటం కూడా వాహనదారుల ఇక్కట్లకు కారణమైంది. చౌటుప్పల్ పురపాలిక పరిధిలో మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నెమ్మదిగా ముం దుకు సాగాయి. దీంతో వాహనాలను క్రమబద్ధీక రించడానికి పోలీసులు నానాయాతన పడాల్సి వచ్చింది. ప్రధానంగా చౌటుప్పల్ వద్ద అండర్ పాస్ లేకపోవడం కూడా వాహనదారుల ఇబ్బం దులకు కారణమవుతోంది. ఇదిలా ఉండగా, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి టోల్‌ప్లాజా వద్ద శుక్ర, శని, ఆదివారాల్లో దాదాపు లక్షకు పైగా వాహనాలు ప్రయాణించి ఉండవచ్చని రవాణా శాఖ అధికారులు భావిస్తున్నారు.

## ప్రభుత్వంపై కుట్రలు చేసే పార్టీని ప్రజలే మట్టి కరిపిస్తారు

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కుట్రలు చేసే ఏ పార్టీ అయినా తెలంగాణలో నామ రూపాలు లేకుండా ప్రజలే చేస్తారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి డా.అద్దంకి దయాకర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ బిజెపి ఎంపి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు బిజెపికి, టిఆర్ఎస్‌కు మధ్య ఉన్న మైత్రిని మరోసారి బయటపెట్టిందని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న అనైతిక రాజకీయంపై మాకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ఈ రెండు పార్టీలకు మించిన రాజకీ యం చేయగల శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని, ప్రజలే అన్ని విధాలుగా కాపాడుకుంటారన్నారు. తెలంగాణ ప్రభుత్వంవైపు కన్నెత్తి చూసినా, హాని చేయాలని తలపించినా ప్రజలే సమాధానం చెప్తారన్నారు.



ఆదివారం పెద్దన్నకు పార్థీవ దేహం వద్ద నివాళులు అర్పిస్తు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నేతలు

# సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నేత కామ్రేడ్ పెద్దన్న ఇక లేరు

## ఉద్యమ సూరీడుకి ఘనంగా అంతిమ యాత్ర
## చివరి శ్వాస వరకు పేదలకు అండగా నిలిచిన నేత

**అనంతపురం, జనవరి 14 ప్రభాతవార్త బ్యూరో:** ఎఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు, అనంతపురం జిల్లాలో సుదీర్ఘ కాలం ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ పెద్దన్న (75) ఆదివారం ఉదయం వేకువ జామున 2 గంటలకు గుండె పోటుతో మరణించారు. అనంతపురం నగరంలోని నాల్గవ రోడ్‌లో ఆయన స్వగృహం వద్ద పెద్దన్న పార్థివ దేహానికి పలువురు నేతలు, ఉద్యమకారులు, వివిధ ప్రజా సంఘాల ముఖ్యులు ఘనంగా నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, న్యాయవాదులు ఐదుకల్లు రవీంద్రరామ్ కుమార్, రవి, సిపిఎం జిల్లా నేతలు ఓబులు, రాంభూపాల్, వైసీపీ నాయకులు ఫయాజ్, వీర రామకృష్ణారెడ్డి, సిపిఐ నాయకులు లింగమయ్య, రాజారెడ్డి, నారాయణస్వామి, పలు ప్రజా సంఘాలు, ఉద్యమ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. యువకుడిగా కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి సారథ్యంలో పని చేయడం మొదలెట్టారు. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిగా ప్రజా ఉద్యమం కోసం కృషి చేశారు. అనంతపురం పట్టణంలో ఇండ్లు లేని పేదలకు యువజన కాలనీతో మొదలుకొని స్టాలిన్, రజక నగర్, మండ్ల సుబ్బారెడ్డి (ఎంఎస్) నగర్‌వరకు వేలాది మందికి ఇంటి వసతి కల్పించారు. ఎన్‌జిఓ నాయకునిగా ఉద్యోగుల హక్కుల సాధన కోసం కృషి చేశారు. పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో పంప్ మెకానిక్‌ల రాష్ట్ర సంఘాన్ని, తెలుగు గంగ హెచ్‌ఆర్ వర్కర్స్ యూనియన్‌లకు సారధ్యం వహించారు. ఆయిల్‌ఫెడ్ కార్మికుల, హమాలీలను ఆర్గనైజ్ చేశారు. రజకవృత్తి దారుల సంఘాలకు బాసటగా నిలిచారు. కోఆపరేటివ్ సొసైటీ నడుపుతున్నారు. గత 2 సంవత్సరాలు నుంచి గుండె సంబంధించిన ఆరోగ్య సమస్యలతో దూర ప్రయాణాలు చేయలేకపోయినప్పటికీ అనంతపురంలోని ప్రజా కార్యకలాపాలలో చివరి క్షణం వరకు పాల్గొన్నారు. కాగా కామ్రేడ్ సి.పెద్దన్న పార్థివ దేహానికి ఘనంగా అంతిమ యాత్ర నిర్వహించి రజకనగర్ పార్క్ స్థలంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

# అన్నదాతలను ముంచిన నకిలీ వరి విత్తనాలు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** అన్నదాతలను నకిలీ వ్రితనాలు నట్టేట ముంచుతున్నాయి. తెలంగాణలో కోతలు కోసే సమయం వచ్చినా వివిధ జిల్లాల్లో వరి చేలల్లో సగం పంట మాత్రమే కాపునకు వస్తుండటం రైతుల కంట నీరు తెప్పిస్తోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 1224 రకానికి చెందిన వరి విత్తనాలను కొందరు రైతులు కొనుగోలు చేశారు. మంగళ సీడ్ 1224 రకంలో నకిలీ సీడ్‌లో లాట్ నెంబరు 7796, 7792/3ని కొనుగోలు చేశారు. 150 రోజుల కాలం కలిగిన ఈ విత్తనాలు ఇప్పటికే కోతకు రావాల్సి ఉంది. కానీ చేలల్లో సగం పంట కోతకు రాగా, మరి కొంత ఇప్పుడే పిలకలు వేస్తుండటం గమనార్హం. దీంతో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయినట్లు పలువురు వాపోతున్నారు. వరి చేలుకు పెట్టి పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు కన్నీటి పర్యాతమవుతున్నారు. ఎకరానికి దాదాపు 30 వేల రూపాయలు నష్టపోయినట్లు రైతులు చెబుతున్నారు. ఈ విధంగానే వరంగల్ జిల్లా నర్సంపేట్ నియోజకవర్గంలోని చెన్నారావుపేట్ మండలంలోని కొందరు రైతులు పెద్ద మొత్తంలో 1224 వరి విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేశారు. అయితే పొలాల్లో ఇంత వరకూ పంట చేతికి రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగు చేసిన చేలో సగం కంకులు వేయడంతో తాము నకిలీ విత్తనాలు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. దీనిపై సంబంధిత రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# అన్ని విధాలా అండగా ఉంటా..

## మల్లేశ్ కుటుంబానికి మాజీమంత్రి కెటిఆర్ పరామర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** బిఆర్ఎస్ కార్యకర్త మల్లేశ్ కుటుంబాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం పరామర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లిలో మల్లేశ్ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కెటిఆర్ మల్లేశ్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా మల్లేశ్ చిత్రపటానికి పూలమాల వేసి కెటిఆర్ నివాళులర్పించారు. మల్లేశ్ కుటుంబానికి కెటిఆర్ మనోధైర్యం కల్పించారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మల్లేశ్ కుటుంబానికి పార్టీ తరఫున రూ.5లక్షల సాయాన్ని అందజేశారు.

# సంక్రాంతికి రికార్డు స్థాయిలో టిఎస్ ఆర్టీసి బస్సులు

## శనివారం ఒక్కరోజే 52.78 లక్షల మంది గమ్యస్థానాలకు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతికి టిఎస్‌ఆర్టీసి బస్సులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క శనివారమే రికార్డు స్థాయిలో 1861 బస్సులను సంస్థ వివిధ ప్రాంతాలకు నడిపింది. అందులో 1127 సిటీ బస్సులు కాగా, మిగతా బస్సులను ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న కరీనంగర్, వరంగల్, విజయవాడ, ఖమ్మం తదితర రూట్లలో తిప్పడం జరిగింది. సంక్రాంతి సందర్భంగా 4484 ప్రత్యేక బస్సులను నడపాలని సంస్థ ప్లాన్ చేయగా, ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉండటంతో ఈనెల 11, 12, 13 తేదీల్లోనే 4400 ప్రత్యేక బస్సులను నడిపింది.
దీంతో శనివారం వరకు మొత్తంగా 6261 ప్రత్యేక బస్సులను నడపడం జరిగింది. ఆదివారం కూడా 652 ప్రత్యేక బస్సులను ప్లాన్ చేయగా, మధ్యాహ్నం వరకు 450 బస్సులను సంస్థ తిప్పింది. కాగా, శనివారం ఒక్కరోజే 52.78 లక్షల మంది ప్రయాణికులను సంస్థ సిబ్బంది సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చగా అందులో సగం మంది మహిళా ప్రయాణికులే ఉన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో సంక్రాంతికి ఎలాంటి ఘటనలు జరురగకుండా ప్రశాంతంగా ప్రయాణికులను సొంతూళ్లకు సంస్థ చేర్చింది. తొలిసారిగా బస్‌భవన్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను ప్రయాణికులకు అందుబాటులో ఉంచింది. సంక్రాంతికి ప్రశాంతంగా ప్రజలను సొంతూళ్లకు చేర్చడంలో పాలుపంచుకుంటున్న టీఎస్‌ఆర్టీసీ సిబ్బంది, అధికారులు ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారనీ భవిష్యత్తులోనూ ఇదే తరహా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తారని ఈ సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేవుడిని రాజకీయాలకు వాడుకోవడం సరికాదు

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం



**వేములవాడ, ప్రభాతవార్త:** దేవుడు అందరివాడని.. రాజకీయాలకు వాడుకోవడం సరికాదని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భోగి పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా వేములవాడకు చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం కోసం ఆలయంలోకి చేరుకున్న మంత్రికి అర్చకులు, ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడి రైతులు బాగుండాలని స్వామివారిని వేడుకున్నానని అన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడంపై మండిపడ్డారు. హిందూ సంస్కృతి ఉన్న ప్రతీ ఒక్కరూ దేవుళ్లను గౌరవిస్తారని, బిజెపి మాత్రం దేవుడు తమ సొంతం అన్నట్లుగా వ్యవహారిస్తోందని అన్నారు. దేశంలో ఆరు శాస్త్రాలు, 18 పురాణాలు, 12 ద్వాదశ, 12 జ్యోతిర్లింగాలు, 4వేదాలు, నలుగురు జగద్గురులు ఉన్నటువంటి దేశంలో వాళ్ల చేతుల మీదుగా రామాలయం ప్రారంభం చేయాల్సి ఉండగా, ప్రధానమంత్రి చేయడం బాధాకరమని అన్నారు. పవిత్ర భారత దేశంలో దేవుళ్లను రాజకీయాలకు వాడుకుంటున్నారని ప్రశ్నిస్తే కాంగ్రెస్ హిందువులకు వ్యతిరేకమంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యాకోర్సులు చదివే విద్యార్థుల పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలి

## మంత్రి పొన్నంతో ఆర్.కృష్ణయ్య భేటీ

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 14, ప్రభాతవార్త:** వృత్తి విద్యా ఇంజనీరింగ్, మెడిసిన్, పిజి, డిగ్రీ తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వమే పూర్తి ఫీజుల రీయంబర్స్‌మెంట్ చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అందజేసి ఆర్.కృష్ణయ్య చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నంతో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు 2008లో పూర్తి ఫీజులు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని చేపట్టారని, కాగా 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు సగం గోంతు కోస్తూ ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాన్ని చేపట్టిందని దీన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వందలాది ఉద్యమాలు చేపట్టినా పట్టించుకోలేదని ఆరోపించారు. కనీసం ఇప్పుడైన కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లను అమోదించి విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం చేయాలని ఆయన మంత్రిని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, ఇతర డిమాండ్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# దుర్గమ్మ సన్నిధిలో భోగి సంబరాలు



భోగి సంబరాల్లో ఆలయ అధికారులు, బోర్డు సభ్యులు, వైదిక కమిటీ

**ఇంద్రకీలాద్రి, జనవరి 14, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో సంక్రాంతి సంబరాల్లో భోగి సందర్భంగా ఉదయం ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, పాలక మండలి సభ్యులు మరియు వైదిక కమిటీ సభ్యులు, ఆలయ ఇంజనీర్లు, ఆలయ ఈవో మరియు సహాయక ఈవో, పర్యవేక్షలు మరియు ఇతర సిబ్బంది మహా మండపం ఏడవ అంతస్తులో పెద్ద రాజగోపురం ఎదురుగా ఏర్పాటుచేసిన బొమ్మల కొలువు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి, బొమ్మల కొలువు ప్రారంభించారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు బొమ్మల కొలువు వివిధ వర్ణముల ముగ్గులు, అయోధ్య రామమందిరం ముగ్గు, ఎద్దుల బండి, కోడిపుంజులు, రైతు, నాగలి, గుడిసె, రోకలి, చెరుకు గడలి ముగ్గు తదితరాలతో పండుగ సంబరాల్లో భక్తులు కూడా విశేషముగా పాలుపంచుకున్నారు. సాయంత్రం 5 గంటలకు పెద్ద రాజగోపురం ఎదురుగా ఉన్న స్థలంలో చిన్న పిల్లలకు బోగిపళ్లు పోశారు. డా.కప్పగంతు రామకృష్ణ ప్రవచనం చేయగా, అనంతరం ఆయనకు ఆలయ ఈవో కె.ఎస్ రామారావు అమ్మవారి చిత్రపటం అందచేశారు.
**గోదాదేవి కల్యాణం :** ఇంద్రకీలాద్రి దిగువ భాగం రైల్వేస్టేషన్ సమీపంలో పూర్ణానందం పేటలో శ్రీకోదండ రామ శ్రీ ఆంజనేయస్వామివార్ల దేవస్థానంలో ఆదివారం సంక్రాంతి పండుగ సంబరాల్లో బోగి పండుగ రోజున ఆలయార్చకులు రాఘవ గోపి, అగ్నిహోత్రం నారాయణాచార్యులు, షణ్ముఖశర్మ, వెంకటరమణ శర్మల ఆధ్వర్యంలో గోదాదేవి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మరియు ప్లానింగ్ కమీషన్ చైర్మన్ మల్లాది విష్ణు పాల్గొని కళ్యాణ మూర్తులకు వస్త్రప్రదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాలుపంచుకున్నారు.

## సిద్దిపేట జిల్లా రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా

# రంగనాయక సాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలి

### ఫోన్‌లో మంత్రి ఉత్తమ్‌ను కోరిన మాజీ మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా రైతుల ప్రయోజనాల కోసం రంగనాయక సాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అదివారం ఫోన్‌లో కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిడ్ మానేరు, అనంతగిరి రిజర్వాయర్‌ల నుంచి 1.50 టిఎంసిల నీటిని పంప్ చేయాలని కోరారు. సిద్దిపేట రైతాంగం యా సం గి పంటకు సాగునీరు లేక అందోళన చెందుతు న్నారని వెంటనే రంగ నాయకసాగర్‌లోకి నీటిని విడుదల చేయాలని కోరా రు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రిని కలిసి రంగనాయక సాగర్ లోకి నీటిని విడుదల చేయాలని లేఖ ఇవ్వడం జరిగిందన్నారు. 45 నుంచి 55 వేల ఎకరాల పంట దిగుబడి పెరిగి సాగునీరు లేక రైతాంగం ఆందోళన ఉన్న విషయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఫోన్‌లో వివరించారు. గత మూడు యేండ్ల నుంచి జిల్లాలోని సాగు భూములకు రంగ నాయకసాగర్ ద్వారా సాగునీరు అందజేయడం జరిగిందని దీంతో పంట దిగుబడి పెరిగి రైతులు సంతోషం నిండిందన్నారు. ఈ యేడు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో యాసంగి పంటకు సరిపోయే నీరు రిజర్వాయర్‌లో లేక రైతులు అందోళన చెందు తున్నారని వివరించారు. యాసంగికి నీరు అందించాలంటే 3 టిఎంసిల నీరు ఉండాలని కానీ ప్రస్తుతం రంగనాయకసాగర్ రిజర్వాయర్‌లో 1.50 టిఎంసి మాత్రమే ఉందన్నారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని నీటి లభ్యత ఉన్న మిడ్ మానేరు నుంచి లేదా అనంతగిరి రిజర్వాయర్ నుంచి వెంటనే 1.50 టిఎంసిల నీటిని రంగనాయకసాగర్‌లో పంపింగ్ చేయాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఇరిగేషన్ అధికారులతో చర్చించి నీటి పంపింగ్‌కు అదేశాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు మాజీమంత్రి హరీశ్‌రావు తెలిపారు.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# విద్య, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి కృషి

## ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ సెక్రటరీ జనరల్ సదానందంగౌడ్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 30 యేళ్లకుపైగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న తాను విద్యా, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య(ఏఐఎస్‌టీఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జి సదానందంగౌడ్ తెలిపారు. సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశాలు కర్నూల్‌లో జరగగా.. ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా కొనసాగుతున్న సదానందంగౌడ్‌ను సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలపై విస్తృతంగా చర్చించి అనేక ఉద్యమాలతోపాటు ప్రభుత్వాలకు సలహా సూచనలు ఇస్తుందని సదానందం తెలిపారు. కాలానుగుణంగా విద్యలో, బోధనలో, తరగతి గదుల మౌలిక సదుపాయాలు తదితర అంశాల మీద విస్తృతంగా పరిశోధనచేసి ఆ పత్రాలను సమాజం, ప్రభుత్వాల ముందు ఉంచుతుందన్నారు. నిరంతరం అధ్యయనశీలిగా క్షేత్రస్థాయిలో సమస్యలను సదానందం గౌడ్ స్వయంగా పరిశీలించడం, ఉపాధ్యాయులతో సత్సంబంధాలను కలిగి ఉన్నారని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి తెలిపారు. ఇది ఎస్‌టీయూ టీఎస్‌కి లభించిన గౌరవమని అభివర్ణించారు. సంఘం రాష్ట్ర కార్యవర్గం ఆయనకు శుభాకాంక్షలు తెలిపిందన్నారు.

# రైతన్నల కలల పంట సంక్రాంతి



సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా, సరదాలు తెచ్చిందే తుమ్మెదా, కొత్త ధాన్యాలతో కోడిపందాలతో ఊరే ఉప్పొంగుతుండే ఇంటింట పేరంటం ఊరంతా ఉల్లాసం అన్నారు ఓ సినీ మహాకవిగారు. అవును నిజమేకదండీ కొత్త ధాన్యాల రాకతో రైతన్నల కళ్ళల్లో ఆనందాలు వెల్లివిరుస్తూంటే ఊరు, వాడ అంతటా ఉల్లాసంగా, ఉత్సాహంగా తుమ్మెదల విన్యాసాలు చేస్తు కొత్త అల్లుళ్ళ రాకతో అందరు ఆనందోత్సాహాలతో అంబరాన్నంటే సంబరాలు చేసుకుంటారు. అలాగే రైతులు తమ యిళ్ళ ముంగిట కిచీటల్లా కనబడే ఒడ్లు, కంకుల కొప్పలు వ్రేలాడదిస్తారు. పిట్టలు, పిచ్చుకలు కిలకిలా రావములతో సందడి చేసుకుంటూ ఎక్కువ సంఖ్యలో వాలేటప్పటికి ఆ యిల్లు పిట్టలు వాలిన చెట్టైపోతుంది. ఇలా ప్రతి యింట సందడి సందడిగా పండుగ వాతావరణం మొదలవుతుంది.

సంక్రాంతి అంటే నూతన క్రాంతి అని అర్థం. మనకి 12 రాశులు వున్నాయి. ఆ పన్నెండు రాశులలో సూర్యుడు ప్రవేశించే క్రమంలో మనకు 12 సంక్రాంతులువస్తాయి. సూర్య సంక్రమణ జరిగిటప్పుడు సూర్యుడు ఏ రాశిలో వుండే ఆ సంక్రాంతి వస్తుంది. సౌర్యమాన క్యాలెండరు ప్రకారం ప్రతినెల ఒక సంక్రాంతి ప్రారంభమవుతుంది. అలాగే సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకరసంక్రమణం అంటారు. దీనినే సంక్రాంతి అని కూడ అంటారు. జయశింహ అనే పండితుడు కల్పద్రుమం అనే గ్రంథంలో సంక్రాంతిని ఇలా నిర్వచించారు. **తత్రమేషాదిఘ ద్వారఃరాశి సంక్రమణ ప్రవేశః సంక్రాంతిః** మేషం మొదలైన పన్నెండు రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాశినుండి తరువాతి రాశిలోకి ప్రవేశించడమే సంక్రాంతి. సూర్యభగవానుడి రథయాత్రలో నాలుగు ప్రధాన ఘట్టాలు వుంటాయి. అవి మేష, తుల, గటక, మకర సంక్రమణాలు వీటన్నింటిలో మకరసంక్రమణం సంక్రాంతి పండుగగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

మనకి మార్గశిరం పూర్తయి పుష్య మాసంరాగానే ఉత్తరాయణ పుణ్యకాలం మెదలవుతుంది. భూమి సూర్యుని చుట్టూ పరిభ్రమించే క్రమంలో తనచుట్టూ తాను కూడ తీరుగుతుంది. అందుకే సూర్యుడు ఆరునెలలు ఉత్తరం వైపు, ఆరు నెలలు దక్షిణంవైపు కనిపిస్తాడు. ఇలా ఉత్తరంవైపు కనిపించేకాలమే ఉత్తరాయణ పుణ్యకాలం, ఈ రోజు కోసమే భీష్ముడు ఎదురుచూసి ఉత్తరాయణ పుణ్య ఘడియల్లో అంటే సంక్రాంతి పర్వదినాన పరమపదించారు. దీనిని బట్టి మనం సంక్రాంతి అంటే ఎంతో పవిత్రమైనదిగా భావించాలి. అలాగే సూర్యునికి కూడ ఎంతో ప్రీతికరమైన పండుగ. సంక్రాంతిని మూడు రోజుల పండుగగా ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటాము. మొదటిరోజుని భోగి అని, రెండవరోజుని మకర సంక్రాంతి అని మూడవ రోజుని కనుమ పండుగ అని అంటారు. మొదటిరోజు భోగి పండుగను భోగిమంటలు వేయ్యడంతో మొదలుపెట్టి గజగజావణింకించే చలినికూడ లెక్కచెయ్యకుండా పిల్ల పెద్ద అంత కలిసి యింట్లో పనికిరాని వస్తువులు, విరిచేసిన చెట్ల కొమ్మలు, అన్నింటిని భోగిమంటల్లో వేసి చలిని పారద్రోలుతు బోగిమంటల్లో నుంచి వచ్చేవేడిని ఆస్వాదిస్తూ పిల్లలంతా కేరింతలు కొడుతుంటారు. ఆపై ఆ మంటల్లోనే ఇంకాసిన్ని చెట్టు కొమ్మలు వేసి నీళ్ళు కాచరుకొని అందరు తల స్నానం చేసి తీపి పదార్థం ఆరగిస్తారు. పూజా కార్యక్రమలు ముగించుకొని సాయంత్రం పూట బొమ్మలకొలువు ఏర్పాటుచేసిరంగురంగుల బొమ్మలతో అలంకరిస్తారు. చిన్నారులకు భోగిపళ్ళు పోస్తారు.వీటినే రేగుపళ్ళు అంటారు. సూర్యుని రూపం, రంగు కలిగిన ఈ రేనేడుపళ్ళలో పసుపు, పూలు, అక్షింతలు, చిల్లరనాణాలుకలిపి పిల్లల తలపై పోస్తారు. దాంతో సూర్య భగవానుడి ఆశిస్సులు, ఆ కిరణాలు చిన్నారులనుతాకి అనారోగ్యపీడలు తొలగి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే ఆశయంతో పెద్దలు ఈ సంప్రదాయాల్ని మనమంతా ఆచరించేనలా మనకి అందించారు. రెండవ రోజు పండగ మకర సంక్రాంతి ఇది ప్రతి సంవత్సరం జనవరి 14 లేదా 15వ తేదీల్లో వస్తుంది. దీనినే పొంగల్ అని కూడా అంటారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినటువంటి పుణ్యకాలం మకరసంక్రాంతియై అందరికి అన్ని రకాలుగా పరమాత్ముని అనుగ్రహప్రసరణం విస్తుతంగా ప్రసరించే శుభదినం. ఈ రోజున ముఖ్యంగా పితృదేవతలకు తర్పణాలు వదులుతారు. మిగిలిన సంక్రమణాల కు యివ్వకపోయినా ఈ మకర సంక్రాంతి రోజున పితృదేవతలను ఆహ్వానించ పితృతర్పాణాలను యిస్తారు. ఆపై అందరు అరిసెలు, గారెలు, మిగితా వంటలతో పాటు పొంగలి చేసి దేవునికి నివేదన చేసివిందుభోజనం చేస్తారు. ఈ రోజున మనం చూసె మరో అద్భుతమైన దృశ్యం గంగిరెద్దుల విన్యాసాలు. గంగిరెద్దుల యజమానులు వాటిని సర్వాంగ సుందరంగా ఆలంకరించి యింటింటికి తిప్పుతు డోలు, సన్నాయివాయిస్తూ వాటితో రకరకాల నృత్య విన్యాసాలు చేయస్తూ వాడావాడలా సందడి చేస్తూ అందర్ని అలరిస్తాయి. అయ్యవారికి దణ్ణంపెట్టు, అమ్మగారికి దణ్ణం పెట్టు అంటూ వాటి యజమానులు అంటుంటే మనం వాటి యజ మానులకిచ్చే కానుకలనూ చూచి తలలు ఊపుతూ కృతజ్ఞ తలు తెలుపుతున్నట్లుగా మోకాళ్ల మీద వంగి మనల్ని ఆశీర్వదిస్తాయి. ఇంకా 'హరిలోరంగ హరి'అంటూ రంగు రంగుల పట్టువస్త్రాలు ధరించి శిరస్సు నుంచి నాశికదాకా తిరుమని పట్టెలతో గజ్జెల గలగలలతో చిందులవేస్తూ తలపై ఓ రాగి అక్షయ పాత్రని పెట్టుకొని హరిదాసులు ధనుర్మాసం ప్రారంభం నుంచి ఈ మకర సంక్రాంతి వరకు ఇంటింటి తిరుగుతూ మనం యిచ్చె కానుకలు, బియ్యం స్వీకరించి మనల్ని ఆశీర్వదించి వెడతారు. ఇలా హరిదాసులతో ఊరు,వాడ సందడే సందడి.





ఇక మూడవరాజైన కనుమ పండుగని రైతన్నలు తమకి పంటలు చేతికి వచ్చిన శుభ సందర్భంగా మిన్నంటే సంబరాలు. చేసుకుంటారు. అన్నార్తుల ఆకలి బాధలను తీర్చినవారికి తిరిగి ప్రత్యుపకారం చేయడం మన సంస్కృతిలో ఓ విశిష్ట కృతజ్ఞాతా లక్షణం. దీనికి ప్రతీకగా ఈ కనుమ పండుగని జరుపుకుంటాము. భూమిని తున్నడంలో మనకి సహకరిస్తున్నటువంటి ఎద్దు దాని మెడ మీద కాడితో పండిన పంటను బండిలో యింటికి తీసుకురావడమే కాకుండా నాగలి మెసా భుమి దున్నడానికి రైతన్నకు ఎంతో సహకిరించిన ఎద్దును ఈ కనుమ రోజున ఆందంగా అలంకరించి ఆభరణాలను ధరింపజేసి వాటికి పసుపు, కుంకుమలు పూలతో అలంకరించి వాటికి ఘనంగా పూజలు చేసి పాయసం లేదా పొంగలిని వాటికి ప్రసాదంగా పెడతారు. అలాగే మనకి పాలిచ్చే ఆవులను కూడ కొలుస్తారు. ఇహ మహిళామణుల రంగురంగు రంగవల్లులతో గొబ్బెమ్మలతో



ఈ నెల రోజులు కల కలడించిన వాకిళ్ళల్లో ఈ కనుమ రోజున రథం ముగ్గువేస్తారు. ఈ ముగ్గు వెయ్యడంలోని అంతర్యం మూడురోజులు ఘనంగా చేసుకున్న పండుగ అందర్ని ఘనంగా సాగనంపేందుకు ఉద్భవించింది ఈ రథం ముగ్గు. అలాగే కనుమరోజున కాకి అయినా కదలదని సామెత. అందుకని ఆ రోజు ఎవరు ప్రయాణాలు చెయ్యరు. ఇక పిల్లలు పతాకిలను ఎగువేస్తూ ఎంతో సంతోషంతో గడుపుతారు. ఇలా ఈ సంక్రాంతి పండగను మనం మన నాగరికథను సంస్కృతిని, సంప్రదాయాలను పరిఢవిల్లింపజేస్తూ చేసుకొనే ఈ సంక్రాంతి పండగ అందరికి శుభాలను కలుగజేయాలని కోరుకుంటూ మిత్రులందరికి సంక్రాంతి శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**



# 30వ పాశురం

**వంగక్కడల్ కడైంద మాదవనై క్కేశవనై**
**తింగళ్ తిరుముగత్తు చ్చేయిళై యార్ శెన్దిరైంజి,**
**అంగప్పఱైకొండవాత్తై: యణిపుదువై**
**ప్పైంగమల తణ్డైరియల్ పట్టర్‌పిరాన్ కోదై శొన్న**
**శంగ త్తమిళ్ మాలై ముప్పదుం తప్పామే,**

## తిరుప్పావై



**ఇంగు ఇప్పరిశురైప్పార్ ఈరిరండు మాల్వరైత్తోళ్,**
**శెంగణ్ తిరుముగత్తు చ్చెల్వత్తిరుమాలాల్,**
**ఎంగుం తిరువరుళ్ పెత్తు ఇన్బురువ**
**రెంపావాయ్**

**భావం:** పాలసముద్రమును మథించగా వచ్చిన లక్ష్మీదేవిని పొందిన మాధవుడు, బ్రహ్మరుద్రాదులను నియమించినవాడు, చంద్రుని పోలిన ముఖముగలవాడు, అందమైన ఆభరణములు ధరించి గోపికలచే స్తుతించబడినవాడు అయిన కృష్ణుణ్ణి 'పర'యను సాధనమును లోకుల కొరకు, తమకు భగవత్ దాస్యము గోపికలు కోరుతున్నారు. శ్రీవిల్లి పుత్తూరులో కల విష్ణుచిత్తుడి కుమార్తె అయిన గోదా తామర పూలతో తయారైన పూలమాలలు ధరించి గోపికలను సమూహములుగా అనుభవించిన ద్రవిడభాషలో వ్రాసిన ముప్పది పాశురములు క్రమము తప్పకుండ పాడిన నాలుగు భుజములు గలవాడు ఎర్రనైన వాత్సల్యపూర్వకమగు నేత్రములు కలవాడు ఐశ్వర్యముచే పూర్ణుడుఅయిన శ్రీవల్లభుడగు నారాయణుడు మనపై కరణజూపును ఆనందము నిచ్చును.

**ఫలం:** 'శ్రీమపతికటాక్షం'

# సంతోషానికి ఒత్తిడి శత్రువు..

దంపతుల మధ్య స్నేహం, గౌరవం, ఒకరిపై మరొకరికి ప్రేమ ఉంటేనే సంపూర్ణ సంతోషం. బిజీ జీవితాల్లో ఎదురవుతోన్న ఒత్తిళ్లు వీటిపై ప్రభావం చూపుతాయి. అందుకే ఇద్దరూ కలిసి పరిష్కారం దిశగా కృషి చేస్తే.. ఒత్తిడి దూదిపింజలా దూరమవుతుంది. లేదంటే అది భార్యాభర్తల మధ్య సంతోషానికి శత్రువుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

దైనందిన జీవితంలో ఉద్యోగం, కుటుంబ బాధ్యతల ఒత్తిడి దంపతులిద్దరిపైనా ఉంటుంది. దీన్నుంచి తప్పించుకోవాలంటే జీవనశైలిలో మార్పులు తప్పనిసరి. ఆహారం, వ్యాయామం, నిద్ర సరిగా ఉండేలా చూసుకోవాలి. అప్పుడే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండగలం. ఎన్ని బరువు



బాధ్యతలున్నా.. భార్యాభర్తలు తమకంటూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. సమస్య వచ్చినప్పుడు తప్పు ఎదుటివారిదే అని నిరూపించడానికి ప్రయత్నించకుండా, పరిష్కారం దిశగా ప్రయత్నించాలి. అప్పుడే ఒకరిపై మరొకరికి పూర్తి భరోసా ఏర్పడుతుంది. ప్రేమ మరింత పెరుగుతుంది.

**ఆకర్షణ ఉండేలా...** భార్యాభర్తల మధ్య ప్రేమ, స్నేహంతోపాటు ఆకర్షణ కూడా ఉండాలి. వివాహమైన కొత్తలో జీవిత భాగస్వామిపై ఉండే ఆకర్షణ తగ్గకుండా చూసుకునే బాధ్యత ఇరువురిపైనా ఉంది. ఒకరి అభిప్రాయాలకు మరొకరు విలువ, గౌరవం ఇవ్వాలి. అప్పుడే మానసికంగానూ ఒకరికొకరు దగ్గరవగలరు. ఎక్కువగా ఆలోచించడం. బయటి సమస్యలనూ ఇంటికి తేవడం చేయొద్దు. ఆ ఒత్తిడి వల్ల విడుదలయ్యే కార్టిసాల్ హార్మోను ప్రభావం సెక్స్ హార్మోన్ల పై పడి దాంపత్య జీవనంపై ఆసక్తి తగ్గుతుంది. దంపతులిద్దరూ కలిసి అరగంట ధ్యానం, వ్యాయావం చేయండి. ఇది ఇరువురినీ దగ్గర చేయటమే కాదు ఒత్తిడినీ తరిమేస్తుంది. కలిసి అందమైన, ఆహ్లాదకరమైన ప్రదేశాలకు వెళుతూ ఉంటే మనసూ తేలిక పడుతుంది. ఇద్దరి మధ్య దాంపత్య బంధం బలపడుతుంది.

## పుష్యలక్ష్మి

గోమయంబుతో గొబ్బెమ్మలు
శోభాయమానమై కొలువుదీరే
ముంగిల్లందు రంగవల్లులు
భోగ భాగ్యాలనిచ్చే భవ్య భోగి !
పుడమినందు పాడిపంటలు పొంగిపొరలే
దండిగా ధాన్యపు రాశుల రైతు లోగిళ్లకు తరలే
వచ్చేను క్రాంతి తెచ్చేను కాంతి
స్వాగతంబు పలికే సంక్రాంతి !
పసుపు కుంకుమలద్ది పశువుల పూజించి
పొలి చెలకల్లో పొంగళ్ళు జల్లి
మన్ను మిన్నులకు ప్రణమిల్లి
కాచు మమ్మేలు కనుమగారి !!!

**- బోనగిరి పొందురంగ**

## ముత్యాల ముగ్గు

**24 చుక్కలు**
**6 వరుసలు**
**ఇటు అటు వదీలి**
**3 వరకు**
**(రథం ఆకారంలో పెట్టుకోవాలి )**








**ఎన్.శాంతి నర్సా**
**సరూర్‌నగర్**
**హైద్రాబాద్**



**- పుల్లమరాజు పద్మ**
**సీతారాంబాగ్**
**హైద్రాబాద్**


**30 చుక్కలు**
**9 వరుసలు**
**ఇటు అలూ 7 వదలి**
**7 వరుసలు**



**18 చుక్కలు**
**6 వరుసలు**
**6 వరకు**



**టి.యమ్.**
**దమయంతి**
**సనత్‌నగర్**





**- సి. రాజ్యలక్ష్మి**
**హైద్రాబాద్**

**18 చుక్కలు**
**2 వరుసలు**
**2 వరకు**
**సరి చుక్కలు**




# టి20ల్లో కెప్టెన్ రోహిత్ రికార్డ్!

**ఇండోర్:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ టి20 క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా గుర్తింపుసాధించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో ఇండోర్‌వేదికగా జరుగుతున్న రెండో టి20లో హిట్‌మ్యాన్ ఈ ఫీట్‌సాధించాడు. 2007లో భారత్ తరపున అంతర్జాతీయ టి20లల్లోకి అరంగేట్రంచేసిన హిట్‌మ్యాన్ తాజా మ్యాచ్‌తో 150 టి20 మ్యాచ్‌ల మైలురాయిని అందుకున్నాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక మ్యాచ్‌లు ఆడినప్లేయర్లలో రోహిత్‌శర్మ తర్వాత ఐర్లాండ్‌ప్లేయర్ స్టిర్లింగ్ ఉన్నాడు. ఇప్పటివరకూ స్టిర్లింగ్ 134 మ్యాచ్‌లు ఆడగా మరోఐర్లాండ్ ప్లేయర్ డాకర్లల్ 128 మ్యాచ్‌లు పాకిస్థాన్ బ్యాటర్ షోయబ్ మాలిక్ 124, న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్తిల్ 122 తర్వాత స్థానాల్లో ఉన్నారు. 2010లోనే అంతర్జాతీయ టి20ల్లోకి అరంగేట్రంచేసిన కోహ్లీ ఇప్పటివరకూ 116 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్‌శర్మ 44 పరుగులుచేస్తే టి20ల్లో అత్యధిక పరుగులుసాధించిన టీమిండియా కెప్టెన్‌గా రికార్డుసాధిస్తాడు. మరో 147పరుగులుచేస్తే టి20ల్లో నాలుగువేల పరుగులు మార్క్‌ను అందుకున్న రెండో భారత ప్లేయర్‌గా నిలిచాడు. ఇప్పటివరకూ కోహ్లీ మాత్రమే ఈ ఘనత సాధించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తోజరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్‌చేస్తే టి20ల్లో విజయవంతమైన కెప్టెన్‌గా రోహిత్ రికార్డు సాధిస్తాడు.

# క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ఆరోన్‌ఫించ్



**సిడ్నీ:** ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ తన కెరీర్‌లో చివరి బిగ్‌బాష్ లీగ్ మ్యాచ్ ముగించాడు. 2022లతో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ఆరోన్‌ఫించ్ తాజాగా క్రికెట్ ఆటకే వీడ్కోలు చెప్పాడు. బిగ్‌బాష్ లీగ్ ప్రారంభం అయినప్పటినుంచి గత 13 సీజన్లుగా మెల్‌బోర్న్ రెనెగేడ్స్ జట్టుకు ఆడాడు. ముందురోజు మెల్‌బోర్న్ రెనెగేడ్స్, మెల్‌బోర్న్ స్టార్స్ జటమల్ధ్య జరిగిన మ్యాచ్ పించ్‌కెరీర్‌లో చివరిమ్యాచ్.దీనితో రెనెగేడ్స్ యాజమాన్యం పించ్‌కు ఘన వీడ్కోలు పలికింది. పించ్ తన ప్రొఫెషనల్‌క్రికెట్‌కు వీడ్కోలు పలికితే మేనేజ్‌మెంట్ ఆతడి జెర్సీకి కూడా రిటైర్మెంట్‌ప్రకటించింది. ఇక ఫించ్ ధరించే ఐదోన ఎంబరు జెర్సీని గ్యాలరీలో ప్రదర్శిస్తామని వెల్లడించింది. బిగ్‌బాష్ లీగ్ చరిత్రలో ఒక ఆటగాడిజెర్సీని మరెవ్వరికీ కేటాయించకపోవడం అనేది ఇదే తొలిసారి. ఫించ్ చివరిమ్యాచ్ సందర్భంగా మెల్‌బోర్న్‌లోని డాక్‌ల్యాండ్స్ స్టేడియాన్ని జెర్సీ రంగు అయిన ఎరుపురంగులోకి మార్చేసింది. చివరిసారిగా ఎంట్రీ సందర్భంగా గ్రౌండ్‌లో విస్తృత ఏర్పాట్లుచేసింది. అయితే తన చివరిమ్యాచ్‌లో ఫించ్ డకౌట్ అయ్యాడు. మూడు బంతులు ఆడి ఒక్క పరుగు చేయకుండానే పెవిలియన్ చేరాడు. మ్యాచ్ తర్వాత ఫిచ్ భావోద్వేగానికి లోనయ్యాడు. కొత్తతరం క్రికెటర్లకు అవకాశాలు ఇవ్వాల్సిన టైమ్ వచినచందని, మెల్‌బోర్న్ రెనెగేడ్స్ జట్టుభద్రమైన చేతుల్లో ఉందని అన్నాడు.

# ఫైనల్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి

**కౌలాలంపూర్:** మలేసియా ఓపెన్ 2024 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకీరరెడ్డి, చిరాగ్‌శెట్టిల పోరాటం ఫైనల్‌లో ముగిసింది. అనుకోని తప్పిదాలతో ఫైనల్‌మ్యాచ్‌లో ఓడిన భారత ద్వయం తృటిలో టైటిల్ వదిలేసుకుని రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచినచంది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో భారత ద్వయం 21-9, 18-21, 17-21 తేడాతో చైనాజ ఓడీ లింగ్‌వు కెంగ్ వాంగ్‌చాంగ్ చేతిలో ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌లో తొలిసెట్‌ను గెలుచుకుని జోరుచూపించిన భారత ద్వయం అనూహ్యంగా చివరిరెండుసెట్లలో ఓటమి పాలయింది.



తొలిసెట్‌లోనే భారత ద్వయం ఆధిపత్యం చెలాయించింది. సూపర్‌గేమ్ ప్లాన్‌తోవచ్చిన సాత్విక్ చిరాగ్‌చైనా జోడీ బలహీనతలపై దెబ్బకొడుతూ పాయింట్లు సాధించారు. పదేపదే ప్రత్యర్థి శరీరాలపై దాడిచేసిన భారత జోడీ వారు తప్పిదాలుచేసేలా ఒత్తిడి తెచినచంది. దాంతో భారత్ ద్వయం 21-9తో తొలిసెట్ సాధించింది. రెండోసెట్‌లో చైనాజోడీ నేలకు కొట్టిన బంతిలాగా పుంజుకుంది. భారత ఆటగాళ్ల బలహీనతలను టార్గెట్‌చేస్తూ పాయింట్లు సాధించింది. సెకండ్‌సెట్ ఫస్టాఫ్ ముగిసేసరికి చైనా జోడీ 11-6తో భారీ ఆధిక్యం సాధించింది. ఈక్రమంలో వరుసపాయింట్స్‌సాధించిన భారత్ ద్వయం ఆధిక్యాన్ని 14-12కు తగ్గించింది. ఇక్కడినుంచి మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఇరుదేశాల జట్లు నువ్వానేనా అన్నట్లు ఆటను కొనసాగించారు. దాంతో ఒక్కో పాయింట్‌తో మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. దాంతో చైనా ఆధికన్యం 19-18వరకూ ఒక్కపాయింట్‌గానే మారింది. ఈపరిస్థితుల్లో చైనా జోడీలో పట్టుదలమరింతపెరిగి వరుసగా రెండుపాయింట్లు సాధించి 21-18తో సెట్‌ను కైవసంచేసుకుంది. ఇక డిసైడర్ సెట్‌లో కూడా ఇరుదేశాల ఆటగాళ్లు హోరాహోరీ తలపడ్డారు. చైనా జోడీ 21-17తో మూడోసెట్ గెలవడంతో మ్యాచ్‌ను టైటిల్‌ను గెలుచుకుంది.

# ఐపిఎల్‌కోసమే ఇషాన్‌కిషన్ డ్రామాలు

## పాక్ మాజీ క్రికెటర్ కమ్రాన్ చురకలు



**ముంబయి:** టీమిండియా యువ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్ ఐపిఎల్‌కోసమే డ్రామాలడుతున్నాడని పాక్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ చురకలు వేసాడు. కెరీర్‌ప్రారంభంలోనే ఇషాన్‌కు మానసిక అలసట ఏమిటి అని ప్రశ్నించాడు. ఐపిఎల్ 2024లో ఫ్రెష్‌గా బరిలోకి దిగేందుకు ఆతడు మానసిక అలసట పేరిట డ్రామాలు ఆడుతున్నాడని విమర్శించాడు. అంతర్జాతీయక్రికెట్‌కంటే ఆతనికి ఐపిఎల్ ఎక్కువైందని మండిపడ్డాడు. మానసికంగా అలిసిపోయానని తనకు విశ్రాంతికావాలని దక్షిణాఫ్రికా పర్యటననుంచి ఇషాన్ కిషన్ తప్పుకున్నాడు. మిత్రులతో దుబాయ్‌లో చిల్ అయిన ఇషాన్ ఎలాంటి అనుమతిలేకుండా కౌన్‌బనేగా కరోడ్‌పతిలో పాల్గొనడం కూడా విమర్శలు ఎదుర్కొన్నాడు. ఇండియా ఆఫ్ఘన్ సిరీస్‌కు కూడా దూరంగా ఉన్నాడు. దేశవాళీ క్రికెట్‌కూడా ఆడటంలేదు. దీనితో ఇంగ్లండ్‌సిరీస్‌కు ఇషాన్‌ను పక్కనపెట్టారు. ఆతనిస్థానంలో ధ్రువ్ జురెల్‌కు ఛాన్స్ ఇచ్చారు. ఈక్రమంలోనే పాక్‌క్రికెటర్ ఇషాన్ నాటకాలు ఆడుతున్నాడని విమర్శించాడు. కెరీర్‌లో6 ఉన్న ఆటగాడు మానసిక అలసటకు గురికావడం ఏంటో నాకు అర్థం కావడంలేదని, భారత జట్టులోరోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, జస్‌ప్రీత్‌బుమ్రా కూడా మానసిక అలసటకు గురవుతున్నారని ఐపిఎల్‌తోపాటు అంతర్జాతీయ క్రికెట్‌కూడా ఆడుతున్నారని గుర్తుచేసాడు. కానీ వారుఎప్పుడూ మానసిక అలసటతో విశ్రాంతి తీసుకోలేదని అన్నాడు. ఐపిఎల్‌కోసమే కిషన్ బ్రేక్ తీసుకున్నట్లు అనుమానంగా ఉందని భారత్ జట్టుకంటే ఐపిఎల్ ఆడటమే ఆతడు గొప్పగా భావిస్తున్నాడనిపిస్తోందని చురకలువేసాడు.



# జొకోవిచ్‌కు గట్టిపోటీ ఇచ్చిన టీనేజర్ ప్రిజిమిక్

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగినప్రపంచనెంబర్‌వన్ సీడ్ నొవాక్ జొకోవిచ్‌కు తొలి రౌండ్‌లోనే గట్టిపోటీ ఎదురయింది. క్రోయేషియాకుచెందిన 18 ఏండ్ల కుర్రాడు డినో ప్రిజిమక్ సెర్బియా ఆటగాడికి అంత ఈజీగా లొంగలేదు. మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత రాడ్ లీవర్‌ఎరీనాలో ఆదివారంజరిగిన పురుషుల తొలిరౌండ్ మ్యాచ్‌లో జకోవిచ్ 6-2, 6-7. 6-3,6-4 తేడాతోప్రిజిమిక్‌ను ఓడించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు.

తొలతిసెట్ ఓడిపోయిన తర్వాత క్రోయేషియా కుర్రాడు పుంజుకని అద్భుతపోరాటపటిమతో రెండోసెట్‌ను సొంతంచేసుకోవడంతోపాటు తర్వాతకూడా జొకోను పరుగులుపెట్టించాడు. జొకో గెలిచినా ప్రిజిమిక్ పోరాటం ఫ్యాన్స్‌ను కట్టిపడేసింది. సుమారు నాలుగు గంటలపాటు ఈ మ్యాచ్ కొనసాగింది. 25వ గ్రాండ్‌స్లామ్‌టైటిల్‌పై కన్నేసిన జొకో టెన్నిస్‌లో అరంగేట్రం చేసేనాటికిప్రిజిమిక్ పుట్టలేదు. 2005లోజొకోగ్రాండ్ స్లామ్‌టోర్నీల్లో తొలిమ్యాచ్ ఆడాడు.

అప్పటికి డినో వయసు సరిగ్గా ఏడునెలలు మాత్రమే. తన అనుభవం కంటే తక్కువ వయసున్న కుర్రాడితో ఆడిన జొకో తొలిరౌండ్‌లో అందరూ అనుకున్నట్లే దూకుడుగా ఆడాడు. కానీ రెండో రౌండ్‌లో ప్రిజిమిక్ పుంజుకుని జొకోకు షాక్ ఇచ్చాడు. మ్యాచ్‌ముగిసిన తర్వాత జొకో ప్రిజిమిక్‌పై ప్రశంసలు కురిపించాడు. ప్రిజిమిక్‌కు ఇదే గ్రాండ్‌స్లామ్ మ్యాచ్ కావడం గమనార్హం.




# ప్రామాణిక తగ్గింపులపై బడ్జెట్ కసరత్తులు



**న్యూఢిల్లీ, జనవరి 14:** ప్రతిసారీ బడ్జెట్‌లో ఆదా యపు పన్ను తగ్గింపుపై జీతాల వర్గం ఎన్నో ఆశలు పెట్టుకుని, ఎన్నికల సంవత్సరం కాగానే అంచనాలు మరింతగా పెరుగుతాయి. జీతం పొందిన తరగతికి ఆదాయపు పన్నులో అతిపెద్ద ఉపశమనం స్టాండర్డ్ డిడక్షన్. ఇందులో చివరి మార్పును 2019 మధ్యంతర బడ్జెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ చేశారు. ఇప్పుడు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 1 ఫిబ్రవరి 2024న మధ్యంతర బడ్జెట్‌ను సమ ర్పించబోతున్నప్పుడు, ఆమె జీతాలు తీసుకునే వర్గాల వారికి ఈ ఉపశమనాన్ని పెంచుతారా? లేదా అన్నది చూడాలి. జీతం పొందిన వ్యక్తులు స్టాండర్డ్ డిడక్షన్ ప్రయోజనం పొందుతారు. ప్రస్తుతం దీని పరిమితి రూ.50వేలు. ఇప్పుడు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే పన్ను చెల్లింపుదారులకు కూడా ఉంది. ప్రజలు ఎలాంటి రుజువు లేకుండా తమ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం నుండి స్టాండర్డ్ డిడక్షన్ క్లెయిమ్ చేసుకోవచ్చు. కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షల వరకు ఆదాయంపై 'జీరో టాక్స్'. వాస్తవంగా రూ.7.5 లక్షల వరకు ఆదాయాన్ని పన్ను రహితంగా చేస్తుంది. ఇందిరా గాంధీతో అనుబంధం స్టాండర్డ్ డిడక్షన్‌కి మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో కూడా సంబంధం ఉంది. ఆమె ప్రభుత్వ హయాంలో 1974 బడ్జెట్‌లో తొలిసారి స్టాండర్డ్ డిడక్షన్‌ను ప్రవేశపెట్టారు. మొదట్లో జీతాలు, పెన్షనర్ల పన్ను భారాన్నీ తగ్గించేందుకు తీసుకొచ్చారు. కానీ 2004-2005లో, ఆదాయపు పన్ను ప్రక్రియను సులభతరం చేయడానికి పన్ను వ్యవస్థ నుంచి తొలగించారు. అయితే 2018లో ప్రభుత్వం దానిని పునరుద్ధరించింది. 2018 సంవత్సరంలో స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని రూ.40 వేలుగా ఉంచారు. 2019 బడ్జెట్‌లో దీనిని రూ.50 వేలకు పెంచ గా, 2023 బడ్జెట్‌లో 'కొత్త పన్నుల విధానం'లో కూడా ఈ ప్రయోజనం కల్పించబడింది. ఆదాయ పన్ను చట్టం 1961, సెక్షన్ 16 ప్రకారం స్టాండర్డ్ డిడక్షన్ అంటే పన్ను చెల్లింపుదారులకు అందించే ఫ్లాట్ తగ్గింపు ఇది వ్యక్తి మొత్తం ఆదాయంతో సంబంధం లేకుండా మినహాయింపు ఇచ్చే స్థిర మొత్తం. ప్రస్తుతం దీనిని రూ.50 వేలకు నిర్దేశించారు. భారతదేశంలో స్టాండర్డ్ డిడక్షన్ 1974లో ప్రవేశపెట్టారు. అయితే తర్వాత నిలిపివేయబడింది. యూనియన్ బడ్జెట్ 2018 దీనిని తిరిగి ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఇది జీతం పొందే వ్యక్తులు, పెన్షనర్‌లకు ఇది అందుబాటు లో ఉంది. ప్రభుత్వ సంస్థ, ప్రైవేట్ కంపెనీ లేదా మరేదైనా యజ మాని నుంచి జీతం లేదా పెన్షన్ పొందే వ్యక్తు లు రూ.50వేలు స్టాండర్డ్ డిడక్షన్‌లను క్లెయిమ్ చేయవచ్చు. పాత పన్ను విధానాన్ని ఎంచుకునే వారు స్టాండర్డ్ డిడక్షన్‌ని క్లెయిమ్ చేశారని గమ నించాలి. అయితే 2023-24 ఆర్థిక సంవత్స రం నుంచి, ఈ మినహాయింపు కొత్త పన్ను విధానంలో కూడా అందుబాటులో ఉంటుంది.

# క్రిప్టోలపై విరుచుకుపడ్డ భారత్!

**ముంబై, జనవరి 14:** క్రిప్టోల్లో భారీ నష్టా లు పొందే ప్రమాదం ఉన్నప్పటికీ చాలా మంది వాటిని విడిచిపెట్టడం లేదు. అయితే భారత ప్రభుత్వం మాత్రం వీటిని ప్రోత్సహించే ఉద్దేశ్యంలో అస్సలు లేదు. ఈ క్రమం లో బినాన్స్, కుకోయిన్, ఒకెఎక్స్‌తో సహా మొత్తం 9 విదేశీ క్రిప్టో ఎక్స్ఛేంజీ లు, వర్చువల్ డిజిటల్ అసెట్ సర్వీసెస్ ప్రొవై డర్ల కోసం వెబ్ ప్లాట్ ఫారమ్‌లకు యాక్సెస్ ను భారత్ బ్లాక్ చేసింది. ఈ సంస్థలు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్ఐయు) ఇచ్చిన షోకాజ్ నోటీసులను పాటించకపోవడంతో తాజా పరిమాణం వచ్చింది. ఈ వారం ప్రారంభం లో ఆపిల్ తన యాప్ స్టోర్ నుంచి బినాన్స్, కుకోయిస్, ఒకెఎక్స్ వంటి ఆఫ్‌షోర్ క్రిప్టో ఎక్స్ఛేంజీలను తొలగించింది. వాస్తవానికి క్రిప్టో ఎక్స్ఛేంజీ సంస్థలు భారత మనీలాండరింగ్ చట్టాలను పాటించనందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి షోకాజ్ నోటీ సులు వచ్చాయి. త్వరలోనే ఈ యాప్‌ల ఆండ్రాయిడ్ వెర్షన్‌లు కూడా తీసివేయబడే అవ కాశం ఉందని నేషనల్ డైలీ నివేదించింది.



డిసెంబరు 28, 2023న ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ భారత దేశంలోని సదరు సంస్థల వ్యాపార కార్యకలా పాల గురించి వివరణ కోరింది. ఈ క్రమంలో వారి అనధికార కార్యకలాపాల గురించి, మనీలాండరింగ్ నిరోధానికి సంబంధించి చట్టాలను పాటించక పోవడం గురించి ఆందోళనలకు హైలైట్ చేసింది.

# ఆ రెండు కంపెనీల కొనుగోలుకు టాటా ఆసక్తి

**ముంబై, జనవరి 14:** దేశీయంగా టాటా గ్రూప్ అనేక వ్యాపారాల్లో కొనసాగుతున్న సంగతి విదితమే. అయితే తాజాగా మార్కెట్లో పెద్ద వాటాను కలిగి ఉన్న రెండు కంపెనీలను కొనుగోలు చేయాలని చూస్తోంది. ముందుగా టాటా కన్జూమర్ కేపిటల్ ఫుడ్స్ కంపెనీలు దక్కించుకునేందుకు పెద్ద ప్రకటన చేసింది. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ చింగ్స్ సీక్రెట్, స్మిత్ అండ్ జోన్స్ బ్రాండ్లను రూ.5,100 కోట్లకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దశలవారీగా 100శాతం ఈక్విటీ వాటాను దక్కించుకునేందుకు ఒప్పందం కూడా కుదుర్చుకుంది. దీని ద్వారా కంపెనీ ఇన్‌స్టాంట్ ఫుడ్స్ విభాగంలో వేగంగా ముందుకు సాగాలని చూస్తోంది. ఇదే క్రమంలో టాటాలు ప్యాకేజ్డ్ ఆర్గానిక్ టీలు, హెర్బల్ ప్రొడక్ట్స్, హెల్త్ సప్లిమెంట్ల వ్యాపారంలో ఉన్న ఆర్గానిక్ ఇండియాను రూ.1,900 కోట్లను కొనుగోలు చేసేందుకు కచ్చితమైన ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు కూడా ప్రకటించారు. 75శాతం ఈక్విటీ షేర్ హోల్డింగ్‌ను ముందస్తుగా స్వాధీనం చేసుకుంటా మని, మిగిలిన 25శాతం వాటాను వచ్చే మూడేళ్ల లోగా తీసుకుంటామని కేపిటల్ ఫుడ్స్ కొనుగోలు గురించి టాటా కన్స్యూమర్ తెలిపింది.




వేగంగా మార్కెట్లో పెరుగుతున్న ఆర్గానిక్ ఉత్పత్తుల కేటగిరీ లో తన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో పెంచుకునేందుకు తాజా డీల్ కంపెనీకి ఎంతగానో కలిసిరానుంది. ప్రస్తుతం చింగ్స్ సీక్రెట్ దేశీయ చైనీస్‌లో మార్కెట్‌లీడర్‌గా ఉంది. చట్నీలు, బ్లెండెడ్ మసాలాలు, సాస్‌లు, సూప్‌ల వ్యాపారం లో కంపెనీకి దేశీయంగా పెద్ద మార్కెట్ ఉంది. కేపిటల్ ఫుడ్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న వర్గాలలో గృహ వినియోగం కోసం ప్రత్యేకమైన ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోతో బలమైన గొడుగు ప్లాట్ ఫారమ్ బ్రాండ్‌లను కలిగిఉంది. కేపిటల్ గూడ్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేటగిరీల మొత్తంపరిమాణం రూ.21,400 కోట్లుగా అంచనా వేయబడింది. 2024 కోసం కేపిటల్ గూడ్స్ అంచనా టర్నోవర్ సుమారు రూ.750-770 కోట్లు అని, ఆర్గానిక్ ఇండియా అంచనా టర్నోవర్ సుమారు 360-370 కోట్ల రూపాయలని టాటా కన్స్యూమర్ తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.